ప్రజాపక్ష సమీక్ష

జూన్ 1-30, 2003 | సమతా పబ్లికేషన్స్ ప్రచురణ | వెల రు. 10-00

లోపలి పేజీల్లో...

వార్షిక చందా రూ॥ 120/- లు

Edited, Printed and published by
V.Hanumantha Rao
for Samata Publications
D.No. 8-3-898/22, Road No.3,
Nagarjuna Nagar,
Hyderabad- 500 073.
Phone: 23748672

DTP: V.S.Graphics,
Erragadda. Ph:23837843.

సంపాదకీయం:

అయోమయంలో బి.జె.పి.

ఈ మధ్యకాలంలో జరుగుతున్న పరిణామాలు చూస్తే అటు బి.జె.పి. ఇటు దాని సామాజిక పునాదులైన సంఘపరివార్‌లు కూడా అష్టదిగ్బంధనం పాలౌతున్నట్లుగా కనబడుతుంది. సంఘపరివార్ శక్తుల రాజకీయ అవతారమైన బి.జె.పి. ఆ శక్తుల అజెండా అమలులో దారుణాతి దారుణంగా విఫలమైందని స్పష్టమౌతుంది. అంటే హిందుత్వ ఫాసిస్టు అజెండా అమలులోనూ, దానికి పునాదిగా ఉండగల ఆర్థిక అజెండా అయిన 'స్వదేశీ' అజెండా అమలులోనూ కూడా బి.జె.పి. ప్రభుత్వం వెనుకంజవేసిన పరిస్థితి కొనసాగుతుంది. కోర్టు ఆదేశాల మేరకు అయోధ్యలోని వివాదస్పద స్థలంలో జరిగిన తవ్వకాల తాలూకు నిన్న మొన్నటి తాత్కాలిక నివేదిక కూడా సంఘ పరివార్ శక్తులకు అశనిపాతమే. ఈ తవ్వకాల నివేదికలు ఆ వివాదస్పదం చేయబడ్డ స్థలంలో ఆలయం దాఖలాలు లేవని పేర్కొన్నాయి. ఇది మొత్తం సంఘపరివార్ శక్తుల వాదనకు, వాటి నైతిక స్థైర్యానికి చావుదెబ్బ. మరోపక్క తన రాజకీయ వర్గ స్వభావం దృష్ట్యా సామ్రాజ్యవాదులకు తైనాతీగా తప్ప మరోరకంగా ఉండలేని బి.జె.పి. అనివార్యంగా తన 'స్వదేశీ' నినాదానికి తిలోదకాలను ఇచ్చింది.

సామ్రాజ్యవాద, బహుళజాతి కంపెనీల నుంచి అందుకున్న అజెండా మినహా మరే ఇతర అజండాను తనకు తానుగా అమలు జరుపలేని దుస్థితిలో బి.జె.పి. ప్రభుత్వం పడిపోయింది. అయితే అధికార పీఠంపై కాలు పెట్టకముందు, సుదీర్ఘకాలం పాటు, అంటే దశాబ్దాలపాటు తమ శ్రేణులైన సంఘపరివార్ కూటమిలోని కార్యకర్తలకు తాము నూరిపోస్తూ వచ్చిన 'సైద్ధాంతిక' బోధనలు నేటి పరిస్థితిలో బి.జె.పి. నాయకత్వానికి మింగలేని, కక్కలేని పరిస్థితిని తెచ్చిపెట్టాయి. దీనంతటి ఫలితమే 'బాబ్రి' మసీదు కూల్చివేత కేసులో నేరారోపణ చేయబడిన కరసేవకులు తమ నాయకత్వంపై దరిదాపుగా తిరుగుబాటు చేసి మసీదు కూల్చివేతకు తమను ప్రేరేపించినది అద్వానియేనంటూ ఆరోపణ చేయడం, అటు తరువాత వరుస పరంపరగా సంఘపరివార్‌లోని కేంద్రశ్రేణులలోని పలువురు ఇదే రకమైన ఆరోపణలను చేస్తున్నారు. కీలకస్థాయిలో ఉన్న గోవిందాచార్య లాంటి వారు కూడా నేడు రచ్చకెక్కి బి.జె.పి. కాంగ్రెసు దొందూ, దొందేననటం ఈ కోవలోకే వస్తుంది.

ఈ మొత్తం నేపథ్యంలో స్పష్టమౌతున్న విషయం, సంఘపరివార్ కూటమిలోని తమ శ్రేణులకు తాము దశాబ్దాల తరబడి నూరిపోసిన ఫాసిస్టు, వినాశకర బోధనలు నేడు సామ్రాజ్యవాదులకు ఏజెంట్లుగా మారిన బి.జె.పి. నాయకత్వానికి సంకటంగా మారాయి. ఈ సంక్షోభం ఫలితంగా ఏర్పడిన 'సైద్ధాంతిక' బలహీనత వలన ఒక రాజకీయ పార్టీగా బి.జె.పి. అంతర్గతంగానే, స్వయంగా డొల్లగా మారిపోతున్న వాతావరణం ఏర్పడుతుంది. ఇటువంటి పరిస్థితుల్లో భారతదేశ ప్రగతి శీల శక్తుల ముందు వున్న ప్రధాన వైరుధ్యం - భారతదేశ సామాన్య ప్రజానికానికి సామ్రాజ్యవాదానికి మధ్యన ఉన్నది. మన దేశ వ్యవహారాలలో సామ్రాజ్యవాద జోక్యానికి, పెత్తందారి తనానికి వ్యతిరేకంగా నిజమైన 'స్వదేశీ' నినాదంతో ప్రజలను చైతన్యవంతులను చేయడం పోరాటాలలోకి తీసుకురావడం నేడు

క్రేంద్రప్రభుత్వ విదేశీ రుణ భారం

(ఏప్రిల్ 30, 2003)

([illegible])

(కోట్ల రూ.)

ఐ.డి.ఎ.	100,930
జపాన్	39,668
ఐ.బి.ఆర్.డి.	18,954
జర్మనీ	11,331
ఎ.డి.బి.	7.972
అమెరికా	4,850
ఫ్రాన్స్	2,897
నెదర్లాండ్	2,145
రష్యన్‌ఫెడరేషన్	1,919
కెనడా	1,408
ఐ.ఎఫ్.ఎ.డి.	1,163
స్వీడన్	521
ఇటలీ	464
డెన్మార్క్	396
ఇ.ఇ.సి.	188.79
ఆస్ట్రియా	140.89
ఆస్ట్రేలియా	26.47
బెల్జియం	162.98
జెక్‌స్లోవేకియా	8.55
స్పెయిన్	123.21
కువైట్ ఫండ్	132.32
సౌదీ అరేబియా	33.62
స్విట్జర్లాండ్	40.37

(కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ)

అంకెల్లో కథలు

దేశంలో కొన్నికొన్ని ఖర్చులు చాలా ఆసక్తికరంగా వుంటాయి.

పురుషులు షేవింగ్ క్రీమ్‌లకు చేసే ఖర్చు	-	రు. 15.0 కోట్లు
బిస్కట్టుల మార్కెట్	-	రు. 3000 కోట్లు
రిఫ్రిజరేటర్ మార్కెట్	-	రు. 3700 కోట్లు
కూల్‌డ్రింక్స్ మార్కెట్	-	రు. 5500 కోట్లు
హిందూస్తాన్ లివర్, కాల్గేట్, డాబర్, నెస్లే, రివిట్, బ్రిటానియా, హీరోహోండా సంవత్సరానికి అడ్వర్టయిజ్‌మెంట్ ఖర్చు	-	రు. 1900 కోట్లు
వంటనూనె మార్కెట్	-	రు. 60000 కోట్లు
రాష్ట్రంలో బీర్ అమ్మకాలు	-	155 లక్షల కేసులు లేదా 3.72 కోట్ల బాటిల్స్

తప్పనిసరి పరిస్థితులలో 2 పక్షాలను కలిపి ఒకే సంచికగా అందచేస్తున్నాం. ఈ మార్పు ఒకేసారి పరిమితమని తెలియచేస్తున్నాము. జూలై 1-15 సంచిక నుండి యధాప్రకారంగా ఏ పక్షానికాపక్షంగానే సమీక్షను అందించగలం. పాఠకులు గమనించగలరు.

- సంపాదకులు

రాష్ట్ర బడ్జెట్‌లో రెవెన్యూలోటు. ద్రవ్యలాభాలు పాపం పెరిగినట్లు పెరిగిపోతుండడమే కాదు, సంవత్సరం తరువాత సంవత్సరం కొనసాగుతూనే వుంది. ఇదేమిటని అడిగితే "అభివృద్ధి" "ప్రజలు" అనే అరిగిపోయిన గ్రామఫోన్ రికార్డు వినిపిస్తోంది. ఇదేదో మన రాష్ట్రానికే కాదు, అన్ని రాష్ట్రాలు, కేంద్రాలు అన్నీ అదే నావలో ప్రయాణిస్తున్నాయి. నిధుల్లేకపోతే అప్పు తేవడం, చిత్తం వచ్చినట్లు ఖర్చు చేయడమే కనపడుతోంది. ప్రభుత్వాలే తమకు తాము తమ తమ ఖర్చుకు కళ్లెం వేసుకోవాలి. ఈ ఆలోచన వి.పి.సింగ్ ప్రధానిగా వున్నప్పుడు వచ్చింది. కాని దానికి చట్టరూపం ఇవ్వలేకపోయారు. రిజర్వు బ్యాంకు నోట్లు అచ్చుగుద్ది ఇస్తుంటే, కేంద్రం ఖర్చుచేసుకుంటూ పోవడమే జరుగుతుంది. ఎట్టకేలకు తనకు తానే పరిధిని, పరిమితులను విధించుకుంటూ ఒక చట్టాన్ని మొన్నటి పార్లమెంటు సమావేశాలలో ఆమోదించింది. చట్టంలో కొన్ని లోపాలున్నా, ప్రయత్నానికి ప్రారంభోత్సవం జరిగింది. తమిళనాడు ప్రభుత్వం కూడా ఇటువంటి బిల్లును ఆమోదించటం శుభసూచకం. రెవెన్యూ లోటు, ద్రవ్యలోటు 2007 నాటికి ఎంతమేరకు తగ్గించాలో లక్ష్యాలను నిర్ణయిస్తారు. ప్రభుత్వం ఇచ్చే గ్యారంటీలకు నెత్తిన మేకు కొట్టారు. "శీఘ్రగతిన పురోగమిస్తున్న" రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ దిశగా ఆలోచిస్తారా? లేక వచ్చే ఎన్నికలను దృష్టిలో వుంచుకుని, ఇలాంటి సీలింగులు పెడితే "ఇబ్బంది" కలుగుతుందని, ఎన్నికల తర్వాతకు వాయిదా వేస్తారా.

* * *

మత్స్యశాఖకు 02-03 సంవత్సరంలో రు.1.095 లక్షలు బడ్జెట్‌లో కేటాయించగా, సవరించిన అంచనా ప్రకారం ఖర్చైపోయింది రు.912 లక్షలు మాత్రమే. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం తన బొక్కసం నుంచి ఖర్చు చేసేది కేవలం రు.131 లక్షలు. మళ్లీ దీనిలో రు.120 లక్షలు "ఇతర అవసరాలకోసం" రుణాలకు ఖర్చుకానుంది. (ఇతర అవసరాలంటే ఏమిటో?) మరో నాలుగున్నర లక్షలు ఆఫీసు ఖర్చులు. మరి అభివృద్ధి చేసేస్తున్నాం, ఇన్ని లక్షలు, అన్ని కోట్లు ఖర్చు చేసేస్తున్నామంటారు ఇదేనా? రు.131 లక్షలు పోగా రు.773 లక్షల కేంద్ర పథకాలు, కేంద్ర ప్రతిపాదక పథకాలకు ఖర్చు ఢిల్లీ భరిస్తుంది. మరో తొమ్మిది లక్షలు ప్రపంచ బ్యాంకు ఇస్తుంది. ఈ ముష్టి తొమ్మిది లక్షలకు ప్రపంచ బ్యాంకు దగ్గర భిక్షమడగడమెందుకు? అని మనం అనుకొంటాం. కాని బ్యాంకు ఆలోచనలు వేరుగా ఉంటాయి. ఇది రంగప్రవేశం మాత్రమే, ఏదో శిక్షణ అంటారు. అవసరమైతే వారిని ఆ శిక్షణపేరుతో విదేశాలకు పంపిస్తారు. బ్యాంకు సిద్ధాంతాలు నూరిపోస్తారు. వారి ఆలోచన, విధానాలను వారి తలకాయల్లోకి ఎక్కిస్తారు. ఆ తర్వాత వారు బ్యాంకు ఏజంట్లుగా వ్యవహరిస్తారు.

* * *

సబ్సిడీలంటే విరుచుకపడే మేధావులు, రాజకీయ నాయకులు, ఆర్థిక శాస్త్రవేత్తలు చాలామందే వున్నారు. కాని వారు భోంచేసే సబ్సిడీల గురించి ప్రభుత్వం ఏమైనా చేస్తే గుండెలు బాదుకొంటారు. పేదవాడికి తిండిగింజల సబ్సిడీ, రైతుకిచ్చే కరెంటు, ఎరువుల సబ్సిడీల వల్లే ఆర్థిక వ్యవస్థ ఇలా తగలడిందని వారు ఘోషిస్తున్నారు. కాని ఈ పెద్దమనుషులు తాము ఉపయోగించే వంట గ్యాస్‌కు రు.67.75లు, వారువాడే వాషింగ్ మెషీన్, గీజర్, ఫ్రిజ్, గ్రైండర్ తదితర వినిమయ విలాస వస్తువులకు ఉపయోగించే విద్యుచ్ఛక్తికి సబ్సిడీ వుంది. ప్రోత్సాహకాల రూపంలో ఎగుమతి దారులకు సబ్సిడి 01-02లో 23 వేల కోట్లకు చేరుకుంది. ట్రాక్టరు కొనుక్కొంటే 30 శాతం సబ్సిడీ లభిస్తుంది. పెద్దమనుషులూ, ఈ సబ్సిడీలను కూడా రద్దు చేయమంటారా?

* * *

ఇటీవల రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం జరిగినప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు వరాల చిట్టా విప్పారు. దానికిన్ని లక్షలివ్వండి, దానికిన్ని కోట్లు కేటాయించండి అని అధికార స్వరంతో కోరారు. బ్యాంకులు జాతీయం చేసినపుడు, అవి సామాజిక బాధ్యతను, నెరవేరుస్తాయనే ఆలోచనతో చేశారు. ఆ ఆశయాన్ని బ్యాంకులు చాలా వరకు నిర్వర్తించాయి. అటు ప్రభుత్వానికీ నిధులు సమకూర్చాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం సంస్కరణలు ప్రవేశపెట్టి. బ్యాంకులను వ్యాపార సరళిలో మార్కెట్‌కు అనుగుణంగా నడపాలని ఆదేశిస్తూ, రెండో పక్కన బ్యాంకుల్లో నిధులను పాప్యులిస్టు పథకాలకు పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం అందించాలని వాటిని సతాయిస్తుంది. ఈ రెండు పనులూ ఒకేసారి జరగాలంటే ప్రభుత్వం, జోక్యం చేసుకొని ఇప్పించిన రుణాల వసూలుకు బాధ్యత వహించాలి. అలాగే పెరిగిన మొండి బాకీలు (పెరగడానికి ఇటు ప్రభుత్వ ఒత్తిడి, బ్యాంకర్లు ఇద్దరూ కారణమే) వసూలుకు బ్యాంకర్లకు, ప్రభుత్వం ఒత్తిడి చేసి ఇప్పించిన రుణాల వసూలుకు బాధ్యత వహించాలి. బస్‌పాస్‌లు తక్కువ ఛార్జీకి, అసలు డబ్బే వసూలు చేయకుండా సంతర్పణ చేయించింది ప్రభుత్వం. దానివల్ల నష్టపోతే, అది ఆర్.టి.సి. అసమర్థత అంటారా? బ్యాంకులు ఇంకా ప్రభుత్వ రంగం బోర్డులు తగిలించే వున్నాయి. కాబట్టి వాటి కష్టనష్టాలకు జవాబు దారీ ప్రభుత్వానిదే. ఎంత డబ్బయినా, ఎవరికైనా రుణం ఇవ్వాలని బ్యాంకుల యజమానిగా ప్రభుత్వం ఆదేశించవచ్చు. కాని వసూళ్లకు కూడా అంతే బాధ్యత వహించాలి. ❐

మహానాడా? తిరుణాళ్లా

- వి.హనుమంతరావు

ఆఫ్ ద పీపుల్, ఫర్ ద పీపుల్, బై ద పీపుల్ (ప్రజల యొక్క, ప్రజలకోసం, ప్రజలచేత) అనే ఇంగ్లీషు నానుడి ఒకటి వుంది. దీనిని "చంద్రబాబు యొక్క, చంద్రబాబుకోసం, చంద్రబాబు చేత" అని అన్వయించుకుంటే మే 29, 03న ముగిసిన తిరుపతి తిరునాళ్లకు అచ్చంగా నప్పుతుంది.

సైనిక కవాతులో 'ఎబౌట్టర్న్' అనే ప్రక్రియ వుంది. అలాగే సంస్కరణల బదులు సంక్షేమం, కంప్యూటర్ బదులు కర్ర నాగలి చేబట్టడం ద్వారా, ఆ సైనిక ప్రక్రియను అక్షరాలా అమలు పరచి తనలాటి (కోటు తిప్పేసే) ముఖ్యమంత్రి దేశంలో మరొకరు లేరని నిరూపించుకున్నారు.

ప్రతి ప్రభుత్వానికి ఓ విధానం వుంటుంది. ఆ విధానాన్ని ఆచరణలో పెట్టినపుడు ఎదుర్కొన్న అనుభవాల దృష్ట్యా అక్కడో మార్పు, ఇక్కడో చేర్పు చేయాల్సి రావచ్చు. ప్రపంచ బ్యాంకు సూచించిన సంస్కరణలే రాష్ట్రానికి మోక్షం అని చంద్రబాబు నమ్మారు. ఆచరణలో పెట్టారు. ఎదురుదెబ్బలు తగిలాయి. నిరసన లెదురయ్యాయి. ఇటీవలి కాలంలో వెనుకడుగు వేయాల్సివచ్చింది కూడా. కొన్ని నిర్ణయాలు ఉపసంహరించుకోవాల్సి వచ్చింది. గుణపాఠం నేర్చుకోవాలి క— సంస్కరణ దారి సరైన దారికాదని గ్రహించాలి కదా. కా[illegible]రు. అంతేకాదు. ప్రపంచ బ్యాంకు షరతుల నంగీకరించడానికి మూలమైన రుణాలు తీసుకోవడాన్ని కూడా సమర్థించారు. అప్పులేనిదే అభివృద్ధి లేదన్నారు. రుణం తెచ్చుకున్న కొత్త రోజుల్లో నికరంగా అయిదు శాతం వడ్డీకి రుణం తెస్తున్నాం. ఇంత తక్కువ వడ్డీకి మరెవ్వరూ ఇవ్వలేరు అని సమర్థించుకున్న చంద్రబాబు ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను చూచి, అప్పుతెస్తే తప్ప పూట గడవని పరిస్థితిని గమనించి బరి తెగించారు. మీకు అభివృద్ధి కావాలంటే అప్పుతేవాల్సిందే అనే వాదనను నిస్సిగ్గుగా లంకించుకున్నారు. ఇంతరవకూ తెస్తున్న అప్పు ఏ పథకాల్ని అమలు పరచడానికో తెస్తుండగా, ఇపుడు ఆర్థిక దుస్థితి ఎంత దిగజారిపోయిందంటే, వ్యవస్థా సర్దుబాటు రుణం, అంటే రోజు గడవటానికి కూడా రుణం తెచ్చుకోవాల్సిన అవసరం ఏర్పడింది. తన విధానం ఇలా బెడిసి కొడుతున్నా కూడా, తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లన్నంత మొండిగా ఆలోచిస్తూ, అఖరుకు మొన్నటికి మొన్న 'ఇండియా-టుడే' పత్రిక అవార్డు అందుకోవటానికి వెళ్లినపుడు సంస్కరణల మార్గమే అభివృద్ధికి మార్గమని పునరుద్ఘాటించి వచ్చిన నాలుగు రోజుల్లోనే ప్లేటు ఫిరాయించేసి సంస్క[illegible] ఊసెత్తకుండా, సంక్షేమ మార్గంలో అడుగు పెట్టారంటే చంద్ర[illegible] అవకాశవాదాన్ని గ్రహించవచ్చు.

1999 ఎన్నికల సందర్భంలో ప్రచారం ప్రారంభించిన[illegible] చంద్రబాబు హైటెక్ పాటలు తక్కున బంద్‌చేసి, ఆదరణ, రోష్ని[illegible] పాప్యులిస్టు పథకాలపాట మొదలు పెట్టిన విషయం గుర్తుంచుక[illegible] తిరుపతి తిరునాళ్లలో, హైటెక్ అనే మాట ఎందుకు వినిపించ[illegible] అర్థం చేసుకోవచ్చు. ఇలా రెండు సార్లు ఎన్నికల ముందు హై[illegible] నినాదాన్ని కోల్డ్ స్టోరేజీలో పెట్టారంటే, దీనిని ప్రజలు హర్షిం[illegible] విషయం ఆయనకు తెలుసునన్నమాట. అయినా ప్రజల నెత్తిన ద[illegible] రుద్దుతున్నారు. అభివృద్ధి చెందుతున్న అనేక దేశాల్లో హైటెక్ [illegible] మామూలు విషయం. అందుచేత అలాంటి విషయంలో వెనకబ[illegible] అంటే తనకు చిన్నతనం కదా. క్లింటన్‌తో, గేట్స్‌తో బహుళ [illegible] సంస్థల అధిపతుల పక్కన నిల్చోవాలంటే తన రాష్ట్రాన్ని హై[illegible] పథంలో తీసుకొని వెళుతున్నానని భుజాలు ఎగురవేసుకో[illegible] తిరగాలికదా. నిజమే. ఆ దేశాల్లో హైటెక్ మామూ[illegible] విషయమైపోయిందంటే, అక్కడ సంపూర్ణ అక్షరాస్యత అనే పు[illegible] ఎపుడో ఏర్పడటం వల్ల సాధ్యమైంది. ఆ పునాది ఇక్కడ వేయకు[illegible] దానిమీద హైటెక్ భవనం నిర్మించటం మొదలు పె[illegible] అన్నప్రాశంనాడే ఆవకాయ పెట్టినట్లయింది. అభివృద్ధి చెం[illegible] దేశాలు అభివృద్ధి చెందుతున్న నాటికి హైటెక్ లేకుండానే అభి[illegible] సాధించాయన్న విషయం గమనంలో ఉంచుకోవాలి. హైటెక్ [illegible] కేంద్రీకరించేబదులు, ఆ టెక్నాలజీని కొన్ని అత్యవసర రం[illegible] పరిమితం చేస్తూ, సర్వశక్తులూ ప్రాథమిక విద్యావ్యాప్తి [illegible] కేంద్రీకరిస్తే ఇలా వోట్లకోసం గిమ్మిక్కులు చేయనక్కర్లేదు.

ఈ గిమ్మిక్కుల్లో భాగమే కోటి జనాలకు వరాల జ[illegible] ఇది వోట్లకు చంద్రబాబు వేసిన గేలం అని ప్రత్యక్షంగా వేరే [illegible] చూపించాల్సిన పనిలేదు. అంటే ఏడు సంవత్సరాల తదనంత[illegible] ఎనిమిది వేల కోట్లు నీటిపారుదల పథకాలకు ఖర్చు చేసిన తర్వా[illegible] 10 లక్షల ఎకరాలకు సాగునీటి సదుపాయం ఏర్పాటు చేసిన తర్వా[illegible]

ముసలి వాళ్లకు పెంఛన్లు, బాలింతలకు ఆర్థిక సహాయం, చేతి వృత్తుల వారికి పనిముట్లు ఇలా పేదలనుద్ధరించటానికి ఎన్నో పథకాలు అమలు చేసిన తర్వాత, వాళ్లంతా పేదరికపు రేఖను దాటేసి వుంటారు కదా. అలాంటపుడు ప్రభుత్వానికి కోటి జనాల మీద వరాల జల్లు కురిపించాల్సిన అవసరమేమొచ్చింది? ఇది తమ పథకాలన్నీ అనుకొన్న ఫలితాలను ప్రజలకు అందించటంలో-విఫలమవ్వ బట్టేకదా కోటి జనాలకు సహాయం చేయాల్సిన అవసరం ఏర్పడింది? ఇది స్పష్టంగా చంద్రబాబు సంస్కరణలు ప్రజలకు ఏమి మేలు చేయలేదనడానికి తిరుగులేని రుజువు. గత ఏడు సంవత్సరాల్లో ప్రవేశపెట్టిన ఇలాంటి డజన్ల కొద్ది పథకాల వల్ల ప్రజలకు ఏ మేరకు లభించాయో ఆ ప్రజలకు చెప్పబోవటం సాహసమే అవుతుంది. అన్నింటి కన్నా ముఖ్యం, అందరూ అడుగుతున్న ప్రశ్న. ఇన్ని కుటుంబాలను ఉద్ధరించడానికి డబ్బేది?

ఉపప్రధాని 30 వ తారీఖు సాయంత్రం ఢిల్లీ వెళ్ళనుండగా అప్పుడే తిరుపతి తిరునాళ్లనుంచి తిరిగి వచ్చిన చంద్రబాబు హడావుడిగా ఉపప్రధానిని కలిసి, తన పథకం అమలు జరగడానికి ఆర్థిక సహాయం చేయాలని కోరినట్లు వచ్చిన వార్త నిజమైతే, ప్రజలకు అందేవి శఠగోపాలే.

చంద్రబాబు ఇలా ఉల్టాలు, పల్టీలు కొట్టాల్సివచ్చిందంటే దీనంతటికీ విలన్ కాంగ్రెస్ నాయకుడు రాజశేఖర రెడ్డి. ఈ పాదయాత్ర వై.ఎస్.ఆర్‌ని ముఖ్యమంత్రి పదవి వరిస్తుందో లేదో ఎన్నికల్లో తెలుతుందిగాని, ప్రజల అసంతృప్తి ఎంత లోతుగా వుందో తెలుసుకోవడానికి చంద్రబాబుకు బాగా ఉపయోగపడింది. ఇది ఆయన పీఠాన్ని కదిలించింది. వెంటనే ఇల్లు చక్కబెట్టుకోవడం ప్రారంభించారు. దాని పర్యవసానమే ఈ వరాల జల్లు. దేవుడనేవాడుంటే 'నా దీవెనలు నీకు లేవు' అని తిరునాళ్ల ప్రారంభించడానికి ముందు రోజునే మొత్తం సభాప్రాంగణాన్నే లేపేసిన గాలిదుమారం.

అయినా చంద్రబాబుకు, పేద ప్రజలకు ఎన్నికలు వచ్చినప్పుడు ఏర్పడే వోట్ల సంబంధం తప్ప, ఆయన ప్రాతినిధ్యం వహించే నడిమంత్రపుసిరి (నియో-రిచ్) వర్గానికి, పేదలకు ఏమి సంబంధం? ఆయన వ్యవసాయ కుటుంబంలో పుట్టివుండవచ్చు తప్ప వ్యవసాయదారుల ప్రయోజనాలు ఆయన దృష్టిలో లేవు. పోనీ పారిశ్రామిక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారంటే అది మొదలేలేదు. పైగా మాన్యుఫ్యాక్చరింగ్ రంగాన్ని భ్రష్టుపట్టించారు. ఇది సర్వీసురంగం యగం కావటంతో, రియల్ ఎస్టేట్, హైటెక్, బిజినెస్ స్కూళ్లు, రకరకాల పార్కులు ఆయన నియోజకవర్గం. ఈ వర్గానికి డబ్బు చేసుకోవటం ఒక్కటే లక్ష్యం. ఆ లక్ష్య సాధనకు ఎంత దూరమైనా, ఏం చేయాలన్నా వెనుదీయరు. ఇటువంటివారికి పేదల మీద కరుణ, జాలి వుంటుందనుకొంటే అది మన తప్పు. తన భార్య పేర వున్న హెరిటేజ్ పాల ఫ్యాక్టరీ ప్రయోజనాలకోసం ప్రభుత్వ డైరీ గొంతునులిమేస్తున్నారు. ఇటువంటివారికి పేదవారి పేదరికంపేరుతో వ్యాపారం చేయటం, లబ్ధిపొందటం మాత్రమే తెలుసు. అంకెల్లో, శాతాల్లో పేదరికం తగ్గింది కాని ప్రజల్లో పేదరికం తగ్గలేదు. పెరిగిందనడానికి కోటి జనాలకు సహాయ పథకాలే తిరుగులేని సాక్ష్యాలు. అసలీ కోటి జనాలలో ఒక్కరైనా తాళిబొట్లు కావాలని, సైకిళ్లు కావాలని ఒక్క అమ్మాయి అయినా అడిగిందా? పైగా వందల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోగా, అంతమంది ఆడ పడుచుల పుస్తెలు తెంపి, ఇప్పుడు తాళిబొట్లు ఇస్తానంటే ప్రజలు నమ్మేటంత వెర్రిబాగుల వాళ్లను కుంటున్నారా? రు. 300 కోట్లు ఖర్చు అయ్యే ఉచిత విద్యుత్ ఇవ్వటానికి వీలులే దంటున్న ప్రభుత్వం ఉచితంగా లక్షల్లో సైకిళ్లు, సిలిండర్లు, ఇళ్ళస్థలాలు, ఇళ్ళు వగైరా ఎలా ఇస్తుంది. ఇది రైతుల పట్ల వివక్ష కాదా. మండుటెండల్లో వందలాది దళితులు మరణిస్తే. అదే సమయంలో దర్బారు నిర్వహిస్తున్న తెలుగు దేశం నాయకులకు కనీసం ఒక నిముషం పాటు లేచి తమ సంతాపం తెలుపుదామనిగాని, ఓ తీర్మానం చేద్దామని గాని, ఆలోచన రాలేదంటే దళితుల ప్రాణాలు వారిదృష్టిలో గడ్డిపోచ విలువకూడా చేయవని విదితమవుతుంది. తెలుగు దేశ ప్రభుత్వం వితరణతో కోట్లు చేసుకున్నవారు పార్టీ నిధికి రెండు కోట్లు కూడా ఇవ్వలేకపోవటం మాట అటుంచి వడదెబ్బకు మరణించిన వారి కుటుంబాలకు కొంత ఆర్థిక సహాయాన్ని ప్రకటించలేకపోయారా? వాళ్లకు ఆలోచన రాకపోతేమానె పార్టీనిధికిచ్చిన విరాళంలో కొంతభాగం వారికి సహాయంగా పార్టీ అధ్యక్షుడు ప్రకటించవచ్చు కదా. కాని అలాంటి ఆలోచన వారికి రాకపోవటం యాధృచ్ఛికం కాదు, నడి మంత్రపు సిరి అలాంటి ఆలోచనలను దరికి రానీయదు. అలాంటి వారిని, వారికి ప్రాతినిధ్యం వహించే పార్టీని కూడా ప్రజలు దూరంగానే వుంచుతారు. □

ఇది చంద్రబాబు మాట

"ఉచితంగా ఎవరికీ భోజనాలు లేవు. ఎన్నికల రాజకీయాల్లో భాగంగా ఉచిత భోజనాలు పెట్టే జమానా అంతరించింది. దశాబ్దాలపాటు ఇలాంటి రాజకీయాలు చాలా చూచాం. కాని నేటి ఆర్థిక పరిస్థితి అటువంటి వాటిని భరించే స్థితిలో లేదు. నిధులు సేకరించాలంటే కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలి. బడ్జెట్ లోటు తగ్గించాలి. కాని అటువంటి కఠిన నిర్ణయాలను వోటర్లయిన పౌరులు హర్షించేలా, ఎవరూ తిరస్కరించని విధంగా, అమలు చేయటమే నిజమైన రాజకీయం. అలాంటి కఠిన చర్యలు తీసుకోవటం అవసరమని ప్రజలు అంగీకరించాలి."

భారత - పాకిస్తాన్ శాంతి చర్చల అసలు రహస్యం

- ఎన్.వేణుగోపాల్

దేశంలో రుతువులు సక్రమంగా వచ్చినా రాకపోయినా, భారత పాలకులు, అటు పాకిస్తాన్ పాలకులు కూడ ఒకరి మీద ఒకరు కుట్రలూ కుహకాలూ చేస్తూనే, యుద్ధాలకు కాలు దువ్వుతూనే, ఆయుధాలు పోగేసుకుంటూనే, ఏడాదికోసారో, ఆరు నెలలకోసారో 'శాంతి-శాంతి' అని కొంగ జపాలు చేస్తుంటారు. శాంతి కాముకులయిన ప్రజలను భ్రమల్లో ముంచడానికో, తమకు ఆయుధాలు అమ్మే వ్యాపారుల ఒత్తిడులకు తల ఒగ్గో ఈ శాంతి జపాలు సాగుతుంటాయి.

ఈ శాంతి ప్రతిపాదనలు, ఆ తర్వాత అటూ ఇటూ రాజకీయ నాయకుల ప్రకటనలు, మధ్యలో అమెరికా ప్రభుత్వ ప్రకటనలు కలిసి ఒక రసవత్తరమైన నాటకం నెలన్నరకు పైగా సాగుతోంది. ఏప్రిల్ 18న భారత ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పాయి శ్రీనగర్‌లో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ పాకిస్తాన్‌కు 'స్నేహహస్తం' చాస్తున్నానన్నారు. తన భూభాగంలో తీవ్రవాదుల శిక్షణ శిబిరాలు నడపడం ఆపివేస్తానని పాకిస్తాన్ ప్రభుత్వం ప్రకటిస్తే శాంతి చర్చలు కొనసాగించవచ్చునని, పాకిస్తాన్ ఆ ప్రకటన చేసిన మరుక్షణమే తన శాంతి ప్రయత్నాలు ప్రారంభిస్తానని ఆయన అన్నారు.

ఈ ఏప్రిల్ 18 ప్రకటన భారత-పాకిస్తాన్ సంబంధాలలో ఒక గుణాత్మకమైన మలుపు అని వ్యాఖ్యాతలు ప్రకటిస్తున్నారు. నిజానికి ఈ ప్రకటనకు అంత ప్రాముఖ్యత లేదు సరికదా, రెండు కారణాల వల్ల ఈ ప్రకటన అర్థరహితమని తెలిపోతుంది.

మొదటిది, ఈ ప్రతిపాదన చేసిన తీరులోనే ఒక మెలిక ఉంది. పాకిస్తాన్ తీవ్రవాదులకు శిక్షణ ఇవ్వడం ఆపివేస్తానని ప్రకటిస్తే శాంతి చర్చలు ప్రారంభిస్తానని భారత ప్రధాని అన్నారు. పాకిస్తాన్ అటువంటి ప్రకటన చెయ్యడమంటే ఇన్నాళ్ళుగా అటువంటి శిక్షణ ఇస్తున్నానని అంగీకరించడమే అవుతుంది. ఆ రకమైన శిక్షణ ఇవ్వడం లేదని ఇన్నాళ్ళుగా పదే పదే చెపుతూ వస్తున్న పాకిస్తాన్ ఇప్పుడు హఠాత్తుగా ఈ ప్రకటన చెయ్యజాలదు. మరోవైపు అట్లా ప్రకటించకపోతే శిక్షణ కొనసాగిస్తానని అర్థం వస్తుంది. 'నీ భార్యను కొట్టడం ఎప్పటి నుంచి ఆపేస్తావు' అని న్యాయస్థానంలో ముద్దాయిని అడుగుతారనే వెటకారపు వ్యాఖ్యను దౌత్య సంబంధాల లోకి అనువదించి, దాన్ని చరిత్రాత్మక ప్రకటనగా చెప్పుకోవడం వాజపేయికే చెల్లింది.

రెండవ కారణం, స్నేహహస్తం అనేది ఏదో అకస్మాత్తుగా ఒక వేదిక మీద నుంచి బుర్రకు తోచే ఊహకాదు. దానికి ముందు వెనకా ఎంతో మథనం, ఎన్నో చర్యలు ఉంటాయి. ఈ స్నేహహస్త ప్రకటనకు ముందు రోజు వరకూ పాకిస్తాన్ ప్రభుత్వం మీద నిందలు కురిపిస్తూ, పాకిస్తాన్ దౌత్యాధికారుల మీద చర్యలు తీసుకుంటూ హఠాత్తుగా స్నేహహస్తం చాచడం అంటే ఏ మాత్రం చిత్తశుద్ధి లేకుండా ఏవో ప్రయోజనాల కోసం ఈ మాట అన్నారని భావించ వలసి వస్తుంది. ముఖ్యంగా ఇరాక్ మీద అమెరికా దాడి చేసిన సందర్భంలో, అటువంటి దాడి జరగవలసింది ఇరాక్ మీద కాదని, ఆ దాడికి లక్ష్యం పాకిస్తాన్ కావడం సముచితమని ప్రధానమంత్రి ప్రధాన సలహాదారు నుంచి రక్షణ, విదేశాంగ మంత్రుల దాకా బాధ్యత గలిగిన పెద్దలెందరో పాకిస్తాన్ మీద యుద్ధోన్మాద ప్రకటనలు చేశారు. ఆ ప్రకటనల తడి ఆరక ముందే, ఆ వీరాలాపాలు సద్దు మణగకముందే స్నేహహస్తాల భాషలో శాంతి జపాలు చేయడమంటే అది ప్రజలను మోసం చేయడమే.

అయితే అటువంటి నామమాత్రపు, కుహన శాంతి ప్రతిపాదనలయినా ప్రధాని నోటివెంట రావడం సంఘ్ పరివార్‌కు చివరికి భారతీయ జనతాపార్టీకి కూడా రుచించలేదు. ప్రధానిని నడిపించే శక్తులు ప్రధాని చేత ఆ ప్రకటనకు సవరణలు, వివరణలు ఇప్పించడం మాత్రమే కాదు, తామే స్వయంగా శాంతి చర్చల షరతులేమిటో ప్రకటించారు.

వాజపేయి మే 8న పార్లమెంటులో ఒక ప్రకటన చేస్తూ శ్రీనగర్ సభలో పాల్గొన్న జనసందోహాన్ని చూసిన ఉద్వేగంలో తాను ఆ ప్రకట చేశానని సంజాయిషీ చెప్పుకున్నారు. వెంకయ్య నాయుడు అధికార పార్టీ అధ్యక్షులుగా శాంతి చర్చలకు రెండు షరతులను-సీమాంతర ఉగ్రవాదాన్ని ఆపివెయ్యడం, కాశ్మీర్‌ను భారత అంతర్భాగంగా గుర్తించడం - ప్రకటించాడు.

కనుక మొత్తం మీద చర్చలు ప్రారంభం కాకుండానే

ముగిసిపోయే వాతావరణం ఏర్పడింది. ఈ మౌలిక ప్రాతిపదిక మీద ఆధారపడి గత ఆరు వారాలుగా జరుగుతున్న చర్చల రభసను పరిశీలించాలి.

వాజపేయి ఏప్రిల్ 18 ప్రకటనలో దౌత్య కార్యాలయాలు స్థాయి పెంచడం, వైమానిక, రోడ్డు రవాణా సంబంధాలను పునరుద్ధరించడం మొదలు పెట్టవచ్చునని అన్నారు. నిజానికి ఈ రెండు అంశాలలోనూ గతంలో భారత ప్రభుత్వమే దుందుడుకుగా వ్యవహరించింది. దౌత్య అధికారులను వెళ్ళగొట్టింది. విమాన సర్వీసులను రద్దు చేసింది. మహా ఆర్భాటంగా ప్రారంభించిన లాహోర్ బస్సు సర్వీసును రద్దు చేసింది. పెద్ద దేశంగా బాధ్యతగా వ్యవహరించవలసిన భారత ప్రభుత్వమే ఇటువంటి రెచ్చగొట్టే చర్యలకు పూనుకున్నప్పుడు, సహజంగానే పాకిస్తాన్ ప్రభుత్వం కూడా అదే పద్ధతిలో ప్రతిస్పందనను చూపింది. ఇప్పటికైనా భారత ప్రభుత్వం తాను గతంలో పొరపాటు చేశానని గుర్తించి కనీసం ఈ రెండు చర్యలనైనా తీసుకుంటే ద్వైపాక్షిక సంబంధాలలో ఏదో ఒక మేరకు మెరుగుదల కనబడవచ్చు.

వాజపాయి ప్రకనటకు స్పందిస్తూ పాకిస్తాన్ ప్రధాని జఫరుల్లా ఖాన్ జమాలీ మరిన్ని సంబంధాల మెరుగుదల చర్యలను ప్రతిపాదించారు. సంబంధాల పునరుద్ధరణ క్రీడలకు కూడా విస్తరించాలని అన్నారు. కొత్తగా 78 సరుకుల ఎగుమతి దిగుమతుల మీద ఆంక్షలు తొలగించారు. పాకిస్తాన్ జైళ్ళలో బందీలుగా ఉన్న భారత మత్స్యకారులను, ఇతరులను విడుదల చేశారు. ఈ శాంతి చర్చలను అణ్వాయుధాలకు కూడ విస్తరించాలని, దక్షిణాసియాలో అణ్వస్త్ర రహిత మండలం ఏర్పరచాలని సూచించారు. మొత్తం మీద కొన్ని విశ్వాస నిర్మాణ చర్యలు చేపట్టవలసి ఉంటుందని పాకిస్తాన్ ప్రభుత్వం ప్రకటించింది.

సరిగ్గా విశ్వాసాన్ని పెంపొందించే చర్యలు చేపట్టాలని పాకిస్తాన్ ప్రభుత్వం అంటున్నప్పుడు భారత ప్రభుత్వం మాత్రం పాత అవిశ్వాస ప్రకటనలనే పునరుద్ఘాటిస్తూ వచ్చింది. పాకిస్తాన్ అణ్వాయుధ కార్యక్రమం భారత వ్యతిరేకమయినదని, కనుక దాన్ని ఆపివేయాలని, భారత అణ్వాయుధ కార్యక్రమం మాత్రం శాంతి కోసమని కనుక దాన్ని ఆపనక్కరలేదని విదేశాంగ శాఖలోని బాధ్యులు ప్రకటించారు.

అంతేకాదు, సరిగ్గా ఆ సమయంలోనే, అధికారికంగా కాకపోయినప్పటికీ, ఒక పాకిస్తాన్ పార్లమెంటు సభ్యుల బృందం తమ సొంత చొరవతో భారత పర్యటనకు వస్తే, భారత ప్రభుత్వం వారితో సముచితరీతిలో వ్యవహరించనే లేదు.

ఒకవైపు పాకిస్తాన్ వైపు నుంచి వస్తున్న అనుకూల సూచనలను కూడ అనుమానిస్తూ, మాది మాత్రమే ఒప్పు, అవతలి వాళ్ళవన్నీ తప్పులేననే అహంకార ధోరణి ప్రదర్శిస్తూ, భారత ప్రభుత్వం సలహా సంప్రదింపులు కోసం అమెరికా వైపు చూడడం కొనసాగించింది. ఎట్లాగూ పాకిస్తాన్ ప్రభుత్వం అమెరికా కనుసన్నల్లో నడిచేదే గనుక, భారత్ కూడ తన ఆదేశాల కోసమే చూడడంతో ఆమెరికాకు దక్షిణాసియాలో రాజకీయ ప్రయోజనాల పంట పండే అవకాశం వచ్చింది. పిట్టపోరు పిట్టపోరు పిల్లి తీర్చిందన్న చందంగా అమెరికా ఇరు పక్షాలనూ ఎగసన దోయడం, మళ్ళీ అంతలోనే బుజ్జగించటం, అవసరాన్ని బట్టి బెదిరించడం, సాగిస్తూ గొప్ప నాటకం నిర్వహిస్తోంది.

దక్షిణాసియాలో సమస్యల పరిష్కారానికి ద్వైపాక్షిక చర్చలకు, ఒప్పందాలకు పూర్తి అవకాశం ఉండగా భారత ప్రభుత్వం అనవసరంగానూ, అనందర్భంగానూ సెంట్‌పీటర్స్ బర్గ్ సమావేశంలోనూ, జి.-8 దేశాల సమావేశంలోనూ పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పమని సంపన్న దేశాల ముందర సాగిలపడి మొరపెట్టుకుంది. ప్రాంతీయ సమస్యలను పాకిస్తాన్ అంతర్జాతీయం చేసిందని. అనవసరంగా ఐక్యరాజ్య సమితికి తీసుకుపోయిందని ఇల్లెక్కి అరిచే భారత ప్రభుత్వం ఇప్పుడు తానే ఆ పనిచేస్తూ తన ద్వంద్వ స్వభావాన్ని చాటుకుంటోంది.

నిజానికి అటు పాకిస్తాన్ ప్రభుత్వానికి గాని, ఇటు భారత ప్రభుత్వానికి గాని చర్చల విషయంలో, శాంతి విషయంలో ఆసక్తి లేదు. రెండు దేశాల ప్రభుత్వాలూ తమ ప్రజల మౌలిక సమస్యలను తీర్చడంలో విఫలమయ్యాయి. తమ ప్రజలకు కూడు, గూడు గుడ్డ కల్పించడంలో ఘోరంగా విఫలమైన ఈ రెండు దేశాల పాలకవర్గాలూ, ఆ ప్రజలను మోసగించడానికి, మౌలిక సమస్యల గురించి ఆలోచించకుండా వక్కదారి పట్టించడానికి శతవిధాల ప్రయత్నిస్తున్నాయి. ఇతరేతర సమస్యలను, అవాస్తవికమైన సమస్యలను చూపి వాటినే నిజమైన సమస్యలుగా ప్రచారం చేసి ప్రజల దృష్టి మళ్ళిస్తున్నాయి.

ఈ వ్యక్తీకరణ కార్యక్రమాల్లో రెండు ప్రభుత్వాలకూ ఏమాత్రం తేడా లేదు. రెండు ప్రభుత్వాలూ ఒకదానితో ఒకటి పోటీపడుతున్నాయి. ఆ పోటీలో భాగంగానే ఒక దేశాన్ని మరో దేశానికి శత్రువుగా చిత్రిస్తున్నాయి. దేశ ప్రజల సంక్షేమానికి వెచ్చించవలసిన విలువైన నిధులను ఆయుధాల కొనుగోళ్ళ మీద ఖర్చు చేస్తున్నాయి. ఈ వాతావరణంలో కాశ్మీర్ ప్రజల స్వయం నిర్ణయాధికారం వంటి న్యాయమైన డిమాండ్ కూడ ఈ పరస్పర పోటీలో చిక్కుకుని తప్పుడు

(మిగతాది 17వ పేజీలో)

సంఘ్‌పరివార్ - బి.జె.పి.ల అయోమయం-జరుగుతున్నదేమిటి?

- డి. పాపారావు

జూన్ 7వ తేదీన సి.బి.ఐ. ప్రత్యేక న్యాయస్థానం ముందు హాజరైన అయిదుగురు కరసేవకులు తరువాత విలేఖరులతో మాట్లాడుతూ బి.జె.పి. సీనియర్ నేతలు ప్రేరేపించడం వల్లనే తాము బాబ్రిమసీదును కూల్చివేసామని సంఛలనారోపణ చేసారు. కరసేవకులు ఆరోపణను ప్రధానంగా అద్వాని, మురళీమనరోహర్‌జోషి, ఉమాభారతిలపై చేసారు. ఈ ఆరోపణ కేవలం బాబ్రి మసీదు కూల్చివేత కేసులో నిందారోపణ చేయబడ్డ ఈ అయిదుగుర్రు కరసేవకులకు మాత్రమే బహుశా కాకపోవచ్చు. వాస్తవానికి బి.జె.పి., దానికి వెన్నుదన్నుగా ఉన్న సంఘ పరివార్‌కు మధ్య ఏర్పడుతున్న మచ్చు తునక మాత్రమే తరువాత బి.జె.పి., కాంగ్రెస్ 'దొందూ దొందే నంటూ' గతంలోని బి.జె.పి., నేత ఆర్.ఎస్.ఎస్. నాయకుడు గోవిందాచార్య ఒక ఇంటర్వ్యూలో రచ్చకెక్కడం కూడా తెలిసిందే. ఈ మొత్తం నేపథ్యంలో వాస్తవానికి జరుగుతున్నది ఏ సంఘపరివార్ అజెండాతో బి.జె.పి. అధికార పీఠాన్ని అధిరోహించిందో ఆ అజెండాను అమలు జరపడంలో బి.జె.పి. తాలూకు వైఫల్యం అనేది. బి.జె.పి. ఒక రాజకీయ శక్తిగా ఎదిగేందుకు పునాదిగా పనిచేసిన సంఘ పరివార్ ఎజెండాలోని ప్రధానాంశాలు, 1) హిందుత్వ, 2) స్వదేశీ, వీటిలో మొదటిది సంఘ పరివార్ బి.జె.పి. తాలుకు 'సాంస్కృతిక' పునాది. రెండవది ఈ కూటమి తాలుకు ఆర్థిక విధానం.

పైన పేర్కొన్న సంఘ పరివార్, బి.జె.పి. అజెండాలోని రెండు అంశాల మధ్య విడదీయరాని సంబంధం ఉంది. ప్రస్తుత ప్రపంచీకరణ యుగంలో మనదేశం వంటి మూడవ ప్రపంచ దేశాల్లో ముమ్మరమైన సామ్రాజ్యవాద దోపిడీవల్ల అత్యధిక ప్రజానీకపు జీవన ప్రమాణాలు దిగజారుతున్నాయి. దీనికి తోడుగా నేడు ప్రపంచ వ్యాప్తంగా అలుముకున్న ఆర్థిక మాంద్యం ఉంది. ఈ స్థితిలో మనదేశ మెజారిటీ సామాన్య ప్రజానీకపు ఆర్థిక స్థితిగతులు దారుణంగా దిగజారుతున్నాయి. మరోమాటలో చెప్పాలంటే దేశంలో ఆర్థిక ఎమర్జెన్సీ పరిస్థితులున్నాయి. కాబట్టి మనదేశంలో కేంద్రంలో అధికారాన్ని చేజిక్కించుకున్న ఏ రాజకీయ పక్షమైనా ప్రజల జీవిత స్థితి గతులను కాపాడకుండా ప్రజాభిమానాన్ని చూరగొనలేదు. అందుచేత 'స్వదేశీ' నినాదం వంటి ఆర్థిక స్వావలంబన నినాదాన్ని ఆచరణలో పెట్టకుండా మనదేశంలో నేడు పతనం అవుతున్న ప్రజల ఆర్థిక స్థితిని నిలువరించే పరిస్థితి లేదు. ఈ సందర్భంలో బ్రెతల్డ్ బ్రెక్ట్ అనే జర్మన్ కవి చెప్పిన మాటలు గుర్తుచేసుకోవచ్చు. ఆయన మాటల్లో 'తిండిముందు, తరువాతే ఏ నైతికత అయినా' అంటే అర్థాకలితో వున్న ప్రజలకు వారి జీవన పరిస్థితులను మెరుగుపరచకుండా, కనీసం కాపాడకుండా, హిందుత్వ వంటి తన అజెండాలోని అంశాలను బి.జె.పి., సంఘ పరివార్ ఆచరణలో పెట్టలేవు. ఈ స్థితిలో రెండు వేల సంవత్సరం ఏప్రిల్ 18వ తేదీన నాగపూర్‌లో జరిగిన విలేఖరుల సమావేశంలో విశ్వహిందూపరిషత్ నేత ఆచార్య ధర్మేంద్ర మహారాజ్ చేసిన ఆరోపణలను గుర్తుచేసుకోవచ్చు. ప్రధాని పదవిని ఆశించి వాజ్‌పేయి తొందర పడ్డారని దీనివల్ల హిందుత్వ ప్రయోజనాలకు భంగం వాటిల్లిందని మహారాజ్ ఆరోపించారు. అలాగే వాజ్‌పేయికి ఎటువంటి ఎజెండా లేదని కూడా ఆయన వ్యంగ్యంగా అన్నారు. దానితోపాటుగా ఆర్.ఎస్.ఎస్., బిజెపి పేరుతో ఒక రాజకీయ కంపెని ప్రారంభించిందని ఆ కంపెనీ షేర్ల ధరలు బాగా పడిపోయి దివాళా తీసిందని ధర్మేంద్ర మహారాజ్ విమర్శ చేశారు. నేడు కరసేవకులు అద్వాని వంటి బి.జె.పి. నాయకులపైన చేసిన ఆరోపణలు, బి.జె.పి., కాంగ్రెస్ దొందూ దొందేనంటూ గోవిందాచార్య చేసిన ఆరోపణలను ఈ నేపథ్యంలోనే చూడొచ్చు. సుమారు మూడు సంవత్సరాల క్రితం వి.హెచ్.పి. ఆచార్య ధర్మేంద్ర మహారాజ్ రేఖామాత్రంగా పేర్కొన్న అంశానికి నేడు బి.జె.పి., సంఘ పరివార్‌ల శిబిరంలో నెలకొని ఉన్న సంక్షోభానికి దగ్గర సంబంధం ఉంది.

కేంద్రంలో సంపూర్ణాధికారాన్ని చేపట్టలేని, అలాగే అమెరికా సామ్రాజ్యవాదుల ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణ నినాదాలను, ఉధృతంగా అమలు జరుపుతున్న బి.జె.పి. ప్రభుత్వం ఎట్టి పరిస్థితులలోనూ తన ఆర్థిక ఎజెండా అయిన 'స్వదేశీ' అమలు జరుపలేదు. తన వర్గ స్వభావం దృష్ట్యా అమలు జరిపి ఉండేది కాదు. కాదా మరోపక్క ఈ స్వదేశీ నినాదం అమెరికా సామ్రాజ్యవాదులకు భారతదేశం వంటి విస్తారమైన మార్కెట్‌ను అందకుండా చేసేదే. అంటే బి.జె.పి. ప్రభుత్వమే గనుక తన పునాది అయిన సంఘపరివార్ తాలూకు స్వదేశీ నినాదాన్ని అమలు జరిపితే గనుక దాని ప్రభుత్వం సామ్రాజ్యవాదుల మార్కెట్ ఆకాంక్షలకు అడ్డుకట్ట వేస్తుంది. అసలే సంక్షోభంలో ఉన్న ప్రపంచ సామ్రాజ్యవాద వ్యవస్థ భారతదేశం వంటి విస్తారమైన మార్కెట్‌ను కోల్పోయే స్థితిలో లేదు. ఈ కారణం చేత భారతదేశంలో ఎన్నికైన ఏ బూర్జువా రాజకీయ పక్షాన్ని అయినా తన గుప్పిట్లో ఉంచుకోవలసిన అగత్యం అమెరికా సామ్రాజ్యవాదులకు ఉంది. ఈ స్థితిలో తమ సహజ వర్గ స్వభావం దృష్ట్యా వ్యాపార

వర్గాలు, మధ్య తరగతి పార్టీ అయిన బి.జె.పి. అమెరికా సామ్రాజ్యవాదుల ఆర్థిక ప్రయోజనాలకు ఊడిగం చేయక తప్పదు. కాబట్టి ఈ రాజకీయ పక్షం సామ్రాజ్యవాద ప్రయోజనాలకు విఘాతం కలిగించే స్వదేశీ నినాదాన్ని అమలు జరుపలేదు. ఆచరణలో పెట్టలేదు. ఈ పరిస్థితుల్లో 'ప్రపంచీకరణ' యుగంలో భారతదేశ సామాన్య ప్రజల ఆర్థిక స్థితిగతులు దిగజారిపోతాయి. ఇప్పటికే ఈ పరిస్థితి ప్రజానీకానికి చాలా దుర్భరంగా మారింది. అందుచేత ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరిచే ఆర్థిక ఎజెండాలేని బి.జె.పి. తన రెండవ ఎజెండా అయిన హిందుత్వను అమలు జరపలేదు. ఈ కారణం చేతనే అధికార భద్రతలో కూర్చుని అమెరికా ఆర్థిక ఎజెండాను అమలు జరుపుతున్న బి.జె.పి. దానికి వెన్ను దన్నుగా ఉన్న అధికార బాధ్యతలు లేని సంఘపరివార్‌లకు మధ్య అగాధం ఏర్పడుతుంది. దీనివల్ల సంఘ పరివార్‌లో చేష్టలుడిగిన తమ, 'నైతిక' ఆధిపత్యాన్ని వక్కాణించుకోగల ఆత్మస్థైర్యం లోపించాయి. రోజు రోజుకు మరింతగా లోపిస్తున్నాయి. అంటే గతంలో ఆచార్య ధర్మేంద్ర మహారాజ్ బి.జె.పి. దివాళా తీసిందని చెప్పారు. కాగా నేడు సంఘ పరివార్ కూడా అదే పంథాలో పయనిస్తుంది. ఈ నేపధ్యంలోనే బి.జె.పి. ప్రభుత్వ అధికార పీఠాలలో కూర్చుని ఉన్న సంఘపరివార్ నేతలకు, సంఘపరివార్‌కు మధ్య అగాధం ఏర్పడుతుంది. ఒక సామాజిక పునాది లేని రాజకీయ పక్షంగా బి.జె.పి. ఒంటరిదౌతుంది. మరో పక్కన తన అజెండాను అమలు జరుపగల రాజకీయ పక్షం అంటూ ఒకటి లేని 'సాంస్కృతిక' సంఘాలుగా సంఘ పరివార్ సంస్థలు మిగిలిపోతున్నాయి. ఈ మధ్యకాలంలో ఈ విధంగా అనాధలవ్వటం తాలూకు మనోస్థితి ఫలితంగానే బి.జె.పి. సంఘ పరివార్‌లలోని నేతల ప్రకటనలుంటున్నాయి. అంటే నిన్న కాక మొన్న వెంకయ్య నాయుడు చేసిన వివాదాస్పదంగా మారిన ప్రకటన, బి.జె.పి. కాంగ్రెసులు రెండు రెండేనంటూ గోవిందాచార్య చేసిన ప్రకటన, బి.జె.పి. సీనియర్ నాయకులు ప్రేరేపించడం వల్లనే తాము బాబ్రి మసీదును కూల్చివేసామని కరసేవకులు చేసిన ఆరోపణ మొదలైన వాటి అన్నింటి వెనక ఉన్నది ఈ సంక్షోభమే 'స్వదేశీ' ఆర్థిక నినాదంతో మనదేశంలోని మెజారిటీ ప్రజానీకాన్ని కూడగట్టి హిందూత్వ నినాదాన్ని అమలు జరుపుకుందామని సుదీర్ఘకాలంగా కలలు కంటున్న సంఘపరివార్ ఆశలు నేడు అడి ఆశలౌతున్నాయి. హిందూత్వ పేరుతో తన ఫాసిస్టు నినాదాన్ని అమలులో పెట్టదలచిన సంఘపరివార్ కూడా నేడు జనం ముందు అప్రదిష్టకు లోనౌతుంది. సామ్రాజ్యవాదులకు తైనాతీలుగా ఉండక 'తప్పని' అధికారా పీఠాలపై కూర్చున్న సంఘపరివార్ ముద్దుబిడ్డలు కూడా నేడు అగమ్యగోచరస్థితిలో పడిపోయారు.

కాగా తమ తరపున, తమ మార్కెట్ కోసం ఈ దేశాన్ని పరిపాలించిపెట్టగల ఒక బూర్జువా రాజకీయ పక్షం అవసరం అమెరికాకు ఎప్పుడూ ఉంటుంది. ప్రస్తుతం ప్రజలముందు అబాసుపాలై తన పునాదిని కోల్పోతున్న బి.జె.పి. స్థానంలో 'ప్రత్యామ్నాయంగా' అధికారపీఠాన్ని అందుకోగల మరో బూర్జువా రాజకీయపక్షం అమెరికా సామ్రాజ్యవాద పాలకులకు తప్పనిసరి అవసరం. ఇటువంటి ఖాళీని భర్తీచేయగల రాజకీయ పక్షంగా నేడు అమెరికాకు కాంగ్రెసు పార్టీ ఉన్నది. అయితే ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి పెద్ద రాష్ట్రాల్లో అస్థిత్వం, లేదా పునాది బలహీనంగా ఉన్న కారణం దృష్ట్యా కాంగ్రెసుపార్టీ కూడా ఎల్లకాలం సామ్రాజ్యవాదుల ప్రయోజనాలను నెరవేర్చలేదు. కాబట్టి ఇటువంటి పరిస్థితుల్లో మనదేశం 'మార్కెట్లో' అమెరికా ప్రయోజనాలకు రక్షణ ఏమిటి? దేశాన్ని పాలిస్తున్న ప్రతిపక్షంలో ఉన్న బూర్జువా రాజకీయ పక్షాలు అన్నింటి సంక్షోభ పరిస్థితి దృష్ట్యానే అమెరికా మన దేశంలో తనపెత్తనాన్ని కొనసాగించుకోగలిగేందుకు ఇతరేతర మార్గాలను అన్వేషిస్తుంది. దీనంతటిలో భాగంగానే అమెరికా పెంటగాన్ కన్ను భారతదేశం మీద ఉంది. భారతదేశంలో సైనిక స్థావరాలను ఏర్పరచుకునే దిశగా అమెరికా పావులు కదుపుతుంది. స్వదేశ నినాదం పేరుతో తన ప్రయోజనాలకు ఎప్పుడైనా విఘాతం కలిగించగల సంఘ పరివార్ ఫాసిస్టు శక్తుల నియంతృత్వం స్థానంలో, దానికి ప్రత్యామ్నాయం అయిన తన ప్రత్యక్ష జోక్యాన్ని నేడు భారత్‌లో కోరుకుంటుంది. వాస్తవానికి భారతదేశంలో ప్రజాస్వామ్యం పట్ల అమెరికాకు నిజమైన మక్కువేమీ లేదు. భారతదేశాన్ని తన గుప్పెట్లో ఉంచుకునేందుకు, అవసరమైతే ఇక్కడ ఫాసిస్టు నియంతృత్వం ఏర్పడడంలో కూడా అమెరికా వ్యతిరేకం ఏమీ కాదు. కాగా అటువంటి ఫాసిస్టు నియంతృత్వం మొదటికే మోసం తెచ్చి తన మార్కెట్ ప్రయోజనానికి వ్యతిరేకంగా మారుతుందేమోనని అమెరికా గుబులు. ఈ మొత్తం పరిస్థితుల్లో భారతదేశంలో ప్రస్తుతం వామపక్ష శక్తుల ముందున్న ప్రధాన వైరుధ్యం సామ్రాజ్యవాద ఆర్థిక వాదాన్ని ఓడించవలసిన భారతదేశపు సామాన్య ప్రజానీకపు తక్షణ అవసరమే. తమ అంతర్గత వైరుధ్యాల దృష్ట్యా ఎటువంటి బయటి జోక్యం లేకుండానే, అభాసుపాలయ్యే, పతనమయ్యే లక్షణాలు బి.జె.పి. సంఘపరివార్‌ల కూటమిలో ఉన్నాయి. అంటే సంఘపరివార్ ఫాసిస్టు నినాదాల పట్ల అప్రమత్తంగా ఉండవలసిన, ప్రజలను చైతన్య వంతులుగా ఉంచవలసిన కర్తవ్యం వామపక్షాలపై ఇక ఎంతమాత్రం లేదని కాదు. దీనికి మించి భారతదేశ సామాన్య ప్రజానీకాన్ని సామ్రాజ్యవాద వ్యతిరేక దిశగా సమాయత్తులను చేయాల్సిన మరింత పెద్ద గురుతర కర్తవ్యం నేడు వామపక్షాల ముందున్నది. ఈ కర్తవ్యాన్ని పరిపూర్తి చేయడం ద్వారా మాత్రమే వామపక్ష శక్తులు ప్రత్యక్ష సామ్రాజ్యవాద జోక్యం తాలూకు ఫాసిస్టు ప్రమాదం నుంచి భారతదేశ ప్రజలను కాపాడగలవు. □

ప్రజలు అడుగుతున్నదేమిటి? ప్రభుత్వం ఇస్తున్నదేమిటి?

- ఇ.పి.ఎస్.పి.దర్శిని

తెలుగులో ఒక సామెత ఉంది. 'చెప్పేవాడికి వినేవాడు లోకువని'. చంద్రబాబు ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు మరీ లోకువైపోయారు. ఉన్నదున్నట్లు చెప్పాలంటే ఎందుకూ పనికిరాని, ఏమాత్రం ఆలోచించలేని ఉత్త వెర్రి వెంగలప్పల మంద'గా అంచనా వేస్తున్నట్లు కనబడుతుంది. గడిచిన ఏడున్నర సంవత్సరాల బాబు పాలనలో ఈ విషయం అనేక సార్లు రుజువైంది. మొన్నటి తిరుపతి మహానాడు వేదిక నుండి రాష్ట్ర ప్రజలపై కురిపించిన వాగ్దానాల పరంపర' ఇందుకు మరోతాజా ఉదాహరణ. సుమా రుగా మూడువేల కోట్ల రూపాయల చేతి చిలుము వదిలితే తప్ప అమలు పూర్తికాని వస్తు జనాకర్షక పథకాలతో మొత్తానికి ఒక పిచ్చివాళ్లు, బిచ్చగాళ్లు, వ్యభిచార వృత్తిలో ఉన్న వాళ్లు మినహా రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజానీకాన్ని ఉక్కిరి బిక్కిరి చేస్తూ అరచేతిలో వైకుంఠాన్ని చూపెడు తున్నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు.

> "పని చేయాల్సింది ప్రజలకోసం, ప్రజలను ఆకర్షించడం కోసం కాదు......... రాజకీయ పార్టీలు సంకుచిత దృక్పథంతో ఆలోచించి తక్షణ రాజకీయ ప్రయోజనాలకోసం ప్రజాకర్షక విధానాలను అమలు చేస్తున్నాయి. ఇదెంత ప్రమాదకరమో దీర్ఘకాలంలో తెలుస్తుంది... వివిధ రాష్ట్రాల్లోని ఈతి బాధలన్నీ ప్రజాకర్షక చర్యల ఫలితమే. ప్రజలంతా ప్రైవేటు భాగస్వామ్యాన్ని ఆమోదించేటటువంటి సత్‌పరిపాలనకోసం కృషి చేస్తాను". ఇవి ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు గతనెల నాలుగవ తేదీన 'ఇండియా టుడే' నిర్వహించిన ముఖ్యమంత్రుల సదస్సులో 'దివాళా, ప్రజాకర్షణకు మూల్యం' అనే అంశంపై పలికిన పలుకులు. ఒకవైపు అసెంబ్లీ ఎన్నికలకు' మరో ఏడాదిన్నర గడువు మాత్రమే ఉన్న తరుణంలో, ప్రతిపక్షనేత రాజశేఖర్ రెడ్డి కాలికి బలపం కట్టుకుని రాష్ట్రంలోని ఊరు, వాడా తిరుగుతూ ప్రజల మధ్యకు వెళ్లిన సందర్భంలో, సరిగ్గా నెలరోజులైనా గడవకముందే, గత నెల 27వ తేదీన ఆయన తెలుగుదేశం పార్టీ మహానాడు మహోత్సవ వేదిక నుండి ఇందుకు పూర్తి భిన్నంగా ప్రజల్ని ఆకర్షించడం ద్వారా మభ్యపెట్టే పక్కు జనాకర్షక పథకాల పరంపరను ప్రకటించాడు. అది ఈ రోజుకూ కొనసాగుతూనే ఉంది. ఎప్పటిలాగే ఆ పథకాలకు సంక్షేమాన్ని అతికించాడు. సంస్కరణలతో సంక్షేమానికి పాతరేసి, జనాకర్షక పథకాలను సంక్షేమ పథకాలుగా భ్రమలు కల్పించి మరొకసారి ప్రజల్ని మాయచేయబోవడం ప్రపంచ బ్యాంకు దత్తపుత్రుడు చంద్రబాబు నాయునికే చెల్లింది.

మహానాడు వేదిక నుండి ప్రకటించిన ఈ పథకాలను ప్రభుత్వం 'సంక్షేమ' పథకాలుగా ప్రకటించుకుంటే, రాజకీయ విశ్లేషకులతో సహా మేధావి వర్గం కూడా వీటిని 'సంక్షేమ పథకాలుగా అభిప్రాయపడుతున్నారు. ముఖ్యమంత్రి నోటినుంటి 'ప్రజల ప్రయోజనం కోసం తమ ప్రభుత్వం సంస్కరణలతోపాటు, సంక్షేమ పథకాల అమలుకు కూడా సమాన ప్రాధాన్యతనిస్తున్నదనే' ప్రకటన రావడానికి ఈ నేపథ్యమే కారణం. అయితే అందరూ అనుకుంటున్న ఈ పథకాలన్నీ సంక్షేమ పథకాలేనా? ఇవన్నీ సంక్షేమ పథ అయినపుడు ఎవరి సంక్షేమం కోసం? మరి సంస్కరణల సంగతేమి సంస్కరణల కొనసాగింపే ప్రభుత్వాల పాలనావిధాన లక్ష్య నిర్దేశించిన ప్రప బ్యాంకు, ఇన్ని సం పథకాలను ఒకే టోకున ప్రభుత్వం ప్ర స్తున్న పుడు చూస్తూ ఊ కుంటుందా? సం రణలకు సంక్షేమానికి కుదురుతుంది? ప్ర త్వం ప్రకటిస్తున్న ఏ ప అయినా సంక్షేమ పథక ఎందుకవుతుంది? ప్ర త్వం ప్రకటిస్తున్న పథకాల కోసం ప్రజల డైనా డిమాండ్ చేసా అసలు గత కొన్నేళ్ల ప్రభుత్వాన్ని ప్రజ డిమాండు చేస్తున్నా అందుకు బదులుగా ప్రభుత్వం ఏం వాగ్దానం చేస్తుంది? తేలాల్సిన అసలు సంగతి.

సంక్షేమ పథకం అంటే, లబ్దిదారులను సంఖ్యకు పరిమి చేయకుండా అవసరం అయిన ప్రతివారికి నిరంతర నిర్వహణ క్ర ద్వారా దాని ప్రయోజనాన్ని అందించగలగాలి. అలాకాకుండా ప్రజల అవసరం అయిన ఒక ప్రయోజనాన్ని ఒక సారికి మాత్రమే, కొంతమందికి మాత్రమే తీర్చేందుకు ప్రకటించబడింది సంక్షేమ పథ కాదు. అదీకాకుండా, ప్రభుత్వం సంక్షేమ పథకాలుగా ప్రకటిస్తు వాటికి, మెజారిటి సెక్షన్ల ప్రజల దైనందిన జీవితంలో ఆర్థిక, సాంఘి

రాజకీయ విషయాల్లో గతం కంటే అభివృద్ధికరమైన ప్రయోజనాలను, గతం కంటే సులభంగాను, ఎక్కువగాను పొందగలిగే స్వభావం కలిగి ఉండాలి. అలాంటి స్వభావం ఉంటేనే వాటిని సంక్షేమ పథకాలుగా చెప్పాల్సి వుంటుంది. ఈ కోణం నుంచి చూచినపుడు రాష్ట్ర ప్రభుత్వం మహానాడు తిరునాళ్లలో ప్రకటించిన పథకాలకు ఈ స్వభావం వుందా? చదువుకునే బాలికల కోసం 'సైకిళ్ల పంపిణీ' పెళ్లీడుకొచ్చిన పేదయువతుల కోసం 'తాళిబొట్టు పథకం, (తర్వాత ఉపసంహరించు కొన్నారు) పేద గర్భిణీ స్త్రీలకు 'శ్రీమంతం', పుట్టిన ప్రతీ బాలిక కోసం 'డిపాజిట్' పథకం, మహిళలకు పొదుపు స్వయం ఉపాధి నిమిత్తం వచ్చిన 'డ్వాక్రా' పథకాలు, గ్యాస్ నిచ్చే 'దీపం', వృత్తికారులకు 'ఉపకరణాల (పనిముట్లు) పంపిణీ, ఇలా ప్రభుత్వం గతంలో ప్రకటించిన, ప్రస్తుతం ప్రకటిస్తున్న అనేక పతకాలకు సంక్షేమ స్వభావం ఉంటుందా?

చదువుకునే బాలికల కోసం 'సైకిళ్ల పంపిణీ'ని పరిశీలిద్దాం. అక్షరాస్యతా శాతాన్ని పెంచడం ద్వారా లభించే ప్రయోజనాలను బాలికలకు అందచేసేందుకు, బాలికల్లో చదువుపట్ల ఆసక్తిని పెంపొందించటమే 'సైకిళ్ల పంపిణీ' లక్ష్యమని ప్రభుత్వం భావించడం చాలా హాస్యాస్పదం. అల్పాదాయ పేదవర్గాలతో సహా మధ్యతరగతి వర్గాల పిల్లలకు ఉన్నత విద్య మొదలు, ఇంటరు విద్యనూ ఉచితంగా అందుబాటులో ఉంచడం అన్నది ఆ రంగంలో ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమ నిర్వహణకు నిదర్శనం. కానీ ఒకవైపు విద్యను సరుకుగా మార్చి వ్యాపారం చేసుకోవడం ద్వారా పెట్టుబడిదారులు కోట్లు గడించేందుకు వీలుగా 'ప్రైవేటీకరణ' విధానాల అమలును కొనసాగిస్తూ, 'పైకి మాత్రం ఆ ప్రయోజనాల సాఫల్యత కోసమే ఈ పథకం' అనే భ్రమలు కల్పించే ఈ అబద్ధపు పథకాలకు సంక్షేమ స్వభావం ఎక్కడుంటుంది? ఒక్కసారి ఓ రెండు లక్షల మంది పేద బాలికల చేతికి సైకిళ్లందించినంత మాత్రాన సమస్య తీరుతుందా? మళ్లీ కొత్తగా ఎనిమిదవ తరగతి ఆపై తరగతుల్లో ప్రవేశించే బాలికల మాటేమిటి? అలాగే తాళిబొట్టు పథకం. ప్రైవేటీకరణ పాలనా విధానంగా మారి సంక్షోభాలు తలెత్తుతున్న కారణంగా రైతులు, కార్మికులు, కూలీల బతుకులు నీటి బుడగల్లా పేలిపోతుంటే ప్రభుత్వం పంపిణీ చేద్దామనుకొన్న తాళిబొట్టుకు మహిళా సంక్షేమాన్ని కాపాడే స్వభావం ఎలా ఉంటుంది? అలాగే పనిముట్ల పంపిణి పథకం. ఇదీ అంతే. ఇలా ఏ పథకాన్ని పరిశీలించినా దాని అమలు ద్వారా ప్రజలకు సంక్షేమ ఫలితం అందడం అన్నది అబద్ధం. ఈ పథకాలకు సంక్షేమ స్వభావాన్నిచ్చే స్వభావమే ఉండదు. ఉన్నదంతా పైపై అలంకరణ, ఆకర్షణే.

అలంకరించడం, ఆకట్టుకోవడం, అలా వీలుకానప్పుడు అణచివేయడం ద్వారా ప్రయోజనాలను ఈడేర్చుకోవడం పెట్టుబడి దారి వ్యవస్థకు సొంతం. అసహజమైన కృత్రిమమైన విషయాల్లో తప్ప సహజమైన విషయాల్లో ఆకర్షణగాని, ప్రచారం గాని అవసరం పడదు. అందుకు భిన్నంగా ప్రభుత్వాలు తమ పథకాలను ఆకర్షణీయంగా చూపడం, దాన్ని ప్రచారం చేయడం ద్వారా పాలనలను కొనసాగిస్తున్నాయంటే ఆ పథకాలలో ఉన్నదంతా అసహజత్వమే అన్నట్లు. తన పథకాలను ప్రచారం చేసుకోవాల్సిన అవసరం గతంలో ఏ ప్రభుత్వానికి రానంత ఎక్కువగా బాబు ప్రభుత్వానికి వస్తుందంటే కారణం అదే. ఒక సంపూర్ణ మద్య నిషేధానికి అవసరం లేని ప్రచారం 'దీపం' పథకానికి డ్వాక్రా పథకాలకు అవసరం అవుతుందన్నా, ఒక ఉపరితల సాగునీటి పథకానికి (చెరువులు, కుంటల నిర్మాణం) లేని ప్రచారం నీరు-మీరు, ఇంకుడు గుంతలు, 'వాటర్‌షెడ్లు', 'జలయజ్ఞం' లాంటి పథకాలకు అవసరం అవుతుందన్నా కారణం ఇదే. ప్రభుత్వానికి 'ఉచిత విద్యుత్' పథకం ప్రవేశపెట్టడం ద్వారా వచ్చే ప్రయోజనం కన్నా, డజను ఆకర్షణీయ పథకాలను ప్రవేశపెట్టి, వాటికి కోట్ల రూపాయలను ప్రచారానికి హెచ్చించడం ద్వారా వచ్చే ప్రయోజనమే ఎంతో తక్కువ. అయినా రాను రాను ప్రభుత్వాలు ప్రజా సమస్యల శాశ్వత నివారణ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం కన్నా, వందల కోట్ల రూపాయల ప్రచారంతో ప్రయోజనం పొందే తాత్కాలిక జనాకర్షక పథకాలను ప్రవేశపెట్టడం పైనే మక్కువ చూపుతున్నాయి. ఎన్టీ రామారావు తదనంతరం చంద్రబాబు తెలుగుదేశం ప్రభుత్వం ప్రకటిస్తున్న పథకాల్లోనూ, అమలు పరుస్తున్న విధానాల్లోనూ ఈ ధోరణే కనబడుతుంది. పైగా ప్రజలు ఈ పథకాల కోసం ఎన్నడూ ప్రభుత్వాన్ని డిమాండు చేయలేదు. పనిముట్ల కోసమో. తాళిబొట్ల కోసమో, సైకిళ్ల కోసమో, సిలిండర్లకోసమో, ఏనాడూ ప్రభుత్వాన్ని డిమాండు చేయలేదు. వాటికోసం ఉద్యమాలూ నడపలేదు. అయినా మొదట్నుంచీ నిన్న మొన్నటి తిరుపతి తిరునాళ్ల వేడుకల వరకు ఇలాంటి జనాకర్షక పథకాలే తప్ప, ప్రజలకు నిజంగా అవసరమైన ప్రజలు డిమాండ్ చేస్తున్న 'మద్యనిషేధం', 'భూసంస్కరణలు', 'ఉచిత విధ్యుత్', 'సాగునీటి పన్ను రద్దు' నిరుద్యోగ సమస్యకు పరిష్కారంగా పలు ప్రభుత్వ రంగ సంస్థలను మూసిపెడుతూ ప్రైవేటీకరించే ధోరణులకు స్వస్తి' లాంటి ఎన్నో నిజమైన సంక్షేమ పథకాల ప్రస్తావనే లేకుండా జాగ్రత్త పడుతుంది ప్రభుత్వం. కాగా ఈ సందర్భంలో రావల్సిన ఒక ప్రధానమైన ప్రశ్న, ప్రజాకర్షక పథకాలను ప్రకటించాల్సిన అవసరం ప్రభుత్వాలకెందుకొస్తుంది? అని.

ఎందుకొస్తుందంటే సంస్కరణల కొనసాగింపులో సంక్షేమ

పథకాల ఆచరణ అసాధ్యమవుతున్నపుడు ఇక మిగిలింది ప్రచారంతో ముడిపడ్డ జనాకర్షక పథకాలే దిక్కు గనుక. సంక్షేమ పథకాల ఆచరణ ఎందుకు అసాధ్యమో, తరువాత ప్రస్తావిద్దాం, కానీ ఈ జనాకర్షణ పథకాల ఆచరణతోనూ, ప్రచారంతోనూ ముడిపడ్డ అవసరాలు కొన్ని ప్రభుత్వానికి ఉన్నాయి. సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణల కలబోత రూపమైన సంస్కరణలు శరవేగంగా అమలవుతున్న పరిస్థితుల్లో తలెత్తే దుష్ఫలితాలపై రోజురోజుకు తీవ్రమౌతున్న ప్రజల అసంతృప్తి నిరసనలు ఆందోళన రూపం తీసుకోకుండా ప్రభుత్వానికి తాత్కాలిక స్వీయ రక్షణ చర్యలుగా ఈ పథకాలు పనికొస్తాయి. రెండోది, 'ఈతాకు ఇచ్చి తాటాకు దొబ్బే' విధంగా సంక్షేమ పథకాలుగా భ్రమింపచేసే ఇలాంటి ఆకర్షణ పథకాలు అధికారం నిలుపుకోవటానికైనా, అధికారం లాక్కోవటానికైనా రాజకీయ పక్షాలకెంతో అవసరం. అందులోనూ ప్రతిపక్షం కంటే కూడా అధికార పక్షానికి మరీ అవసరం. ఈ అవసరం కూడా లేనట్లైతే ఈ మాత్రం జనాకర్షక పథకాల అమలును కూడా ఎగ్గొట్టాలనే చూస్తాయి ప్రభుత్వాలు. కానీ ఆ రెండు అవసరాల్ని రాకుండా చూసుకోవడం ప్రభుత్వాలకు అసాధ్యం. కాబట్టి ఆ అవసరాల్ని తీర్చుకోవడం తప్పని సరి. అందుకు ఇష్టం లేకున్నా కష్టంగానైనా ప్రచారాధార పథకాలను ప్రకటించక తప్పడం లేదు ఈ ప్రభుత్వాలకు.

పోతే నిన్నటి కోటి వరాల మహానాడు జనాకర్షక పథకాల అమలు ఎలా సాధ్యమనే సందేహం సహజంగానే అందరిలోనూ నెలకొంది. ఒక హామీ అయినా, ఒక పథకం అయినా అమలు ఆచరణ అసాధ్యమన్నది రెండు కారణాల వల్ల జరుగుతుంది. ఒకటి నిధులు లేకపోవడం వల్ల, రెండు డబ్బు సమకూర్చినా సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణల కారణంగా ప్రభుత్వాలకు ఆ పథకాల నిర్వహణ అసాధ్యమవుతుంది కనుక. లోతుగా ఆలోచిస్తే మొదటి కారణం రెండో కారణంగా వచ్చేదే. అయితే సంస్కరణల కారణంగా అమలు అసాధ్యం అయ్యేవి ప్రజలకు తమ సమస్యల శాశ్వత పరిష్కారంతో ప్రయోజనం చేకూర్చగల నిజమైన సంక్షేమ పథకాలే కానీ, తాత్కాలిక ప్రయోజనాన్నివ్వగల ప్రజాకర్షక పథకాలు కాదు. ఈ వాస్తవాన్ని చాలా సందర్భాల్లో గమనించవచ్చు. గ్రామానికో బడిపెట్టించడం అసాధ్యమయ్యే ప్రభుత్వానికి, గ్రామానికో గుడి కట్టించడం అసాధ్యమయిన విషయంగా ఉండదు. మండలానికి కనీసం ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాల నేర్పరచడం అసాధ్యమవుతున్న ప్రభుత్వానికి మండలానికి, రెండు అంతకు ఎక్కువ, (ఇంకా చెప్పాలంటే గ్రామానికొకటి చొప్పున) మద్యం దుకాణాలకు పర్మిషన్ ఇవ్వటం అసాధ్యమేమి కాలేదు. రైతులకు విద్యుత్ బిల్లుల్లో సబ్సిడి పెంచడానికి (కాదు కొనసాగించడానికి) అసాధ్యమవుతున్న సర్కారు ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, తదితర హైటెక్ పారిశ్రామిక వేత్తల పరిశ్రమ నిర్వహణలో 25 శాతం అంతకు ఎక్కువగా విద్యుత్ చార్జీల్లో రాయి ఇవ్వడానికి ఇబ్బందేం రాలేదు. ఇలాగే మొన్నటి పథకాలన పరిశీలించవచ్చు. ప్రభుత్వం తిరుపతి పథకాలను ఎన్నివేల కోట్లు డబ్బై వెచ్చించడం ద్వారా అమలు పరచ సిద్ధమవుతున్నదంటే అవ తాత్కాలిక ప్రయోజనాన్ని ఇచ్చే జనాకర్షక పథకాలే కాని సంక్షే పథకాలు కావు. ఒక సైకిళ్ల పంపిణి పథకం, ఒక గ్యాస్ పథకం, ఒక రై క్లబ్బు, స్వయం సహాయక బృందం పథకం, ఒక ఆడకూతురి "డిపాజిట్" పథకం, ఇలా ఇంకా ముందు ముందు రానున్న అనే జనాకర్షణ పథకాల్ని దేన్ని తీసుకున్నా, వాటి అమలుకు ప్రపం బ్యాంకు అడ్డు చెప్పదు. దాని సంస్కరణలూ అడ్డురావు. అదే ఒ సంపూర్ణ మద్యనిషేధం పథకాల్ని అమలు జరపాలంటే మాత్రం అస్సల సాధ్యంకాదు. ఎందుకంటే ఆ రంగంలో లాభాలు పోగేసుకు పెట్టుబడిదారి వర్గాలు ప్రభుత్వాన్ని ఆపని చేయనీయవు. ఇదీ అసల రహస్యం.

ప్రతీ అవసరం సరుకుగా మార్చడం అన్నది పెట్టుబడిదా ఉత్పత్తి విధానానికి అత్యంత కీలకం. అందుకే ఈ ఉత్పత్తి విధానాన్ని సరుకు ఉత్పత్తి విధానమని కూడా అంటాం. సరుకు ఉత్పత్తి విధానం అంటే లాభోత్పత్తి విధానమే. అమ్మడం ద్వారా లాభాన్ని రాబట్టడం ఈ విధానానికి ప్రభుత్వం సంక్షేమ స్వభావంతో ప్రజాప్రయోజనాలు తీర్చే పథకాలు నిర్వహించడం పూర్తి వైరుధ్యం. అందుకే సంస్కరణలు, సంక్షేమాల్లో ఒకటున్న చోట మరొకటుండదు. రాను రాను ప్రభుత్వాలు ప్రజా సంక్షేమ పథకాల నిర్వహణకు సంబంధించిన బరువైన బాధ్యతల నుండీ సంస్కరణల సాయంతో త్వర త్వరగా విముక్తమవుతున్నాయన్నట్లు. ఈ విషయంలో దేశంలోనే అన్ని రాష్ట్రాల ప్రభుత్వాల కంటే చంద్రబాబు ప్రభుత్వం ముందుంది. నిన్న మొన్నటి దాక నామ మాత్రంగానైనా నిర్వహిస్తూ వచ్చిన తాగునీటి నిర్వహణ బాధ్యతలను కూడా ప్రైవేటు వర్గాలకు అప్పగించడంతో ఇక ప్రభుత్వం వద్ద సంక్షేమాచరణకు సాధ్యమయ్యే పథకాలేవి మిగిలి లేవు. ఈ పరిస్థితే ప్రభుత్వానికి జనాకర్షణ పథకాలను ప్రకటించు కోవడం తప్పని స్థితిని కల్పిస్తుంది. ఒక ప్రభుత్వం సంస్కరణల ఊబిలో ఎంతగా దిగబడి పోతుంటే, అది అంతగా జనాకర్షక పథకాల్ని ప్రకటించాల్సి వస్తుంది. అయితే సంస్కరణల అమలు తీవ్రతతో ఆర్థిక పరిస్థితి అంతే తీవ్రంగా అస్తవ్యస్థమవుతుంటే ఒక దశలో అవి కూడా అమలు చేయలేని పరిస్థితి వస్తుంది. అది వేరే విషయం.

(మిగతాది 35వ పేజీలో)

"అవుట్ సోర్సింగుకు" అమెరికన్ల ప్రతిఘటన

- గుడిపూడి విజయరావు

అబ్బాయి ఇండియా కంప్యూటర్ కోర్స్ పూర్తి చెయ్యడం, ఆ వెనువెంటనే అమెరికా విమానం ఎక్కెయ్యడం, అక్కడ సాఫ్ట్‌వేర్ కంపెనీ ఉద్యోగంలో చేరిపోవడం, ఆపైన నెలనెలా కొన్ని లక్షల రూపాయలు ఇంటికి పంపించడం- ఇది భారతదేశంలోని మధ్యతరగతి వర్గాల ఆశ. అయితే ఇది రెండు మూడేళ్ళ క్రితం నాటి సంగతి. ఇప్పుడు అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు అందని ద్రాక్షపళ్ళులా తయారయ్యాయి. నిజానికి అక్కడ ఉద్యోగాలే తగ్గిపోయాయి. ఆర్థిక వ్యవస్థ మాంద్యంలో కొట్టుమిట్టాడటం దీనికి కారణం. అంతేకాదు, అమెరికా కంపెనీలు విదేశీ ఉద్యోగులచే చేయించుకుంటున్న పనులను తమ దేశంలో కాకుండా ఇతర దేశాల్లోనే. కాంట్రాక్టు పద్ధతిన చేయించుకోవడం కూడా ఒక ప్రధాన కారణం. భారత దేశంలాంటి బడుగు దేశాలకు చెందిన నిపుణులకు అమెరికాలో తేలిగ్గా ఉద్యోగాలు దొరకడానికి ప్రధాన కారణం అమెరికా జాతీయులకన్నా అతి తక్కువ వేతనాలకు వీరు పని చేయడమే. ఉదాహరణకు అమెరికాకు చెందిన వ్యక్తికి ఏడాదికి 1,20,000 డాలర్లు వేతనంగా ఇస్తే, విదేశీ ఉద్యోగి ఏడాదికి 50-60 వేల డాలర్లకే లభిస్తాడు. మన డబ్బుల్లో చూసుకుంటే ఈ మొత్తం కూడా ఇక్కడ ఆర్జించే దానితో పోల్చుకుంటే చాలా ఎక్కువే. నెలకు రెండు రెండున్నర లక్షల రూపాయలన్నమాట. అందువల్లనే అమెరికా ఉద్యోగాల కోసం మనవాళ్ళు ఎగబడ్డారు. కాని పెట్టుబడిదారుడనే వాడెవడయినా అతి తక్కువ పెట్టుబడితో అత్యధికంగా ఆర్జించాలని ప్రయత్నిస్తూనే ఉంటాడు. సాఫ్ట్‌వేర్ నిపుణులు భారతదేశంలో అయితే నెలకు కేవలం రు.20-30 వేలకే లభిస్తారు. ఇక్కడ పేరుపొందిన సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో ఉద్యోగులకిచ్చేది అంతకన్నా ఎక్కువేమీ కాదు. అందువల్ల అమెరికా కంపెనీలు విదేశీ ఉద్యోగులను తమ దేశానికి రప్పించుకొని స్వదేశీ ఉద్యోగుల కన్నా వారు చౌకగా పని చేయించుకోవడం కాకుండా, ఆ పనులనే విదేశాలకు తరలిస్తున్నాయి. భారత్‌లాంటి దేశాలలోని ఐ.టి. కంపెనీలకు వాటిని కాంట్రాక్టు పద్ధతిపైన అప్పగిస్తున్నాయి. దీన్నే 'అవుట్ సోర్సింగ్' అంటున్నారు. అవుట్ సోర్సింగ్ పెరగటంతో భారత దేశంలోని ఐ.టి. కంపెనీలు ఒక్కసారిగా బిజీ అయిపోయాయి. వాటి లాభాలు కూడా అదే స్పీడులో పెరిగాయి. కాని ఇందాక చెప్పినట్లు పెట్టుబడిదారునికి పని ఎంత చౌకగా జరుగుతున్నా తృప్తి ఉండదు. ఇంకా చౌకగా ఎలా చేయించుకోవచ్చున్న దాని గురించి ఆలోచిస్తుంటాడు. అందువల్ల ఇప్పుడు అమెరికా, ఇంగ్లాండులాంటి సంపన్న దేశాలలోని ఐ.టి. కంపెనీలు భారతదేశంలోని ఐ.టి. కంపెనీల ద్వారా పనిచేయించుకోవడానికి బదులు తామే స్వంతంగా ఇక్కడే తమ అనుబంధ సంస్థలను స్థాపించి భారత ఐ.టి. కంపెనీలకు లభించే మార్జిన్లను కూడా హరించివేస్తున్నాయి. ఐ.టి. రంగంలో తాజా పరిస్థితి ఇది.

ముందుగా అవుట్ సోర్సింగ్ సంగతి చూద్దాం. దీన్నే బి.పి.ఓ. అని కూడా అంటున్నారు. బి.పి.ఓ. అంటే 'బిజినెస్ ప్రాసెస్ అవుట్ సోర్సింగ్'. దీనికోసం భారతదేశంలోని ప్రముఖ ఐ.టి. కంపెనీలు ప్రత్యేక అనుబంధ సంస్థలను ఏర్పాటు చేసుకున్నాయి. ఇన్‌ఫోసిస్ 'ప్రోజియన్' అనే సంస్థను, విప్రో 'స్పెక్ట్రామైండ్' అనే సంస్థను, టి.సి.ఎస్.హెచ్.డి.ఎఫ్.సి. 'ఇంటిలిజెంట్' అనే సంస్థను, హెచ్.సి.ఎల్. 'హెచ్.సి.ఎల్.టి. బి.పి.ఓ. సర్వీసెస్' అనే సంస్థను, ఎంఫసిస్ 'ఎమ్‌సోర్స్' అనే సంస్థను, సత్యం 'నిపుణ' అనే సంస్థను ఏర్పాటు చేసుకున్నాయి. బి.పి.ఓ. రంగంలో కూడా ముందుగా ప్రవేశించిన ప్రతిష్ఠాత్మక సంస్థల పరిస్థితే ప్రోత్సాహకరంగా ఉంది. 'విప్రో' 14 మంది పెద్ద క్లయింట్లను కలిగి అవుట్ సోర్సింగ్‌లో ప్రముఖ స్థానంలో ఉంది. అలాగే హెచ్.సి.ఎల్.కు కూడా 18 మందికి పైగా క్లయింట్లున్నారు. ఎంఫసిస్ కంపెనీ 14 మంది క్లయింట్లను కలిగి ఉంది. విశేష మేమంటే ఎంతో హంగామాతో సత్యం సంస్థ ప్రారంభించిన 'నిపుణ' మార్చి 2003 నాటికి ఒక్క క్లయింటును కూడా పొందలేకపోయింది. గత ఏడాది అక్టోబరులో ఆ సంస్థను స్థాపించినపుడు ఫార్చ్యూన్ 500 జాబితాలోని 70 కంపెనీలతో తనకు సన్నిహిత సంబంధాలున్నాయని, వాటిలో ఏ కంపెనీ అయినా తమతో అవుట్ సోర్సింగ్ ఒప్పందానికి వెనువెంటనే సిద్ధపడుతుందని గొప్పగా ప్రకటించింది. కాని అవుట్ సోర్సింగ్‌లో పరిస్థితి 'సత్యం'కు ఏ మాత్రం సానుకూలంగా లేదని తేలిగ్గానే అర్థమవుతుంది. అలాగే కాగ్నిజెంట్ స్థాపించిన 'కాగ్నిజెంట్' అవుట్ సోర్సింగ్ కంపెనీకి కూడా ఎటువంటి కాంట్రాక్టులు కుదరలేదు. న్యూక్లియస్ అనే సంస్థ స్థాపించిన న్యూక్లియర్ సాఫ్ట్‌వేర్ కంపెనీ తన బి.పి.ఓ. ప్రణాళికలను పక్కన పడేసింది.

అవుట్ సోర్సింగ్ పరిస్థితి ఇలా ఉంటే 'ఆఫ్ షోరింగ్' సంగతి గురించి ఇప్పుడు చూద్దాం. ఆఫ్ షోరింగ్ అంటే బహుళజాతి సంస్థలు

నయిగా ఇక్కడ తమ అనుబంధ సంస్థలను స్థాపించడం, విశేషమేమంటే భారతదేశంలో బహుళజాతి సంస్థల ఆఫ్ షోరింగ్ సంస్థలు, భారతదేశానికి చెందిన ఐ.టి. కంపెనీలకన్నా రెట్టింపు వేగంతో అధికమవుతున్నాయి. భారత సాఫ్ట్‌వేర్ కంపెనీల జాతీయ సంఘం 'నాస్కాం' అంచనా ప్రకారం 2000 సంవత్సరంలో భారత సాఫ్ట్‌వేర్ ఎగుమతుల్లో బహుళజాతి సంస్థల ఆఫ్ షోర్ కంపెనీల పాత్ర 8 శాతంగా ఉంది. 2002 నాటికి ఇది రెట్టింపునకు పెరిగింది. ఈ రంగంలో యాక్సెంచర్ అనే బహుళజాతి సంస్థ అగ్రభాగాన ఉంది. అలాగే ఐ.టి.ఎం. గ్లోబల్ సర్వీసెస్ ఇండియా, ఎలక్ట్రానిక్ డాటాసిస్టమ్ సంస్థలు కూడా ప్రముఖ స్థానంలో ఉన్నాయి. ఈ సంస్థలు విప్రో, ఇన్ఫోసిస్, సత్యం లాంటి ప్రముఖ భారత ఐ.టి. కంపెనీలతో తీవ్రంగా పోటీ పడుతున్నాయి.

అయితే విదేశీ బహుళజాతి సంస్థలు ఇంతగా పోటీ పడుతున్నప్పటికీ ఇప్పటి దాకా ఏ ఒక్క విదేశీ సంస్థలో పని చేస్తున్న సిబ్బంది సంఖ్య 5 వేలకు మించిలేదు. భారతదేశానికి చెందిన టాటా కన్సల్టెన్సీ సంస్థలో 23,000 మంది, 'విప్రో'లో 13,474 మంది, ఇన్ఫోసిస్‌లో 15,356 మంది పని చేస్తున్నారన్న సంగతి గమనించినపుడు విదేశీ అనుబంధ సంస్థలు అంత పెద్దవి కావని అనిపిస్తుంది. పైగా గత ఏడాది విప్రో 3848 మందిని, ఇన్ఫోసిస్ 4618 మందిని అదనంగా తీసుకున్నాయి. అయినప్పటికీ బహుళజాతి అనుబంధ సంస్థలను అంత తేలిగ్గా అంచనా వేయలేము. అవి వేగంగా తమ నైపుణ్యాన్ని, సిబ్బందిని పెంచుకుంటున్నాయి. ఉదాహరణకు బెంగుళూరు, ముంబాయి, కోల్‌కటాలలో పని చేస్తున్న ఐ.బి.ఎం.లో ప్రస్తుతం 4700 మంది సిబ్బంది ఉన్నారు. వారిని మరింతగా పెంచుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ముంబాయి, బెంగుళూరుల నుండి పని చేస్తున్న యాక్సెంచర్ సంస్థలో ప్రస్తుతం 1100 మంది ఉన్నారు. వీరి సంఖ్యను వచ్చే ఆగస్టు నాటికల్లా 2500కు పెంచాలని యోచిస్తున్నది. అలాగే గుర్‌గాం, చెన్నైల నుండి పని చేస్తున్న ఇ.డి.ఎస్. సంస్థలో ప్రస్తుతం 830 మంది ఉన్నారు. వీరి సంఖ్యను వచ్చే డిసెంబరు కల్లా 2600 మందికి పెంచాలన్నది ఆ కంపెనీ యోచన. నోయిడా, ఇండోర్‌ల నుండి పని చేస్తున్న సి.ఎస్.సి.లో 600 మంది ప్రస్తుతం ఉంటే, డిసెంబరు నాటికల్లా 1500కు పెంచాలని ఆ సంస్థ భావిస్తున్నది.

అవుట్ సోర్సింగులు, ఆఫ్ షోరింగ్‌లూ ఇలా రాజ్యమేలుతున్నాయంటే వాటి పరిస్థితి ఇలాగే సజావుగా కొనసాగిపోతుందని అనుకోవడానికి వీల్లేదు. వీటికి తీవ్రమైన వ్యతిరేకత అమెరికా ఇంగ్లాండు లాంటి సంపన్న దేశాల ప్రజల నుండే వ్యక్తమవుతున్నది. దీనివల్ల తమ దేశాల్లో ఉద్యోగాలు కోల్పోతున్నామని వారిలో ఆందోళన అధికమవుతున్నది. 2015 నాటికి అమెరికా సర్వీసు పరిశ్రమ నుండి 33 లక్షల ఉద్యోగాలు, 13600 కోట్ల డాలర్ల వే[illegible] భారత్, రష్యా, చైనా, ఫిలిప్పిన్స్ లాంటి దేశాలకు తరలిపోత[illegible] ఫారెస్టర్ నివేదిక అంచనా వేసింది. నాస్కాం లెక్కల ప్రకారం అ[illegible] సర్వీసుల రంగం వల్ల వచ్చే రెండేళ్ళలో 15 లక్షల ఉద్యోగాలు బ[illegible] తరలిపోతాయి. వీటిలో 7-10 శాతం భారత్‌కే దక్కే అవకాశం ఉ[illegible] నాస్కాం ఆశపడుతున్నది. అమెరికా సర్వీసు వాణిజ్యంలో 2.8 [illegible] భారత్ దక్కించుకుంటుందని నాస్కాం అంచనా.

అయితే అవుట్ సోర్సింగ్, ఆఫ్ షోరింగ్ అనేది [illegible] రంగానికే పరిమితం కాలేదు. పారిశ్రామిక రంగానికి [illegible] విస్తరిస్తున్నది. ఉదాహరణకు అమెరికన్ పవర్ కన్వర్షన్ సంస్థ [illegible] ఇండియాకు, బోష్‌జర్మనీ సంస్థ మైక్రో ఇండియాకు, కాడ్‌బరీ [illegible] సంస్థ కాడ్‌బరీ ఇండియాకు, ఎలిబిటీ అనే అమెరికా సంస్థ [illegible] కెమికల్స్‌కు, ఫోర్డ్ మోటార్ అమెరికా సంస్థ ఫోర్డ్ ఇండియాకు [illegible] యు.కె. సంస్థ. మాప్లెమిగ్మాకు, ఫైజర్ అమెరికా సంస్థ [illegible] కెమికల్స్‌కు, రేనాల్ట్ అగ్రికల్చర్, ఫ్రాన్స్ సంస్థ ఇంటర్నేషనల్ ట్రా[illegible] కాంట్రాక్టు పనులను అప్పగించాయి. 2007 నాటికి భారత్ [illegible] మాన్యుఫాక్చరింగ్ ఉత్పత్తుల అవుట్ సోర్సింగ్ 1000 కోట్ల డ[illegible] లేదా రు.50 వేల కోట్లకు చేరుతుందని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండ[illegible] (సిఐఐ) అంచనా వేసింది. 2015 నాటికి ఇది 50000-60[illegible] డాలర్లకు చేరుతుందని భావిస్తున్నది. అంటే ఈ అవుట్ సో[illegible] ప్రస్తుతం భారత మొత్తం ఎగుమతుల విలువతో సమానం.

ఈ విషయాలన్నీ గమనిస్తే అవుట్ సోర్సింగ్, [illegible] షోరింగ్‌లవల్ల భారతదేశంలో ఉద్యోగావకాశాలు ఇబ్బడి ముబ్బ[illegible] పెరిగి పోతాయన్న అభిప్రాయం కలుగుతుంది. కాని ఇది [illegible] మాత్రమే. ఇది ఆచరణలో జరుగుతుందా లేదా అన్నది ఒక అ[illegible] కాగా ఈ రకమైన పద్ధతికి సంపన్న దేశాలలోనే ఇంతకు ము[illegible] చెబుతున్నట్లు తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. దీన్ని అరికట్ట[illegible] అక్కడి ప్రభుత్వాలపై గట్టిగా వత్తిడి తెస్తున్నారు. అమెరికాలోని నాల[illegible] రాష్ట్రాలు ఉద్యోగాల తరలింపును నివారించడానికి ఇటీవల చట[illegible] ప్రతిపాదించడం దీని ఫలితమే.

ఈ విషయాలన్నీ గమనించిన తర్వాత మనం అనివార్య[illegible] ఒక నిర్ధారణకొస్తాము. విదేశాల్లో ఉద్యోగాలపైన, లేదా విదేశాల న[illegible] వచ్చే కాంట్రాక్టు అర్డర్లపైన, విదేశాలకు జరిగే ఎగుమతులకో[illegible] సృష్టించబడే ఉద్యోగులపైనా ఆధారపడటం శుద్ధదండగ. భారతదే[illegible] ఒక ఉపఖండమంత విస్తారమైనది. 120 కోట్ల జనాభా ఉన్నా[illegible] అపారమైన సహజ వనరులున్నాయి. వీటన్నింటినీ ఉపయోగించు[illegible] స్వంతంగా మన కాళ్ళపై మనం నిలబడి మన కోసమే మనం ఉత[illegible] చేసుకోవడం అన్నింటికన్నా ఉత్తమమైన మార్గం. ఈ సంగతి విస్మరి[illegible] మనం విదేశాల వైపుకు ఆశగా ఎదురు చూడటం ఎంత తెలివిమా[illegible] పనో మనం ఇప్పటికయినా అర్థం చేసుకోవాలి. □

మానవ హక్కులు-మహిళల హక్కులు

- మల్లాది సుబ్బమ్మ

ప్రకృతి పరిణామ క్రమంలో మానవజాతి ఉద్భవించింది. మనిషికి ఆలోచించే శక్తి వుంది. వివేచనా శక్తి వుంది. ఊహాశక్తి మనిషి ప్రత్యేకత. భాష, సాధనాల తయారీ వ్యక్తి నైపుణ్యతకు నిదర్శనాలు. ఇలా మానవ జాతి తతిమ్మా జాతులకన్నా భిన్నమైనది. విలక్షణమైనది. ప్రతి మనిషి జీవించాలని ఆశించడం సహజం. తమ ప్రాణాన్ని ఎవరూ హరించటానికి వీలు లేదు. దీనిని జీవించే హక్కు అంటాము. ఇది మానవులందరికి ఉన్న హక్కు. ఈ హక్కు స్త్రీలకు కూడా వుంది. "నా భార్యను నేను చంపుకుంటాను. నా ఇష్టం" అని ఏ పురుషుడైనా అంటే ఇరుగుపొరుగువారు వూరుకోరు. సమాజం అంగీకరించదు. చట్టం నిర్బంధిస్తుంది. ఏ మనిషిని అక్రమంగా తిట్టరాదు, కొట్టరాదు. ప్రతి మనిషికి హుందాతనం, ఆత్మగౌరవం వుంటాయి. అందువల్ల " ఏ పురుషుడు నా భార్యను నేను తిట్టుకుంటాను, కొట్టుకుంటాను" అనడానికి వీలు లేదు.

ఎవరి సంపాదన మీద వారికే హక్కు వుండాలి. భార్య సంపాదన ఆమె సొంతం. భార్యాభర్తలు ఒక యూనిట్. భర్త సంపాదించినా, భార్య సంపాదించినా తమకు, తమ పిల్లలకు మున్ముందుగా ఖర్చు పెడతారు. కాబట్టి ఎవరు సంపాదిస్తున్నారని ప్రశ్నకాదు. అనుభవంలో కాస్త అస్తవ్యస్తం జరుగుతోంది. సాధారణంగా భర్త తన సంపాదనను గురించి భార్యకు లెక్క చెప్పడం లేదు. కాని భార్య విధిగా తన సంపాదనను భర్తకు లెక్కచెప్పవలసి వస్తుంది. సంపాదన మొత్తాన్ని భర్త చేతుల్లో పోసి సాదర ఖర్చులకు భర్తను ప్రాధేయపడవలసిన స్థితి కొన్ని కుటుంబాలలో ఇప్పటికీ కొనసాగుతుంది. సంపాదనను గురించి కుటుంబ అవసరాలను దృష్టిలో పెట్టుకుని స్త్రీ సంపాదన మీద ఆమెకున్న హక్కును గుర్తించటం అవసరం. దానిమీద ఆమెకు సర్వహక్కులు వుండాలని గ్రహించాలి.

కుటుంబం ఏర్పడిన తరువాత పిల్లలు పుట్టుకొస్తారు. ఐతే పిల్లలను నవమాసాలు మోసి కనేది స్త్రీ. కనుక ఎప్పుడు పిల్లలను కనాలి, ఎంతమందిని కనాలి అనే విషయాలు ఆమె పరిధిలోకి రావటం న్యాయం. ఈ విషయంలో సాధారణంగా భార్యాభర్తలిద్దరూ సంప్రదించుకుంటారు. కాని కొన్ని కుటుంబాలలో ఈ సందర్భంగా భార్య ఇష్టా ఇష్టాలకు విలువ లేదు. మగపిల్లవాడిమీద మక్కువ కొద్ది మగబిడ్డను కనేదాకా ఆరుగుర్ని ఆడపిల్లలని అయినా కనవలసిందేనని శాసించే భర్తలు లేకపోలేదు. పైగా ఆడపిల్లల్నే కనడం ఆమె తప్పిదంగా అదొక నేరంగా పరిగణించే భర్తలున్న దేశం మనది. ఆడ శిశువు పుట్టుకకు కారణం క్రోమోజొమ్సు అని, దానికి పురుషుడే కారణం అని గ్రహించని పురుషులున్నారు. తెలిసినా స్త్రీనే తిట్టటం సర్వసామాన్యం. కుటుంబంలో జరిగే ముఖ్యమైన నిర్ణయాలలో (డెసిషన్) భార్యను సంప్రదించే ప్రసక్తి లేదు. ఉదాహరణకు పొలం కొనడం, అమ్మటం, ధనాన్ని ఆదాచేయడం, ఇల్లుకట్టటం, పిల్లల పెళ్లి చేయడం వీటి విషయంగా చాలామంది భర్తలు భార్యలతో మనసు విప్పి చెప్పి సంప్రదించరు. చర్చించరు. అందువల్ల కుటుంబంలో భార్యది ద్వితీయ స్థానం అవుతోంది. వారిరువురు సమాన హోదాతో సంచరించటం లేదు. ఈ పరిస్థితి మారాలి. ఆమె కూడా ఒక వ్యక్తి. కుటుంబంలో ముఖ్య భాగస్వామి అనే భావన రావాలి. ఆమె యొక్క హక్కులను ఇతరులు గుర్తించాలి. 1950లో భారత రాజ్యాంగంలో జండర్ డిఫరెన్సు లేదని వ్రాసుకున్నాం. అయినా అన్ని రంగాలలో ఆడది తక్కువ అనే భావం విలయతాండవం చేస్తోంది. ఈ చర్య మానవ హక్కుల ఉల్లంఘన అవుతుంది. స్త్రీ పురుషులు సమానులని ప్రకటిస్తే చాలదు. వారు సమానులుగా గుర్తింపబడాలి. అనేక కుటుంబాలలో భార్య 'ఓటును ఎవరికి వెయ్యాలో భర్త నిర్ణయిస్తాడు. భర్తకు రెండు ఓట్లు ఇవ్వలేదు. వారిద్దరికి చెరివక ఓటును ఇచ్చింది రాజ్యాంగం. భార్య ఓటు హక్కును భర్త హరించాడనేది జగద్విదితం.

స్త్రీల హక్కులు ప్రపంచమంతటా ఉల్లంఘింపబడు తున్నాయనేది పచ్చి నిజం. దేశదేశాల నివేదికలు గమనిస్తే ప్రతి దేశంలో ప్రతి సమాజంలో స్త్రీల మీద పురుషుల హింస ద్యోతకమవుతుంది. అది తిట్టటం, కొట్టటం, అత్యాచారం, మానభంగం, క్రూర హింసల రూపంలో కనిపిస్తున్నది. భార్యలమీద, కుమార్తెలపై, సోదరీలయెడ, కుటుంబ సభ్యులయిన స్త్రీలపట్ల ఇది ప్రదర్శితమవుతున్నది. ఈ హింస సర్వే సర్వత్ర ఉనికి కలిగి ఉన్నది. విస్తృతమయినది. మహిళల, బాలికల జీవితాలను, ఆరోగ్యాన్ని ఈ హింస నాశనం చేస్తున్నది. ఈ నివేదికలు సభ్య ప్రపంచాన్ని కలవరపరుస్తున్నాయి. శతాబ్దాల తరబడి

వాస్తవాలను వెలికితీస్తున్నారు. పురుషుల ప్రవర్తనలో మౌలిక మార్పు రావాలని 'డిమాండు' చేస్తున్నారు.

సమాజ భవనానికి కుటుంబం యొక్క పునర్నిర్మాణం ప్రధానమయిన పునాది. హింసాయుత పితృస్వామ్య సమాజం స్థానంలో సమాన భాగస్వామ్య సమాజం ఉద్భవిల్లాలని స్త్రీలు ఆకాంక్షిస్తున్నారు. కుటుంబంలో, సమాజంలో బాలుర, బాలికల పోషణ యొక్క విలువను, జీవితం యెడ శ్రద్ధా గౌరవాలను, పరస్పర సహాయ విధానాన్ని తెలుసుకోవాలని, తేడాలను గమనించాలని కోరుతున్నారు.

స్త్రీలు కూడా మానవులే కనుక మానవ హక్కుల నుండి మహిళల హక్కులు పుట్టాయి కనుక తమ హక్కుల గురించి మహిళలు ఎంత త్వరగా గుర్తిస్తే తమకు, సమాజానికి, దేశానికి అంత మంచిది. స్త్రీల హక్కులు మానవ హక్కులలో భాగం. మానవ సమాజంలో స్త్రీలు సగభాగం. కనుక మానవ హక్కులు వారికీ వర్తిస్తాయి అనేది నగ్నసత్యం. అసలు హక్కులు, బాధ్యతలు అనేవి బొమ్మాబొరుసు లాంటివి. బాధ్యతలను అంగీకరించకపోతే హక్కులు లేవు. హక్కులు లేనివారికి బాధ్యతలూ లేవు. 1776లో అమెరికన్ విప్లవంలో ఎలుగెత్తి చాటిన అంశం ఇంగ్లండ్ రాజుకు వ్యతిరేకంగా అమెరికన్ ప్రజలు కోరింది 'ప్రాతినిధ్యం లేనిదే పన్నులు చెల్లించ అవసరం లేదు' అని. కాగా ఇన్ని శతాబ్దాల నుండి బాధ్యతలనే పేర్కొన్నారు. కనుక ఇప్పుడు హక్కుల విషయంపై నొక్కి చెప్పాల్సి వచ్చింది.

ప్రసవ కాలంలో స్త్రీకి అవసరమైన విశ్రాంతిని ఆసరాగా తీసుకొని పురుషులు ఆమెను ఆనాటినుండి ఇంటిపనికి పరిమితం చేశారు. వేటాడే సమాజంలో, ఆరణ్యాలలో కాయగూరలను, పండ్లను, ధాన్యాలను ఏరుకుని తినే రోజుల్లో స్త్రీ సామాజిక జీవితంలో ముఖ్య పాత్ర వహించింది. కాగా నాగలి వచ్చి పొలాలను దున్ని పైరులను వేసి పెంచే కాలానికి ఆమె స్థితి దిగజారిపోయింది. ఆమెను హీనస్థితికి చేర్చారు. దీనికి కారణాలు అనేకం. సంతానం తనది అని నమ్మడానికి ఆమెను తన స్వంతం చేసుకోవాలి అనే ఆలోచన కలిగింది భర్తకు. అందుకే ఆమెపై ఆంక్షలు అంటే సిగ్గు, లజ్జ, వినయం, అణుకువ, భయభక్తులు అనేవి మంచి లక్షణాలుగా ఆమెకు బోధించసాగారు. ధర్మశాస్త్రాల ద్వారా అలా దిగజారిన నాటి మహిళ ఈనాటికీ రెండవ తరగతి పౌరులుగానే పరిగణించబడుతోంది. ఎన్నో కష్టాలుపడి, మరెన్నో త్యాగాలు చేసి ఆమె పౌరసత్వ హక్కులను పొందింది. 19వ శతాబ్దంలో న్యూజిలాండులో స్త్రీలకు ఓటుహక్కువస్తే, స్విట్జర్లాండు స్త్రీలకు 1978లో వచ్చింది. స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వం నినాదాలుగా చెలరేగిన ఫ్రెంచి విప్లవంలో పాల్గొన్న ఫ్రెంచి స్త్రీలకు 1944లో ఓటు

వారితోపాటు భారత స్త్రీలకు కూడా ఆ హక్కు వచ్చింది. కు దేశంలో ఈనాటికీ స్త్రీకి ఓటు హక్కు ఇంకా యివ్వనేలేదు. ఇప్ప కొన్ని మున్సిపాలిటీలలో పోటీచేసే హక్కు స్త్రీలకు లేదు. ఆ బ్యాంకు అకౌంట్లు పెట్టుకునే హక్కులేని దేశాలింకా వున్నాయి. కా మీద వివక్ష లేదుగానీ ఆచరణలో స్త్రీలు భర్తల యిష్ట ప్రకా తండ్రుల ఆజ్ఞననుసరించి, కుమారుల ఆదేశాలను పాటించి వేస్తున్నారనేది నిర్వివాదాంశం. ఏనాడూ వారు స్వతంత్రించి వారి ఓ స్వేచ్ఛగా వేయలేదు. అసలు స్త్రీలను ఓట్లు అడగరు. "మీ ఇ వున్న ఓట్లు నాకే వేయించు రామయ్యా" అని అభ్యర్థి కోరత ఓటు హక్కును రాజ్యాంగం ఇచ్చిందికదా అని ప్రతివాదన లాభంలేదు. రాజ్యాంగం స్థిరపరచిన ప్రజాస్వామ్య హక్కును సమ తన ఆచరణ ద్వారా కాలరాస్తోంది. పురుషులకు ఓటుహక్కు, స్త్రీ ఓటును వినియోగించుకోలేని స్థితి కల్పించడం అసమానత ప్రద మాత్రమే.

స్వేచ్ఛ అంటే జంతుస్థాయి జీవితాన్ని గడపటానికి వీ వెసులుబాటు అని అర్థం కాదు. ఆహార నిద్రామైథునాలు జంతువు మానవులకూ ఒకటే. కాకపోతే మానవుడు బుద్ధిజీవి. ఆలోచించగల తన భవిష్యత్తును తను దిద్దుకోగలడు. అసలు ఆనందం లభిస్తుంది? ఈ పదాన్ని అమెరికన్ రాజ్యాంగంలో వాడారు. పౌరునికి జీవించడానికి. స్వేచ్ఛను పొందడానికి, ఆనం అనుభవించటానికి హక్కు వున్నదని వ్రాశారు అమెరికన్లు. మని మనస్సు వుంది. ఆలోచన వుంది. కోరికలూ వున్నాయి. అంతేక అవసరాలు కూడా ఉన్నాయి. అవి భౌతిక, శారీరక, మానసిక అవసరాలని, మరికొందరు సమ్యక్ అవసరాలని పేర్కొంటారు. తీరితే కొంతలో కొంత ఆనందప్రాప్తి కలుగుతుంది. ఇందులో వ్య సమతుల్య మానసికస్థితి ఇమిడి వున్నాయి. అమెరికన్ మాన శాస్త్రజ్ఞుడు ఎరిక్ ఫ్రామ్ చేసిన విశ్లేషణ ఇది. ఈ అవసరాలు తీ ప్రతి మానవునికి ఆనందప్రాప్తి కలుగుతుంది. ఇవన్నీ ఒక్కసారి తీ సమాజగతిని అనుసరించి క్రమక్రమంగా తీరుతాయి. స్వేచ్ఛ అ కూడా మానవుని వ్యక్తి వికాసానికి అవరోధాలుగా వున్న వా క్రమక్రమంగా తొలగించుకోవటమే.

స్వేచ్ఛ, మానవత్వం, సౌభ్రాతృత్వం అనే నినాదా 1789లో ఫ్రెంచి విప్లవం సాగింది. 1917 నాటి రష్యన్ విప్లవం యొ ఇతర వైఖరులు లక్షణాలు మనకు అంగీకారమయినా, కాకపోయ ఆ విప్లవం మానవుల ఆర్థిక అవసరాలను సమాజం దృష్టికి తెచ్చి భారతదేశంలో మౌలిక హక్కులుగా కొన్నింటిని పేర్కొని మరికొన్నిం

ప్రభుత్వానికి ఆదేశిక సూత్రాలుగా వ్రాయడం జరిగింది. మౌలిక హక్కుల అమలుకు పౌరుడు కోర్టుకు వెళ్లవచ్చు. ఆదేశిక సూత్రాల అమలుకు ఆ సౌకర్యం లేదు. కాగా ఆదేశిక సూత్రాలకు భిన్నంగా, వ్యతిరేకంగా ప్రభుత్వాలు (కేంద్రంగాని, రాష్ట్రంగాని) ప్రవర్తిస్తుంటే వాటిని ప్రతి పౌరుడు న్యాయస్థానాల ద్వారా నిరోధించవచ్చును.

ఇంతకూ హక్కుల పరంగా స్త్రీలు కోరేది ఏమిటి? అని ప్రశ్నిస్తే స్వేచ్ఛ, సమానత్వం, వివక్ష నిర్మూలన, మాతృత్వ విధి నిర్వహణ సందర్భంగా కొన్ని అదనపు సదుపాయాలు, వ్యక్తి వికాసానికి దోహదం చేసే అవకాశాలు అని నిర్దేశించవచ్చును. అసలు హక్కులు యాచించేవి కావు. ఒకరిచ్చేవి అంతకన్నా కావు. హక్కు అనేది జన్మత: వచ్చేది. యాచించేది ధర్మం. హక్కుల్ని అనుభవించగల శక్తి సామర్థ్యాలు స్త్రీలలో రావాలంటే వారి దృక్పథంలో మార్పు రావాలి. 'చట్టాలకు కట్టాలు పోతాయా?' అన్నట్లు చట్టాల ద్వారా ఆర్డినెన్సుల ద్వారా స్త్రీలలో మార్పు తేవటం అసాధ్యం. చట్టం అనేది కేవలం ఒక పనిముట్టు. అది కొంత రక్షణ నిస్తుంది. మరికొంత భయాన్ని కలిగిస్తుంది అంతే. కానీ మనలో దాస్యవిముక్తి రానంతకాలం, మనలో ఆత్మవిశ్వాసం లేనంతకాలం, మనలో శాస్త్రీయ దృక్పథం పుంజుకోనంతకాలం మనల్ని రక్షించేవారూ వుండరు. మనం సమానత్వాన్ని సాధించలేము. కనుక స్త్రీలు సామాజిక కార్యక్రమాల విషయంలో ప్రేక్షకులుగా వుండరాదు. స్వేచ్ఛగా, చైతన్యం కల వ్యక్తులుగా, ఆర్థిక రాజకీయ రంగాలలోకి చురుకుగా దూకాలి. తమ బానిసత్వ సంకెళ్లను తెంచుకోవాలంటే పాత ఆచారాలను, కట్టుబాట్లను అధిగమించాలి. దానికి మున్ముందుగా వారి భావాలలో, దృక్పథంలో మార్పు రావాలి. ఆనాడే స్త్రీ తనకున్న హక్కుల్ని అనుభవించ గలుగుతుంది. తద్వారా కుటుంబానికి, సమాజానికి, దేశానికి నిజమైన శాంతి, అభ్యుదయం కలుగుతాయి. అసలు మానవ హక్కులు ఏ ఒక్క వ్యక్తికి, దేశానికి, ప్రభుత్వానికి తమ అంతరంగిక అంశం కానేకాదు. దానికి ఎల్లలు లేవు. దేశ, కాల, హద్దుల పరిధిని అధిగమించి విశ్వమానవులందరికీ సర్వకాలాల్లో ఆచరణయోగ్యమై అమలు పర్చగలవే విశ్వమానవ హక్కులు. హక్కులను చట్టాలలో పొందుపరిచినా, ప్రభుత్వాలు హామీ యిచ్చినా ప్రజల్లో చైతన్యం లేకపోతే ప్రయోజనం శూన్యం. కనుక స్త్రీ పురుషులెల్లరూ వీటిని తెలుసుకోవడం, గౌరవించటం, ఆచరించటం, ప్రచారం చెయ్యటం తమ కర్తవ్యంగా భావించిననాడే హక్కులు అనుభవంలోకి వస్తాయి. ఆనాడే స్త్రీకి దాస్య విముక్తి సిద్ధిస్తుంది. □

(7వ పేజీ తరువాయి)

భాష్యాలకు దారి తీస్తోంది. ప్రజలను మోసం చేయడానికి ప్రభుత్వాలు ఇంత పెద్ద ఎత్తున ప్రయత్నిస్తున్నప్పుడు, ప్రచార, ప్రసార సాధనాలన్నిటినీ వాడుకుంటున్నప్పుడు ప్రజలు అనుమాన పడడంలో, పొరపాటు పడడంలో ఆశ్చర్యం లేదు. అసలు దేశభక్తి అనేదే ఎంత సంక్లిష్టమైన వస్తువంటే, ఇంతగా ప్రభుత్వ అబద్ధ ప్రచారాలను విమర్శించే వాళ్ళు కూడ దేశభక్తి విషయంలోకి వచ్చే సరికి ప్రభుత్వ అబద్ధాలను ప్రశ్నలు లేకుండా అంగీకరిస్తారు. దేశభక్తి పేరు చెప్పి ప్రభుత్వాలు తమ ప్రజలచేత ఎంతటి మహా అబద్ధాలనైనా సులభంగా నమ్మించగలుగుతాయి.

ఇది ఒక్క అధికారంలో ఉన్న ప్రభుత్వం విషయం కూడా కాదు. మొత్తంగా పాలక వర్గాలకే ఈ అబద్ధ ప్రచారంలో, ప్రజల్ని పక్కదారి పట్టించడంలో ప్రయోజనాలున్నాయి. అందువల్లనే, పాకిస్తాన్‌తో చర్చల విషయంలో, సీమాంతర ఉగ్రవాదం విషయంలో, కాశ్మీర్ విషయంలో రాజకీయ పార్టీల మధ్య భిన్నాభిప్రాయాలు లేవని, అందరి మధ్యా ఏకాభిప్రాయం ఉన్నదని భాజపా అధ్యక్షుడు వెంకయ్యనాయుడు స్పష్టంగా అన్నారు. ప్రజలను మోసం చేసి అసలు సమస్యల స్థానంలో కుహనా సమస్యలను నిలిపి, యుద్ధాలు చేయించి, వేలాది మందిని చంపి, ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసి, ఆయుధ వ్యాపారుల బొక్కసాలు నింపడంలో పాలకవర్గ పార్టీలన్నిటి మధ్యా, వాటి పేర్లు, జెండాలు, పైకి చెప్పే నినాదాలూ వేరయినా - అపూర్వమైన ఐక్యత ఉంది. అటువంటి ఐక్యత లేనిది ప్రజల మధ్యనే. కేవలం భారత ప్రజలు మాత్రమే కాదు. పాకిస్తాన్ ప్రజలు కూడ అటువంటి ఐక్యతకు సిద్ధపడి, తమను మోసగిస్తున్న పాలక వర్గాలమీద తిరగబడే దాకా, నిజంగా ఇరుదేశాల ప్రజలలో ఉన్న శాంతి సుహృద్భావ ఆకాంక్షలు నెరవేరే మార్గం లేదు. □

అప్పు నిజం-అభివృద్ధి మిథ్య

- పొత్తూరి వెంకటేశ్వరరావు

అధికారికంగా పదవ పంచవర్ష ప్రణాళిక 2002లోనే మొదలైంది. కానీ ప్రణాళిక ముసాయిదా 2002 ఆఖరులో విడుదలైంది. ఐనా ప్రణాళిక అప్పుడే ఎలా మొదలైందనే ప్రశ్నకు ఆస్కారం లేదు. ఎందుకంటే అదంతే.

మన ఆంధ్రప్రదేశ్ అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించిన నేపథ్యంలో, యావద్దేశంలో కాకపోయినా దక్షిణాది రాష్ట్రాలలో కొత్త ప్రణాళిక ప్రారంభంలో మన స్థానం ఎక్కడో అంచనా వేసుకోవడం ఉపయోగకరంగా ఉంటుంది. మరీ ముఖ్యంగా కొత్త బడ్జెట్ కోసం సమాలోచనలు, చర్చలు జరుగుతున్న నేపథ్యంలో సామాన్య ప్రజలకు సైతం తెలియవలసిన కొన్ని సత్యాలు ఉన్నాయి.

వివిధ రాష్ట్రాల గణాంక సంస్థలు (బ్యూరో ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ తదితర సంస్థలు) సేకరించి ఇచ్చిన వివరాల సహాయంతో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ సమయంలో ఎకనామిక్ సర్వే ప్రకటిస్తుంటుంది. రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని అంచనా వేయడానికి ఈ వివరాలు ఉపయోగపడుతుంటాయి. నికర స్థూల రాష్ట్రాదాయం (నెట్ స్టేట్ డొమెస్టిక్ ప్రొడక్ట్) విలువను జనాభా సంఖ్యతో విభజించి తెల్చే తలసరి మొత్తాలను పరిశీలిస్తే దక్షిణాది రాష్ట్రాలలో మనం వెనుకబడి వున్న పరిస్థితి విదితమౌతుంది. తమిళనాడు దక్షిణాదిలో అందరికంటె ముందుంది.

(అంకెలు రూపాయలలో)

తమిళనాడు	19141	కర్ణాటక	16343
కేరళ	18262 –	ఆంధ్రప్రదేశ్	14715

అన్ని రాష్ట్రాల అంకెలు లభ్యమైన 1999-2000 సంవత్సరం పరిస్థితి ఇది.

సాధారణంగా ఒక దేశం లేదా రాష్ట్రం ఆర్థిక పరిస్థితిని తెలుసుకోవడానికి ఉపయోగపడే సూచీ సంఖ్య ఇది. సరికొత్త సమాచారం ప్రకారం చూస్తే కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు ఇంకా ముందుకుపోయాయి. 1993-94, 1998-99 సంవత్సరాల వేగాన్ని పోల్చిచూస్తే కర్ణాటక మిగతా దక్షిణాది రాష్ట్రాల కంటే ముందుంది. దాని పెరుగుదల రేటు (6.4) తరువాత స్థానం తమిళనాడుకు (6 మూడవ స్థానం కేరళ రాష్ట్రానికి (4.2) దక్కగా, మన రాష్ట్రం (3 ఈ నాలుగు రాష్ట్రాలలో చివర ఉంది. కేరళ, ఆంధ్రప్రదేశ్ జాతీ స్థాయి సగటు అంకె (4.8) కంటె దిగువన ఉన్నాయి. రాష్ట్ర ఉత్పత్తి స్థూల, నికర విలువను లెక్కగట్టేటప్పుడు వ్యవసాయోత్పత్తు పారిశ్రామిక ఉత్పత్తులు, సేవలు పరిగణనలోకి తీసుకోవడం పద్ధ

1993-94, 1999-2000 సంవత్సరాల మ దారిద్ర్యరేఖకు దిగువన వున్న వారి సంఖ్యను ఎ తగ్గించుకొనగలిగామని లెక్క వేస్తే అందులోనూ మనం వెనుక ఉన్నాము. ఆరు సంవత్సరాల వ్యవధిలో దరిద్రులలో దరిద్రులనద వారి సంఖ్యను సగానికి సగం తగ్గించుకున్న కీర్తి కేరళకు దక్కుతున్న కేరళలో వీరి సంఖ్య, దశాంశాలను వదిలివేసి చూస్తే 25 నుంచి శాతానికి తగ్గింది. తమిళనాడులో 35 నుంచి 21 శాతానికి. కర్ణాటక 33 నుంచి 20 శాతానికి తగ్గింది. ఇక మన ఆంధ్రప్రదేశ్‌లో నుంచి 15 శాతానికి తగ్గింది. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలతో పోలి మనకున్న "అతిదరిద్రుల" సంఖ్య తక్కువన్నది ఒకింత ఊర కలిగించే విషయమైనప్పటికీ, మిగతా మూడు రాష్ట్రాలంత వేగంగ ముఖ్యంగా కేరళ వలె సగానికి సగం తగ్గించుకొనలేకపోవడం ఆశాభంగ కలిగిస్తుంది.

వందల కోట్ల రూపాయలను మనం విద్యారంగం మీ ఖర్చు చేస్తున్నాము. కనుక విద్యలో మిగతా రాష్ట్రాల కం ముందున్నామా అంటే అదీలేదు. కేరళలో 2001 లెక్కల ప్రకార అక్షరాస్యుల సంఖ్య 91 శాతం! దేశం మొత్తంలోకి కేరళదే అగ్రస్థాన దక్షిణాది రాష్ట్రాలలో రెండవ స్థానం తమిళనాడుది. తమిళులల అక్షరాస్యులు నూటికి 73 మంది. తరువాత స్థానం 67 శాతం కర్ణాటక దక్కించుకున్నది. మన రాష్ట్రం నూటికి 61 మం అక్షరాస్యులతో దేశం మొత్తంలో 26వ స్థానంలో వుంది. మ పొరుగున ఉన్న, మనకంటె ఎక్కువ దారిద్ర్యాన్ని అనుభవిస్తున్న ఒరిస్సా రాష్ట్రం కూడా మనకంటె ఒకింత మెరుగు (63 శాతం).

ప్రజల ఆరోగ్యాన్ని గురించి తెలుసుకోవడానికి ఉపయోగపడే సూచీ సంఖ్యలలో, లేదా కొలమానాలలో ఒకటి పసిపిల్లల మరణాలు. జన్మించిన ప్రతి వెయ్యి మంది శిశువులలో ఆరు సంవత్సరాలలోపు వారు ఎందరు మరణిస్తున్నారని లెక్కలు సేకరిస్తారు. కేంద్ర హోమ్ మంత్రిత్వ శాఖలోని రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా కార్యాలయం సేకరించే ఈ గణాంకాలనే మన ప్రణాళికా సంఘం (ప్లానింగ్) కమిషన్ పరిగణనలోకి తీసుకొంటుంది. 2001 సంవత్సరం లెక్కల ప్రకారం - కేరళ మిగతా రాష్ట్రాలన్నింటిలోకీ మెరుగుగా ఉంది. ప్రతి వెయ్యిమందిలో 16 మంది పిల్లలు మాత్రమే అక్కడ మరణిస్తున్నారు. ప్రతి వెయ్యిమంది శిశువులలో - తమిళనాడులో 53 మంది, కర్ణాటకలో 58 మంది మరణిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 66 మంది దక్కకుండా పోతున్నారు. మన రాష్ట్రం గురించి ప్రత్యేకంగా చెప్పుకోవలసింది ఏమిటంటే 1981 లెక్కలతో పోలిస్తే మన పరిస్థితి - ఇరవై సంవత్సరాల కృషి తరువాత - మరింత దిగజారింది. 1981లో శిశు మరణాల సంఖ్య 55 మాత్రమే ఉండేది! ఒక విశేషం - అఖిల భారత సంఖ్య కంటె (71) మనం మెరుగు. పోనీ మనమేమైనా ఆరోగ్యం మీద తక్కువ ఖర్చు పెడుతున్నామా అని చూస్తే మిగతా దక్షిణాది రాష్ట్రాల కంటె మన ఖర్చే ఎక్కువ. రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చుచేసే ప్రతి పదివేల రూపాయలలో ఆరోగ్యం కోసం మనం పెట్టే ఖర్చు 845 రూపాయలు. తమిళనాడు (రూ.832), కర్ణాటక (రూ.602), కేరళ (రూ.547). దేశం మొత్తంలోకి ఆరోగ్య కార్యక్రమాల మీద ఎక్కువ శాతం ఖర్చు పెడుతున్న రాష్ట్రం మనదే!

అభివృద్ధిని ప్రత్యక్షంగా చూపించే మరొక గణాంకం మనం వేసుకున్న రహదారుల నిడివి, వెయ్యి చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో మనకున్న రోడ్ల పొడవు ఎంత అని చూస్తారు. ప్లానింగ్ కమిషన్ ప్రకటించిన తాజా సమాచారం ప్రకారం దేశం మొత్తంలోకి - దక్షిణాది అంతటిలోకి మాత్రమే కాదు - కేరళ రాష్ట్రం రోడ్ల అభివృద్ధిలో అగ్రస్థానంలో ఉంది. (ఇది తాజా సమాచారమైనా 1996-97కు సంబంధించినది. తరవాత సంవత్సరాలలో ఏ రాష్ట్రం ఎంత అభివృద్ధిని సాధించిందో వివరాలు తెలియదు.) కేరళలో ప్రతి వెయ్యి కిలోమీటర్ల విస్తీర్ణానికి 3749 కిలోమీటర్ల పొడవున రోడ్లు వున్నాయి. తమిళనాడులో 1588 కి.మీ., కర్ణాటకలో 750 కి.మీ.రోడ్లు ఉన్నాయి. మన ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి వెయ్యి చదరపు కిలోమీటర్ల విస్తీర్ణానికి 647 కి.మీ. రోడ్లు మాత్రమే ఉన్నాయి. యావద్భారత దేశాన్ని దృష్టిలో పెట్టుకుంటే ప్రతి వెయ్యి కి.మీ. విస్తీర్ణంలో 749 కి.మీ. రోడ్లు ఉన్నాయి. అంటే మొత్తం దేశం సగటుకంటె మన రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధి తక్కువ. రోడ్ల విషయంలో లాగే రైల్వేలైన్లను వెయ్యి కిలోమీటర్ల విస్తీర్ణంలో ఎన్ని కిలోమీటర్ల లైన్లు ఉన్నాయని చూస్తారు. వెయ్యి కి.మీ. విస్తీర్ణంలో తమిళనాడు 30.75 కి.మీ. రైలు మార్గంతో ముందుపుండగా, కేరళ 27.02 కి.మీ. పొడవు మార్గంతో తరువాత స్థానంలో వుంది. 18.72 కి.మీ. నిడివి రైలు మార్గంతో మన రాష్ట్రం మూడవ స్థానంగా ఉండగా ఇందులో మాత్రం కర్ణాటక (15.51) మనకంటె వెనుకబడి వుంది.

దక్షిణాదిన మిగతా రాష్ట్రాలతో పోలిస్తే ఇంత వెనుకబడి ఉన్న మన రాష్ట్రం మరి దేనిలోనైనా ముందున్నదా అని పరిశీలిస్తే ఒక్క విషయంలో మనం చాలా ముందున్నామని వెల్లడైంది. అది అప్పులు చేయడంలో!

"యాన్యువల్ ఫిస్కల్ ఫ్రేమ్‌వర్క్ 2003-04" పత్రంలో మన అప్పు యాభై వేల కోట్ల దరిదాపులకు చేరుతున్నదని ప్రభుత్వం ప్రకటించింది. అది అలా వుంచితే - విదేశీ సహాయం లభిస్తున్న ప్రాజెక్టుల పద్దులో ఏ రాష్ట్రానికి ఎంత అందుతున్నదో ప్లానింగ్ కమిషన్ తేల్చి చెప్పిన లెక్కల ప్రకారం తొమ్మిదవ ప్రణాళికా కాలంలో మన రాష్ట్రం తెచ్చుకున్న అప్పు 8381 కోట్ల రూపాయలు. దేశం మొత్తంలో మరి ఏ రాష్ట్రమూ ఇందులో కనీసం సగం మొత్తమైనా అప్పు చేయలేదు. అప్పు చేయడం మన గొప్ప అని చెప్పుకోదలస్తే ఇదే సంగతిని - "మరి ఏ రాష్ట్రానికీ అంత అప్పుపుట్టలేదు" అని చెప్పుకోవచ్చు!

దక్షిణాదిన ఇదే ఐదు సంవత్సరాల వ్యవధిలో కర్ణాటక 3309 కోట్ల రూపాయలు, తమిళనాడు 2580 కోట్ల రూపాయలు, కేరళ 295 కోట్ల రూపాయలు - విదేశీ సహాయక పథకాల కింద - అప్పు చేశాయి. తక్కువ అప్పుతో కేరళ ఎక్కువ అభివృద్ధిని ఎలా సాధించింది. ఎక్కువ అప్పులో మన అభివృద్ధి తక్కువఉండటం ఏమిటి? నిందను రాజకీయ నాయకుల మీద తోసివేయకుండా మన ఆర్థిక శాఖ ఘనాపాటీలు ఎలాంటి వ్యాఖ్యానాలు చేసి సమర్థిస్తారో?

అప్పుచేయకుండా అభివృద్ధి ఎలా సాధ్యమనే ఒక వాదన తరచూ వినిపిస్తుంటుంది. నిజమే. అప్పుచేయడం తప్పు అని ఎవరన్నారు? అప్పు చేయడం మంచిదా కాదా అన్నది వివాదమే కాదు. అలాగని, ఎడాపెడా, అయినదానికీ, కానిదానికీ అప్పులు చేయడం మంచిదా? అప్పుతెచ్చి పెట్టుబడి పెట్టినందువల్ల కొన్ని ప్రాజెక్టులు త్వరలో పూర్తయి. ప్రజలకు మేలు జరగవచ్చు. తద్వారా ప్రభుత్వానికీ ఆదాయం పెరగవచ్చు. అలా వచ్చే ఆదాయం నుంచే అప్పులను తీర్చివేయవచ్చు. ఆదాయం తెచ్చే స్థిరాస్తుల కోసం ఇలా చేసే ఖర్చులను పెట్టుబడి వ్యయం అన్నారు. నిజానికి ఈ పెట్టుబడి వ్యయం కోసం

(మిగతాది 28వ పేజీలో)

కార్పోరేట్ రంగ గుత్తాధిపత్యంలో ఇంటర్ విద్య

- చుక్కా రామయ్య

ఇటీవల 10వ తరగతి పరీక్షా ఫలితాల ఉత్తీర్ణతా శాతంలో చెప్పుకోదగిన మార్పు వచ్చింది. గత మూడు సంవత్సరాలుగా పరిశీలిస్తే క్రమక్రమంగా ఈ శాతం పెరుగుతూ వస్తుంది. 2003లో 75% ఫలితాలు వచ్చాయి. ఈ సారి ఎక్కువ శాతం రిజల్టు రావడంతో కొన్ని వర్గాలవారు ఈ ఫలితాలపై అనుమానాలను, అపోహలను వ్యక్తం చేస్తున్నారు. పైపైన చూస్తే ఆ వర్గాలవాదన నిజమేనేమోనన్న అభిప్రాయం కూడా కొందరికి కలుగుతుంది. కాని లోతుగా విశ్లేషిస్తే ఆ వర్గాల వాదన సత్యదూరమని చెప్పక తప్పదు.

సామాజిక రంగంలో క్రమక్రమంగా పెరుగుతున్న చైతన్యం వల్ల తల్లిదండ్రులు తమ పిల్లల చదువు సంధ్యల పట్ల ఇప్పుడు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. ఇపుడిప్పుడే పల్లెటూళ్ళలో కూడ బడుగు, బలహీన వర్గాలకు చెందిన పిల్లలకు చదువు అందుబాటులోకి వస్తుంది. ప్రభుత్వ యంత్రాంగం కూడా పూర్వంలాగా చదువును నిర్లక్ష్యం చేసే పరిస్థితులు ఈనాడు కనబడడం లేదు. ముఖ్యంగా ఈ సంవత్సరం 10వ తరగతిలో ఉత్తీర్ణతా శాతం పెరగడానికి పలు కారణాలు తోడ్పడ్డాయి. ప్రభుత్వం ముందే శ్రద్ధ వహించి విద్యార్థులకు సకాలంలో అవసరమైన మెటీరియల్ అందించింది. ఒకప్పుడు రెవిన్యూ వసూళ్ళు, సాధారణ పరిపాలనకే అంకితమైన జిల్లా కలెక్టర్లు గ్రామీణ ప్రాంతాల్లోని మారుమూల పల్లెల్లోని పాఠశాలలను సందర్శించి సిలబస్ పూర్తయిన కాలేజిని, వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నది లేనిది చదువుకు అవసరమైన మౌలిక సదుపాయాలున్నది లేనిది పర్యవేక్షించారు. జిల్లా విద్యాశాఖాధికారులు కూడా ఉపాధ్యాయులకు ఎప్పటికప్పుడు తగిన మార్గదర్శకత్వాన్ని సూచనల్ని అందచేస్తూ వచ్చారు. ఉపాధ్యాయ సంఘాలవారు కేవలం హక్కులకై పోరాటాలు కాకుండా అకడమిక్ విషయాలపై శిక్షణ తదితర కార్యక్రమాల్ని చేపట్టారు. కొన్ని స్వచ్ఛంద సంస్థలు 'చదువు' విషయమై విద్యార్థులకు అవసరమైన 'కౌన్సిలింగ్' మొదలగు అంశాలపై చర్చా కార్యక్రమాల్ని నిర్వహించారు. ముఖ్యంగా వివిధ దిన పత్రికలు - 'చదువు' విషయమై ప్రత్యేక కాలమ్స్‌ను నిర్వహించారు. పరీక్షల ఉత్తీర్ణతా శాతాన్ని పెంచడంలో ఉపాధ్యాయులు. తల్లిదండ్రులు, విద్యార్థులు, అధికారులు సమన్వయంతో శ్రమించి ఫలితాల మెరుగుదలకు కారకులయ్యారు. దీన్ని సానుకూల దృక్పథంతో చూడకుండా - ఈ సారి గ్రామ ప్రాంతాల నుండి ఎక్కువమంది 'పాస్' కావడం పట్ల - అనుమానాల్ని వ్యక్తం చేయడం దురదృష్టకరం. ప్రశ్నా పత్రా సెట్టింగ్‌లోను, మూల్యాంకనంలోను క్రమక్రమంగా శాస్త్రీయ దృక్ప కూడా పెరుగుతుంది. ఈ నేపథ్యంలో ప్రైవేటు విద్యా సంస్థల కార్పొరేటు సంస్థలు ఈ ఫలితాలపై పనిగట్టుకొని దుష్ప్రచారాని పూనుకోవడం దురదృష్టకరం. ఒకవైపు 10వ తరగతిలో ఉత్తీర్ణత శాత క్రమక్రమంగా మెరుగుపడుతుండగా ఇంటర్మీడియెట్ ఫలితాలు అ స్థాయిలో దిగజారుతున్నాయి. ముఖ్యంగా గత 10, 15 సంవత్సరాలుగ ఇంటర్ చదువును 'కార్పోరేటు సంస్థలకప్పగించి' చేతుల దులుపుకున్నాం. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోని మౌలి సదుపాయాల్ని గురించికాని, లెక్చరర్స్ నియామకం గురించి గా నిర్లక్ష్యం చేశాం. చివరకు కార్పోరేటు సంస్థలకు చెందిన 5. 6 కాలేజీల్ల మాత్రమే 'ఇంటర్ చదువు' సాగుతుందన్న అభిప్రాయాల్ని కల్పించా దీంతో 'తిలాపాపం తలాపిడికెడు' ధనార్జనే లక్ష్యంగా సాగుతున్న కార్పోరేటు సంస్థలు పద్ధతులకు, ప్రమాణాలకు తిలోదకాలిచ్చి ఇవాళ రాజకీయ వ్యవస్థనే శాసించే స్థితికి చేరుకున్నాయి. తమ తమ కళాశాలల్లో ర్యాంకులు సాధించిన విద్యార్థుల్ని కార్లపై, జీపులపై ఊరేగిస్తూ నగరంలో ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ఈ విష సంస్కృతికి వ్రేళ్ళు ఎందుకు బలంగా తన్నుకు పోతున్నాయో ఆలోచించాల్సిన తరుణం ఇది. పబ్లిక్ సెక్టార్, ప్రైవేటు సెక్టార్‌గా విద్యార్థిలోకం రెండు వర్గాలుగా విడిపోయి - సమాజంలో తీవ్ర వైషమ్యాలు ఏర్పడే పరిస్థితులు కనపడుతున్నాయి.

'ఎంసెట్' పేరుతో కార్పోరేటు సంస్థలు కోట్లాది రూపాయల వ్యాపారం చేశాయి. దాని పరిణామం ఇంజనీరింగ్ కాలేజీలకు పాకింది. హరిజన, గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు చెందిన గ్రామీణ పిల్లలు సంవత్సరానికి 22 వేల రూపాయల ఫీజు చెల్లించే పరిస్థితులున్నాయా? అని ప్రభుత్వం ఆలోచించాల్సి వుంది. ఇట్లా ఇంటర్మీడియెట్ చదువు/ ఇంజనీరింగ్ చదువు డబ్బున్నవాడికే అందుబాటులో ఉంటుందన్న వాస్తవం బలపడుతోంది. కార్పోరేటు సంస్థలు 'విద్యారంగం'పై తమ గుత్తాధిపత్యాన్ని విస్తరించుకోవడం కోసమై ఇప్పుడు ఉన్నత పాఠశాలల వైపు దృష్టిమళ్ళిస్తున్నారు. ఇప్పటికైనా విద్యారంగంలో కొనసాగుతున్న వివక్షలను గూర్చి, ప్రభుత్వం, మేధావులు సామాజిక కార్యకర్తలు పూనుకోనట్లయితే పరిణామాలు తీవ్రంగా ఉండే పరిస్థితులున్నాయి. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకుని ప్రయోజనం లేదు.

□

"ఈరోజు మనది కాకపోయినా రేపు మనదే"

- జ్వాలాముఖి

'పే కమీషన్ల' ఉద్యోగుల సమస్యల్ని పరిష్కరించాల్సింది పోయి, ఉద్యోగుల్ని ఎలా పెరికివేయాలో అని ఆలోచించే స్థాయికి దిగజారి ప్రభుత్వం ఒక 'కుట్ర కూటమి'గా మారింది. 'సంక్షేమ రాజ్యం' అనబడే పెద్ద ప్రజాస్వామ్యంలో అందునా ఉద్యోగ సంఘాల అభిప్రాయాల్ని ఏ సందర్భంలోనూ ఖాతరు చేయలేదు. ఉద్యోగుల ఉద్యమాల్ని కార్మిక సంఘాల పోరాటాల్ని ఏ విధంగా వెన్ను విరిచేయాలా అని పాతాళ హోమాలు చేశాయి. అలా చేసి వామపక్ష రాజకీయాల నడ్డి విరువ సాహసించాయి. ఇవన్నీ ఒక పథకం ప్రకారం అంతర్జాతీయంగాను విదేశీయంగాను సాగాయి. దోపిడీ శక్తులు కుట్రలు పన్నాయి.

బూర్జువా వర్గం అభివృద్ధి అనే ఒక మాయాజాలాన్ని కల్పించి అన్ని రంగాల్లోనూ ఆరవవేలును సృష్టించింది. అభివృద్ధి కొనసాగాలంటే దేశీయ వనర్లు సరిపోవని అందుకు తగిన పెట్టుబడులు లేవని ఒక కుతర్కాన్ని లేవదీసింది ప్రభుత్వం. నిజానికి ప్రభుత్వ పరమైన పెట్టుబడుల బాధ్యత నుండి తప్పించుకోవడానికి, జాతీయీకరణను శాశ్వతంగా సమాధి చేయడానికి పాలకవర్గం కుట్రలు పన్నింది. చాలాకాలంగా నూతన ఆర్థిక విధానం అనే మహమ్మారిని సామ్రాజ్యవాద దేశాలు సృష్టించి మిశ్రమ ఆర్థిక విధానాన్ని భారతదేశంలో పనికిరాకుండా చేశాయి.

హెచ్.యం.టి. గడియారాల్ని, యంత్రాల్ని, ప్రజలు తోడి బడుగు దేశాలు చాలా ఆదరించాయి. అలాగే బి.హెచ్.ఇ.యల్. యంత్రాలు దేశదేశాలకు ఉపయోగపడి లాభాలు గడించాయి. ఐ.డి.పి.ఎల్. సొంతకాళ్ళ మీద నిలబడడమే గాక విస్తరించి విశ్వాసం కలిగించింది. ఈ రంగాల్లో ప్రైవేటు యాజమాన్యాలను ప్రోత్సహించి పబ్లిక్ రంగాన్ని నాశనం చేసింది ప్రభుత్వం బుద్ధిపూర్వకంగా, పంచవర్ష ప్రణాళికలకే చెదలు పట్టించింది. పాలకవర్గం. అయినా రైల్వే రంగం పబ్లిక్ రంగంగా ఉద్యోగుల్ని, ప్రభుత్వాన్ని పోషించగలుగుతూ ఉంది. దాన్నీ ప్రైవేటుపరం చేయాలని మంతనాలు జరుగుతూనే ఉన్నాయి. లాభాలు గడించగలిగే స్థాయిలో ఉన్న ఆర్.టి.సి.కి చెదలు పట్టిస్తున్నారు.

యాభై ఏళ్ళుగా ఎన్నో మౌలిక సదుపాయాల్ని కష్టనష్టాలకోర్చి పబ్లిక్ రంగంలో సృష్టించిన వాటిని ప్రైవేట్ రంగం అభివృద్ధి పేరిట దళారి ప్రభుత్వాల సాయంతో కొట్టివేయగలిగింది టెలిఫోను రంగం అందుకు తాజా ఉదాహరణ. దేశమంతా విస్తరిస్తున్న రిలయన్సు సెల్‌ఫోన్లు టెలిఫోను రంగాన్ని కొల్లకొట్టడం వల్ల వచ్చిన వైపరీత్యమే ప్రైవేటు పెట్టుబడుల గుత్తాధిపత్యాల ముష్టి ఘాతాల్తో బి.ఎస్.ఎన్.ఎల్. కొట్టుమిట్టాడుతూ ఉంది. ఈ పరిణామాలన్నీ దేశభక్తిని గుత్త సొమ్ముగా ప్రచారం చేసుకునే అభివృద్ధి నిరోధక సంఘ పరివార్ పాదాక్రాంత ఆర్థిక విధానాల వల్లే జరుగుతున్నాయి.

దేశ రాజకీయాల్లోనే లోపం జరిగింది. వామపక్షాల, ట్రేడ్ యూనియన్ల నిర్హేతుక చీలికలు, ఆర్థిక పోరాటాలకు రాజకీయ లక్ష్యాల్ని నిర్దేశించి విస్తృతం కావడంలో విఫలం కావడం చరిత్ర చెబుతున్న కారణాలు చర్చనీయాంశాలు.

20వ శతాబ్దపు అరవయ్యవ దశకం ఎంత మహోద్రిక్తంగా ఊగిపోయిందో అంతే అనాలోచితంగా వాలిపోయింది సామ్రాజ్యవాదులు పుంజుకోగలిగారు. దళారీ ప్రభుత్వాల కార్మికరంగాన్ని నిర్ణయాత్మక శక్తి నుండి పడగొట్టేశాయి.

ప్రపంచీకరణ అనబడే రంగులవల సామాజిక చోదక శక్తుల్ని ఎక్కడికక్కడ ముక్కలుగా విరిచేసింది. అది దగ్గరి లాగబడుతున్నప్పుడు ఒక్కొక్క రకపు చేపల గుంపు వలలో రాలుతున్నప్పుడు చేపలు కొట్టుకొంటున్నప్పుడు కాని, రంగుల వల రంగు తెలిసిరాలేదు. అప్పటికే పరిస్థితులు చేయిదాటాయి ప్రభుత్వరంగ సంస్థలు అంతర్గతంగా ఖాయిలా పడేట్లు చేయబడ్డాయి బాగా సాగే ప్రభుత్వరంగ సంస్థలు క్రమంగా వనర్లు పెరుగ డీలాపడ్డాయి. ఇలా దెబ్బ తినడానికి గల కారణం కార్మిక వర్గానిదేన నేరం నెట్టివేయబడింది. ట్రేడ్ యూనియన్ చీలికలతో పాటు నిందన మోయలేక చతికిలబడింది. పుంజుకునే వ్యవధి లేకుండానే ప్రైవేటీకరణ దెబ్బకి నీల్గింది.

ఎక్కడైన కొనప్రాణంతో కొట్టుమిట్టాడే ట్రేడ్ యూనియ

పట్టు నుండి కార్మికుల్ని బయటకు లాగడానికి వి.ఆర్.ఎస్. (స్వచ్ఛంద పదవీ విరమణ) ఎరగా విసరబడింది. రంగుల వలలో విడిగా 'ఎరల గాలం' అంతర్గతంగా పనిచేసింది.

ఎప్పుడూ జీతభత్యాలకు పరిమితమయ్యే రాజకీయేతర కార్మిక వర్గం వి.ఆర్.ఎస్. గాలానికి చిక్కుకొని అకాలమృత్యువుకు బలైంది. నిర్హేతుకమైన వామపక్షాల చీలిక, ఆర్థిక పోరాటాల విముఖత, కార్మిక రంగాన్ని సజీవంగా ఉంచలేకపోయింది. మిలిటెంటు పోరాటంగా అభివృద్ధి చేయలేకపోయింది.

ఈలోగా దళారి (కేంద్ర-రాష్ట్ర) ప్రభుత్వాలు ప్రపంచీకరణ రంగుల వలలోకి ఊరూవాడలను లాగగలిగాయి. సరళీకరణను సామ్రాజ్యవాద దేశాలు, అప్పుల ద్వారా మభ్యపెట్టి లోబరుచుకోగలిగాయి. సరళీకరణ, ప్రపంచీకరణ, ప్రైవేటీకరణలు (ఎల్.పి.జి.) కార్మికవర్గాన్ని బలహీనం చేయడం కన్నా ఎక్కువగా విచ్ఛిన్నం చేయగలిగాయి. సంఘటితపడే శక్తి క్రమంగా సన్నబడింది. ఇప్పుడు సామ్రాజ్య వాదం అభివృద్ధి నిరోధకుల దళారీతనంలో దేశభక్తిగా మిగిలిపోయింది.

ఒకవైపు నల్లబట్టల కార్మికోద్యమం ఇలా సంక్షోభంలో పడితే మరో వైపు చాలా భద్రంగా ఉన్నామనుకునే వైట్‌కాలర్ ఉద్యోగుల ఉద్యమం క్రమంగా కాళ్ళ కింద నేలను కోల్పోయింది. బ్యాంకింగ్ రంగంలో వచ్చిన సంస్కరణలు, యంత్రీకరణ, ఉద్యోగుల్ని ఊపిరాడకుండా చేశాయి. క్రమంగా వైట్ కాలర్ ఉద్యోగులు అనగా మధ్యతరగతివారు దిక్కు తోచని పరిస్థితిలో అభద్రతకు బలయ్యారు.

ప్రపంచ రాజకీయాల్లో పెద్ద దుకాణంగా పేరు తెచ్చుకున్న అలీనోద్యమం (నామ్) అప్రాసంగికం అయింది. అన్ని విషయాల్లో అలాగే కామన్‌వెల్త్ దేశాలు (ఛోగమ్) బడుగు దేశాలను మభ్యపెట్టగలిగాయి. దక్షిణాసియా తూర్పు ప్రాంతీయ వేదిక (సార్క్) సవతి పోరాటాల నుండి బయట పడలేకపోయింది. 'నార్త్' (సంపన్న పెట్టుబడిదారీ) దేశాలు, 'సౌత్' (బడుగు) దేశాల్ని ప్రపంచీకరణలో బంధించి అర్థబానిసల్ని చేశాయి. వీటన్నిటి వెనుక 'నాటో కూటమి' లాంటి సైనిక భయాలున్నాయి. ఇవన్నీ కలిసి, అఫ్ఘనిస్తాన్, ఇరాక్ దేశాల్ని పట్టపగలే నిర్ధూమధామం చేస్తుంటే ఎవరూ ఏమీ చేయలేని ప్రపంచీకరణ మాయాజాలం. ఐక్యరాజ్యసమితి (యుఎన్ఒ) విన్నపాలు బేఖాతరు- భద్రతా సమితి (సెక్యూరిటీ కౌన్సిల్) హెచ్చరికలు బుట్టదాఖలు.

ప్రపంచీకరణ ఆవహించిన ప్రపంచంలో సామ్రాజ్యవాదుల మిలిట్రీ చర్యలు దురాక్రమణలో ఎవరినీ నోరెత్తకుండా చేశాయి. బడుగు దేశాల ప్రజాస్వామ్యాలు మౌన ప్రేక్షకస్థాయికి నెట్టబడ్డాయి. బుద్ధిమంతుల పెద్ద ప్రజాస్వామ్యం అనబడే భారత ప్రభుత్వం ఇరాక్‌పై అమెరికా దురాక్రమణను ఖండించలేకపోయింది. ఏకధృవ దుర్మార్గానికి ఎదురు లేకుండా పోయింది. బహుళజాతి సంస్థలు గ్రామీణ స్థాయి దాకా వెళ్ళి పేద ప్రజానీకాన్ని ముఖ్యంగా రైతాంగాన్ని వ్యవసాయరంగాన్ని నిత్యభ్రమకు (వాణిజ్యపంట) బలిచేశాయి. గ్రామీణ శ్రామికరంగం సంఘటితపడే అవసరం నుండి దూరం చేయబడింది.

ఇక మేధావి వర్గం, విద్యార్థి వర్గం, యువతరం 'సంఘటితశక్తి' నుండి బయటపడవేయడానికి, డాలర్ నిధులతో నడిచే స్వచ్ఛంద సంస్థలు (ఎన్జీవోస్) అన్ని రంగాల్లో ప్రవేశించి, కుల, మత, ప్రాంత, లింగ విభేదాల వేర్పాటు ఉద్యమాల్ని రెచ్చగొట్టేట్టు అహోరాత్రులు పనిచేస్తున్నాయి. వీటికి 'విస్తృత తరగతుల ఉద్యమం' (సబర్బన్ మూవ్‌మెంట్) అనే ముద్దు పేరు కూడా పెట్టబడింది. మేధావులు యూనివర్శిటీ ప్రొఫెసర్లు, హక్కుల పోరాటాల్లోంచి జారిపోయిన వారు ఈ స్వచ్ఛంద సంస్థల కౌగిట్లో పడిపోయి ఇంటిపోరులో మిగిలారు.

ఈనేపథ్యంలో అధైర్యపడాల్సిందేమీ లేదు. నిరాశకు లోను కావాల్సింది కూడా ఏమీలేదు. సామ్రాజ్యవాద దేశాల మధ్య లేచే వైరుధ్యాలు (డాలర్ యూరోడాలర్ పెనుగులాటలు) మార్కెట్ల కోసం విజృంభణలు, నయా వలసలు సామ్రాజ్యవాదుల్ని అనూహ్య పరిణామాలకు లోను చేస్తాయి. సైనిక కూటములు ఆర్థిక ప్రయోజనాల కోసం యుద్ధాల దాకా వెళ్తాయి. ఫ్రాన్సు, జర్మనీ దేశాలు, అమెరికా బ్రిటన్ల ఆటల్ని సాగనీయవు. ఇరాక్‌లోనే పెట్రో డాలర్ల పంపకాల విషయంలోను, పునర్నిర్మాణ లాభాల వేటలోనూ తగాదా పడతాయి. అమెరికా ప్రసవించిన టెర్రరిజం అమెరికాను నిద్రపట్టకుండా చేస్తుంది.

సామ్రాజ్యవాద దేశాలు, వాటి అధీన బడుగు దేశాల దళారి ప్రభుత్వాల మధ్య ఎన్ని ఒడంబడికలు జరిగినా ప్రజల మధ్య అశాంతి పెరుగుతుంది. ఫ్రాన్సులో నిరుద్యోగ సమస్య తలకొరివిలా రాజుకుంది. ఐరోపా అంతా అగ్నిగుండం అవుతుంది. నిరుద్యోగ సమస్యలు ఆ ప్రభావం ఆసియా ప్రజల మీద పడుతుంది. ప్రభుత్వాలు ప్రజల్ని అణగదొక్కలేవు. ప్రజలు క్రమంగా వాస్తవాలు సామ్రాజ్యవాదులు సృష్టించిన మీడియా ద్వారానే తెలుసుకుంటారు. ప్రజలు వర్గ రాజకీయాలు కూడా తెలుసుకుంటారు.

రాజకీయాలు తెలుసుకున్న ప్రజలు క్రమంగా సంఘటిత పడతారు. అనుభవాల నుండి గుణపాఠాలు నేర్చుకుంటారు. ఉద్యమాల స్వరూప స్వభావాలు మారుతాయి. వేడెక్కిన వాతావరణంలో పార్లమెంటరీ

ప్రజా స్వామ్యం పునర్నిర్వచనాన్ని కోరుతుంది. వర్గ పోరాటాలు తలెత్తి తీరుతాయి. ఈ సందర్భంలో వర్గేతరంగా ఆలోచించడం రాజకీయ నేరం. అది ప్రజాస్వామ్యానికి సమాధి.

ప్రజల మధ్య వైరుధ్యాల్ని సాంఘిక వైరుధ్యాలుగా చిత్రించి ఆర్థిక సంక్షోభాన్ని కనుమరుగు చేసే ఉపజాతుల ఉద్యమానికి పట్టు దొరికినా గమ్యం దొరకదు. కులం వాస్తవం కాని పరమ సత్యం కాదు. అలాగే మతం ఫ్యూడల్ అవశేషంగా రాజకీయ పాచికలా ముందుకు వచ్చినా అది నిర్ణాయకశక్తిగా మనజాలదు. ఆర్థిక సంక్షోభంలో పోలరైజేషన్ వర్గ విభజనను ఆర్థికంగా తప్పించడానికి, నవీన బూర్జువా వర్గం విఫల ప్రయత్నం చేస్తుంది. మత, కుల, ప్రాంత, భాషల వారీగా జనాన్ని విడగొట్టడానికి ప్రయత్నిస్తుంది. కాని ఆర్థిక సంక్షోభం అందర్నీ ఒకే ఆలోచనలోకి తెస్తుంది. నిరుద్యోగం యువతరాన్ని కుల, మతాలకే పరిమితమై ఉండడానికి ఇష్టపడదు. ప్రాంతం, రాజకీయ తిరుగుబాటు క్షేత్రం అవుతుంది.

అందువల్ల ఉద్యమాల నిర్వచనాలు మారుతాయి. ఉనికి పోరాటాల స్వరూప స్వభావాలు మారుతాయి. కొత్త వర్గ విభజనలు ముందుకు వస్తాయి. అలా పీడితులు, దు:ఖితులు, వంచితులు, దగా పడిన తమ్ములు ఆర్థికంగా వర్గపోరాటాల్లోకి వచ్చేట్లు చూడడమే తక్షణ రాజకీయ కర్తవ్యం. ముందు మేల్కొన్న వారు ఇంకా మేల్కొనని వారిని మేల్కొలిపే చైతన్య దీక్ష కలిగి ఉండాలి. ఇది చాలా జాగ్రత్తగా బాధ్యతతో విజ్ఞతగా జరగాలి. సాంఘిక స్పృహ, రాజకీయ చైతన్యం అభివృద్ధి చెందాలి. రాజకీయ చైతన్యం వివిధ తరగతుల ప్రజల్ని, ఏకం చేసేట్లు చూడాలి. ప్రజల్ని చీల్చేది ప్రజాద్రోహం. అరాచకం.

ఉద్యోగ సంఘాలు ఇక ఉద్యమ రూపాలుగా, దిన దిన ప్రవర్ధమానం కావాలి. ప్రతి ఆర్థిక సమస్యను ఆర్థికేతర సమస్యగా చూపడానికి, బూర్జువా వర్గం దళారి ప్రభుత్వాలు వారి మేధావులు విఫల ప్రయత్నం చేస్తారు. కరువు, అధిక జనాభా, వానలు పడకపోవడం, తాగు నీరు, సాగు నీరు, ప్రకృతి వైపరీత్యాలనడం, నిరుద్యోగ పరిష్కారం సాధ్యం కాదనడం ఇకపై చెల్లవు. ఆర్థిక సంక్షోభం రాజకీయ వర్గవైరుధ్యాల్ని బద్దలు కొడతాయి. ప్రజలు ఆలస్యంగా నైనా క్రమంగా మేలుకుంటారు. వారికి సరైన దీర్ఘకాలిక విముక్తి మార్గం చూపడంతో రాజకీయ నాయకత్వం ప్రాసంగికం కావాలి.

ఉద్యోగ సంఘాలవారు నిర్విరామంగా ప్రతి సమస్య మీద ఉద్యోగుల్ని చైతన్యవంతుల్ని చేయాలి. మత, కుల, ప్రాంత, భాష లింగ విపక్షలకు వ్యతిరేకంగా కరపత్రాలు, సమావేశాల ద్వారా అన్ని తరగతులవారిని సంఘటిత పరచాలి. మిలిటెంటు ఉద్యమాలకు ఉద్యోగుల్ని సైద్ధాంతికంగా తయారు చేయాలి. దళారి ప్రభుత్వాలు వారి తాబేదారులు స్వచ్ఛంద సంస్థలు ఉద్యోగుల్ని కుల, మత ప్రాంతాలవారీగా, విడగొట్టడానికి విశ్వ ప్రయత్నం చేస్తారు. ఆ విచ్ఛిన్నకుల్ని ఎండగట్టాలి. ప్రజల్ని సంఘటితం చేయడమే ప్రజల ప్రజాస్వామ్య పోరాటాల లక్ష్యం. ఆర్థిక సంక్షోభాల వల్లే సాంఘిక అసమానతలు ప్రబలుతాయి. అవే తప్పుడు ఆలోచనలు ఆవహించినప్పుడు తప్పుడు వర్గ విభజనలకు దారి తీస్తాయి.

ఇప్పుడు భారతీయ సమాజంలో పునర్విభజన జరుగుతు ఉంది. అంతర్జాతీయ దృష్టితో, దేశీయ వివేకంతో, సమస్యల్ని బేరీజు వేయాలి. నూతన ప్రజల ప్రజాస్వామ్యాన్ని ఆకాంక్షించాలి. భూమికోసం భుక్తి కోసం అంతిమంగా విముక్తికోసం పోరాడే పీడిత ప్రజానీకంతో సంఘీభావం చెందే రాజకీయ సంస్కారంగా మధ్యతరగతి ఉద్యోగుల చైతన్యవంతులు కావాలి. ఉద్యమాలే ఉనికిని కాపాడుతాయి. ఉనికి ఊపిరినిస్తుంది. ఊపిరే బతుకు నిర్వచనం చెబుతుంది. ఆలోచించండి ఆచరించండి. ఈరోజు మనది కాకపోయినా రేపు మనదే.

(ఉద్యోగక్రాంతి సౌజన్యంతో)

దేశంలోకి ఎంత ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం చెప్పిందో,

వాస్తవంగా ఎంత వచ్చిందో తెలియచేస్తూ లోక్‌సభలో ఇచ్చిన సమాచారం

	విదేశీ పెట్టుబడులకు అనుమతి	వచ్చిన వి.పెట్టుబడి	శాతం
91	534	351	66
92	3,888	675	17
93	8,859	1,787	20
93	14,187	3,289	23
95	32,072	6,820	21
96	36,147	10,389	29
97	54,891	16,425	30
98	30,814	13,340	43
99	28,367	16,868	59

ఆంధ్రప్రదేశ్‌లో ప్రపంచబ్యాంకు పెత్తనం

- డా॥ పి.వి.ఆర్.భాస్కరరావు

ప్రపంచ బ్యాంకు అమెరికాలో బ్రెటెన్‌వుడ్ అనే ప్రదేశంలో 1944లో కొన్ని సంపన్నదేశాల కూటమిగా ఆవిర్భవించింది. రెండవ ప్రపంచ సంగ్రామ కారణంగా నష్టపోయిన పాశ్చాత్య దేశాల ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడం కొరకే ప్రపంచ బ్యాంకు ఉద్భవించింది. ప్రపంచ సంగ్రామం కారణంగా ఈ దేశాలకు తృతీయ ప్రపంచ దేశాల్నుండి కారుచౌకగా దిగుమతి అయ్యే ముడిసరుకులు రాకపోవడమే కాకుండా, ఈ దేశాలలో ఉత్పత్తి అయిన సరుకులు అమ్ముడుపోకుండా మురిగిపోయాయి. ఈ కారణంగా ఈ దేశాల ఆర్థిక వ్యవస్థ బాగా దెబ్బతింది. ఆ పరిస్థితిలో ఈ దేశాలను ఆదుకుని, ఆర్థికంగా వాటి ప్రగతి సాధించడం కొరకే ప్రపంచ బ్యాంకు స్థాపించబడింది.

ఈ లక్ష్యం సాధించడానికి బడుగుదేశాలను ఆదుకోవాలని పైకి చెబుతూ, ఆదేశాలకు ప్రాజెక్టుల పేరిట ఋణ సహాయం చేయడం మొదలెట్టింది ప్రపంచ బ్యాంకు. ఈ బడుగు దేశాలు ఋణం తీర్చలేవని, కనీసం వడ్డీ కూడా తీర్చలేవని ప్రపంచ బ్యాంకుకు, ఆ బ్యాంకును ప్రారంభించిన మూల విరాట్టులకు తెలుసు. అందుకనే ఋణాల పేరిట అభివృద్ధి చెందుతున్న దేశాలను శాశ్వతంగా ఋణగ్రస్తులను చేస్తున్నది ప్రపంచ బ్యాంకు. అప్పు తీసుకుని వడ్డీ కూడా తీర్చలేనివాడు అప్పిచ్చిన వాడి చెప్పుచేతల్లో ఉండక తప్పదు. అందుకనే ప్రపంచ బ్యాంకు ఇచ్చే అప్పులతో పాటు ఎన్నో కఠినమైన షరతులు కూడా జతపర్చబడి వుంటాయి. ఈ షరతులన్నీ ఆ దేశాల సార్వభౌమత్వాన్ని కించపరచేవే. అప్పుల గుప్పెట్లో చిక్కుకున్న దేశాలు ఆ అప్పుల్ని తీర్చడానికి తిరిగి అప్పులు చేస్తూ ప్రపంచ బ్యాంకు అప్పులనే మాదకద్రవ్య వ్యసనానికి బానిసలయిపోయి దేశసార్వభౌమత్వాన్ని కూడా ముదుపు పెట్టడానికి వెనుదీయలేదు.

నిర్ణీతమైన ప్రాజెక్టుల కోసమే ఋణాలివ్వడం మొదలెట్టి అంతకంటే పైమెట్టుకెగిరి ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా ఓ సర్వస్వతంత్రదేశంలోని ఓ రాష్ట్రం యొక్క ఆర్థిక వ్యవస్థను పూర్తిగా మార్చేపథకం "ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పునర్నిర్మాణం" పేరిట ఆంధ్రప్రదేశ్‌లో ప్రపంచ బ్యాంకు చేపట్టింది. ఓ స్వతంత్ర దేశంలోని రాష్ట్రం యొక్క ఆర్థిక వ్యవస్థను మార్చే అధికారం, హక్కు, బాధ్యతలు ప్రజలచే ఎన్నుకొనబడిన ప్రజా ప్రతినిధులకే వుంటాయి. ప్రజా ప్రతినిధి సభ మట్టుకే ఇంత ముఖ్యమైన విషయంలో నిర్ణయం తీసుకోగలదు. రాష్ట్రం యొక్క ఆర్థిక విధానాలు, రాజకీయ విధానాలు, పరిపాలనా నిర్ణయాలు ఒకదానికొకటి ముడిపడి వున్నాయి. ఆర్థిక వ్యవస్థ ఎవరి గుప్పెట్లో వుంటుందో వారి గుప్పెట్లోనే రాజకీయ విధాన నిర్ణయాధికారం కూడా వుంటుంది. అందుకనే ఆర్థిక స్వాతంత్ర్యం కనుక పోతే రాజకీయ స్వాతంత్ర్యం కూడా నశించినట్లే. ప్రపంచ బ్యాంకుచే రూపొందించబడిన ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పునర్నిర్మాణ పథకం మూలంగా జరుగుతున్నదిదే. ఆంధ్రప్రదేశ్‌లో ప్రపంచ బ్యాంకు నిర్వహిస్తున్న ఈ ఆర్థిక రాజకీయ ఎత్తుగడ విజయవంత మయినట్లయితే దేశంలోని మిగతా రాష్ట్రాలలోను దేశం మొత్తం మీద ఈ ఎత్తుగడ సాగి విజయవంతమవుతుంది. ఈ దిశగా అప్పుడే సూచనలు కన్పిస్తున్నాయి. లక్షలాది మంది ఏ స్వాతంత్ర్యం కోసం, ఏ సార్వభౌమత్వం కోసం ప్రాణత్యాగం చేశారో ఆ స్వాతంత్ర్యాన్ని, ఆ సార్వభౌమత్వాన్ని ప్రపంచ బ్యాంకు ఇచ్చే డాలర్ల కోసం ముదుపు పెట్టడం ద్వారా మనం బానిస సంకెళ్ళను తిరిగి తగిలించుకుంటున్నామనడంలో సందేహం లేదు. ప్రజలచే ఎన్నుకోబడిన ప్రభుత్వాలే ఇటువంటి ద్రోహానికి పూనుకున్నప్పుడు, ఏం చేయాలో ప్రజలు ఆలోచించవలసిన సమయం ఆసన్నమయింది. ఈస్టిండియా కంపెనీ మొట్టమొదటిసారిగా 1610లో ఆంధ్రప్రదేశ్‌లో మచిలీపట్టణంలో అడుగుపెట్టింది. తర్వాత మన దేశానికే గతిపట్టిందో అందరికీ తెలిసిందే. అలాగే ప్రపంచ బ్యాంకు కూడా 1998లో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పునర్నిర్మాణ పథకం ద్వారా తన ఇనుపపాదం తెలుగు గడ్డ మీదే మోపింది. ఈస్టిండియా కంపెనీ ధర్మమా అంటూ మనం 200 సం॥లు పైగా బానిసత్వంలో మ్రగ్గిపోయాం. కాని ప్రపంచ బ్యాంకు ద్వారా మనం తగుల్చుకొంటున్న బానిస సంకెళ్ళు ఎన్నటికీ విడిపోకుండా శాశ్వతంగా మనల్ని బానిసత్వానికి లోనుచేయడం ఖాయం. 1996 అక్టోబరులోనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఢిల్లీలో ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడితో మంతనాలు జరిపారు. ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లో ప్రపంచ బ్యాంకు పెత్తనానికదే నాంది. ఆ తరువాత

16-10-1997న డాక్యుమెంట్ నెం.1590 "ఆంధ్రప్రదేశ్ అజెండా ఫర్ ఎకనామిక్ రిఫార్మ్స్" అన్న ఓ పత్రం ప్రపంచబ్యాంకు, ఆంధ్రప్రదేశ్ యొక్క ఆర్థిక వ్యవస్థలోను, పరిపాలనా రంగంలోను తీసుకురావల్సిన మార్పుల్ని సూచిస్తూ, ప్రచురించింది. కేంద్ర ప్రభుత్వ ప్రమేయం లేకుండా, ఎటువంటి వ్రాతపూర్వక ఆహ్వానం లేకుండా ప్రపంచబ్యాంకు అధికారులకు సచివాలయంలో సాదర పూర్వకంగా రాచమర్యాదలందజేసి, ఈ ప్రజాస్వామిక దేశంలో ఏ పౌరుడికీ లభించని పత్రాలన్ని ఆ అధికారులడిగిందే తడవుగా వారికి సవినయంగా సమర్పించడం జరిగింది. అసలీ స్వతంత్రదేశంలో ఓ భాగమయిన ఆంధ్రరాష్ట్రం యొక్క ఆర్థిక వ్యవస్థను మార్చే ఎజెండాను రూపొందించే హక్కు ప్రపంచ బ్యాంకుకెక్కడిదని ప్రశ్నించిన నాథుడొక్కడయినా లేకపోవడం శోచనీయం.

పైన పేర్కొనబడిన ప్రపంచ బ్యాంకు తయారు చేసిన ఎజెండాను సాదరంగా ఆహ్వానించడమే కాకుండా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడికి నేరుగా, అంటే భారత ప్రభుత్వ ప్రమేయం లేకుండాను, కేంద్రానికి తెలియపర్చకుండాను 14 మే 1998 నాడు D.O. letter No.1151/FS/FM/CMP/98 వ్రాస్తూ ప్రపంచ బ్యాంకు ఎజెండాలో సూచించబడిన పరిపాలనా విధాన మార్పులను, చాలా మట్టుకు తమ ప్రభుత్వం అప్పటికే అమలు పరచిందనీ, తదనుగుణంగా అవసరమయిన చర్యలన్నింటినీ తీసుకోనడం జరిగిందనీ సవినయంగా మనవి చేసుకొంటూ 545.50 మిలియన్ల అమెరికా డాలర్ల ఋణాన్ని అర్థించడం జరిగింది.

ఇక్కడ గమనించవలసిన విషయం ఏమిటంటే 1997లో ప్రపంచ బ్యాంకుచే రూపొందించబడిన విధాన మార్పులను, అంతకు ముందే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎలా తెలుసుకొని మార్చగలిగింది అన్న ప్రశ్న ఉత్పన్నమవుతుంది. అంటే ఆ ఎజెండా తయారవకముందే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి 1996లో ప్రపం చబ్యాంకు అధ్యక్షుడితో, విధాన మార్పులను గురించి, రాష్ట్ర ప్రజలకు కాని, ప్రజాప్రతినిధులకు కాని తెలియకుండా, అతిగోప్యంగా జరిపిన మంతనాల పర్యవసానమేనని తెలుతున్నది. ఇది ఎంత (అ) ప్రజాస్వామిక చర్యో అర్థం చేసుకోవడం కష్టతరమేమి కాదు.

భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన నిబంధన 293 ప్రకారం విదేశీ ఋణసేకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికే మాత్రం హక్కులేదు. అంతే కాకుండా విదేశీ ఋణాలు నిబంధన 246, షెడ్యూలు 7 ప్రకారం కేంద్రప్రభుత్వ పరిధికే చెందుతాయి. విదేశీ ఋణాలంటే వాటి కొరకు జరిగే లావాదేవీలు కూడా కేంద్ర ప్రభుత్వానికి, విదేశీ సంస్థకు మధ్య జరగాల్సిందే కాని, రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం ఏ మాత్రం ఉండకూడదు. ఈ దృష్ట్యా ప్రపంచ బ్యాంకుతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జరిపిన లావాదేవీలన్నీ కూడా రాజ్యాంగ విరుద్ధ చర్యలే. భారత రాజ్యాంగానికి కట్టుబడకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన ఈ రాజ్యాంగ విరుద్ధ చర్యకు స్పందిస్తూ 1998 లో "పీం" సంస్థ ఈ రాజ్యాంగవిరుద్ధ చర్యను సవాలు చేస్తూ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా ఆ పిటిషన్ ప్రస్తుతం సుప్రీంకోర్టులో వాదనకు రావల్సి వుంది.

14మే 1998 న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చేసిన అభ్యర్థన మన్నించి ఓ 15 రోజులు తిరక్కముందే, అతి త్వరితంగా ప్రపంచంలో ఎన్నడూ జరగనంత వేగంగా 28-5-1998న "Project Appraisal Document-A.P. Economic Restructuring Project" అన్నపేరుతో ఆంధ్రప్రదేశ్‌కు 502.50 మిలియన్ల అమెరికన్ డాలర్ల ఋణాన్ని మంజూరు చేసే పథకాన్ని, అందులోనే ఆంధ్రప్రదేశ్ మార్పులను షరతుల రూపంలో ఆదేశిస్తూ ప్రపంచ బ్యాంకు డాక్యుమెంటు నెం.1770ను విడుదల చేసింది. అంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చేసిన అభ్యర్థనను మన్నించి 15 రోజులలోనే ఎన్నో షరతులు జతపర్చబడిన మొత్తం 111 పేజీల డాక్యుమెంటును ఎన్నో వివరాలతో సహా ప్రపంచ బ్యాంకు విడుదల చేయగలిగిందంటే ఆ డాక్యుమెంటును అంతకు ముందే ఎన్నడో తయారు చేసి ముఖ్యమంత్రి అభ్యర్థన మేరకే తయారు చేసి విడుదల చేసినట్లు ప్రజల్లో భ్రమ కలిగించడానికి ప్రపంచ బ్యాంకు, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కలిసి ఆడిన నాటకమన్నమాట. పై డాక్యుమెంట్‌లో ప్రపంచ బ్యాంకు పెట్టిన "అన్ని షరతులకూ" ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించిందని ప్రపంచ బ్యాంకు ఆ పత్రం 31వ పేజీలో పేర్కొంటే, అసలు షరతులే లేవంటూ అసెంబ్లీలో ముఖ్యమంత్రి స్వయానా ఘంటాపథంగా వక్కాణించారు. ఆ తర్వాత అవి షతులు కావని, సూచనలు మట్టుకేనని మాట మార్చారు. కొంతకాలం అయిన తర్వాత 'అప్పిచ్చేవాడు షరతులు పెట్టడంలో తప్పేముంది' అని తేల్చిచెప్పారు. అసలు ప్రపంచ బ్యాంకు పేర్కొన్న "అన్ని షరతులు" ఏమిటో ఇంతరవకూ ముఖ్యమంత్రికి తప్ప ఎవ్వరికీ తెలియదు. ప్రపంచ బ్యాంకు నియమావళిలోని 51, 52 అంశాల ప్రకారం ఆ బ్యాంకు జరిపే లావాదేవీలు రహస్యంగానే వుంటాయి. అంటే ఈ ప్రజాస్వామిక ప్రభుత్వం, ప్రజలకు తెలియజేయకూడదని రహస్యాలను ప్రపంచ బ్యాంకు ఆదేశాలకు తలొగ్గి, ఓ చిదంబర రహస్యంగా వుంచుతున్నదన్నమాట. ఈ దేశ రాజ్యాంగ ప్రజాస్వామ్య వ్యవస్థకే ఇదొక సవాలని చెప్పవచ్చును. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వివిధ రంగాల్లో ఎటువంటి సంస్కరణలు తీసుకురావల్సిందీ. ఎటువంటి పరిపాలనా నిర్ణయాలు తీసుకోవలసినవీ ఇత్యాదులు - ప్రభుత్వ పరిపాలనకు సంబంధించిన ప్రతీ అంశమూ

ప్రపంచ బ్యాంకుచే ఆదేశించబడినదే. ఈ ఆదేశాలకు పూర్తిగా నూటికి నూరు శాతం ఒగ్గి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గత 5 సం॥లుగా రాష్ట్రాన్ని ప్రజాభిప్రాయంతో కాని, ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలతో కాని ఏ మాత్రం ప్రమేయం లేకుండా పరిపాలిస్తున్నది. ఇంత పూర్తిగా పరిపాలనా స్వాతంత్ర్యాన్ని, నిర్ణయాధికారాన్ని ప్రపంచ బ్యాంకుకు తాకట్టు పెట్టిన ఘనత ప్రపంచంలో మొట్ట మొదటి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌కే దక్కుతుంది.

పైన పేర్కొనబడిన డాక్యుమెంటు 12వ పేజీలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ మార్పులలో అన్నిటికంటే అతి ముఖ్యమైనవి విద్యుత్ రంగంలో తీసుకురావలసినవేనని ప్రపంచ బ్యాంకు తేల్చిచెప్పగా, అదే వేదవాక్కును అక్షరాలా వల్లె వేస్తూ ఈ మధ్యనే రాష్ట్ర ముఖ్యమంత్రి తన రాజకీయ భవితవ్యమంతా విద్యుత్ రంగంలో తీసుకురావలసిన మార్పుల మీదే ఆధారపడి వుందని చెప్పడంతో ఆంధ్రప్రదేశ్‌లో పెత్తనం చెలాయిస్తున్నది ప్రపంచ బ్యాంకేనని నమ్మడంలో ఆశ్చర్యపడనఖ్ఖర్లేదు.

అదే డాక్యుమెంటు 31వ పేజీలో ముఖ్యమైన ఋణ షరతులు (Main loan conditions) పేరిట ప్రపంచ బ్యాంకు పెట్టిన అన్ని షరతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒప్పుకొన్నది అని ఖచ్చితంగా పేర్కొనబడినది. ఇటువంటి లావాదేవీలు కాని, ఇటువంటి ఒప్పందాలు కాని పూర్తిగా భారత రాజ్యాంగ విరుద్ధం. ఎందుకంటే ప్రపంచ బ్యాంకు నుంచి అప్పుతీసుకొనేది భారత ప్రభుత్వం. కేంద్రం అలా తీసుకొన్న అప్పును రాష్ట్రానికి అప్పుగా ఇస్తుంది. షరతులేమైనా వున్నా, వాటికి ఒప్పుదల ఉన్నా అది కేంద్రానికి ప్రపంచ బ్యాంకుకు మధ్య జరగవలసిన లావాదేవీయే కాని ప్రపంచ బ్యాంకు నేరుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మీద షరతులు విధించడానికి వీలులేదు. రాష్ట్రానికి ప్రపంచ బ్యాంకుకు మధ్య ఒప్పుదం ప్రమేయమే వుండడానికి వీలులేదు. అదే 31వ పేజీలో ప్రపంచబ్యాంకుతో జరిపిన చర్చలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు పేర్కొనబడ్డాయి. వీటిలో కొన్ని మచ్చుతునకలు.

1. 1997-98 నుంచి రాష్ట్ర ద్రవ్యలోటును 0.5% శాతానికి తగ్గించాలి
2. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలను ప్రతీ సంవత్సరం 1.9% తగ్గించాలి
3. ప్రాథమిక విద్యలో ప్రపంచ బ్యాంకు నిర్దేశించిన మార్పులు తీసుకురావాలి. ఈ మధ్య విపరీత ప్రచారంతో జరిగిన చదువుల పండగ వెనుక ప్రపంచ బ్యాంకు ఆదేశం వుండడం గమనించదగినది. పైన పేర్కొనబడిన డాక్యుమెంటు అనుబంధం 1 పేజీ 2 నుండి 5లో 'ప్రాజెక్ట్ డిజైన్ సమ్మ[రీ' పేరుతో ప్రాథమిక విద్యారంగాన్ని గురించి విశదీకరిస్తూ [...] నుంచి 9 సం॥ల వయస్సున్న పిల్లల్ని 6 లక్షల మంది[ని] స్కూల్లో చేర్పించాలని ఆదేశం. ఈ ఆదేశానికి అనుగుణంగా [...] యుద్ధ ప్రాతిపదిక మీద మంత్రులు అధికారుల[ు] మూకుమ్మడిగా బలవంతంగా పిల్లల్ని స్కూళ్లలో చదువు[ల] పండగ పేరుతో చేర్పిస్తున్నారు. ఒకవేళ ఈ పిల్లలందరు [...] పండుగ తర్వాత కూడా చదువు సాగించినా వారు ప్రాథమి[క] విద్యతేటే సరిపెట్టుకోవాలి. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థి[క] సంస్కరణల ఎజెండా పత్రంలో సంబరాల సంస్కరణల పథక[ం] పేజీలో సమూల సంస్కరణల పథకం పేరులో ప్రాథమి[క] విద్య అంశాన్ని ప్రస్తావిస్తూ సెకండరీ ఎడ్యుకేషన్ తరువా[త] నుంచి ఫీజులు కనీసం 30%కు పెంచాలని సూచించబడింది. అంటే పై చదువులు డబ్బున్న వారికేనన్నమాట. ఈ ప్రపం[చ] బ్యాంకు విధానం ప్రకారం బీదవారు విద్యలో కూడా అణగారి[న] వర్గంగానే వుండాలి.
4. పారాటీచర్లను ప్రపంచ బ్యాంకు ఆదేశాలకనుగుణంగా నియమించాలి.,
5. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు క్రొత్త భవనాలు కట్టా[లి] గిరిజనులుండే ప్రదేశాలలో వున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రా[ల] సేవలలో స్వచ్ఛంద సంస్థలకు కూడా స్థానం కల్పించాలి.
6. పబ్లిక్ ఎంటర్ ప్రైజ్ సంస్కరణ అంశం పేరుతో మొదటి దశ[లో] ప్రభుత్వ రంగంలో వున్న 12 కంపెనీలు ప్రైవేటీకరణ చేయడ[ం] కాని, మూసివేయడం గాని జరగాలి. ఈ మొదటి ద[శ] డిశంబరు 31, 2001 సంవత్సరాని కల్లా పూర్తి కావాలి.
7. కనీసం జూన్ 30, 20 సం॥రానికల్లా సంస్కరణలను ప్రపం[చ] బ్యాంకుకు తృప్తి కలిగించే విధంగా చేపట్టి, వివరాలతో స[...] బ్యాంకుకు ఓ రిపోర్టును పంపించాలి.

పైన పేర్కొనబడిన డాక్యుమెంటు అనుబంధం 11 పేజీల[ో] "ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ రిస్ట్రక్చరింగ్ ప్రాజెక్ట్ పోలిసీ మాట్రిక్స్" అ[ని] చెప్పబడిన పట్టికలో ప్రభుత్వ పరిపాలనకు సంబంధించిన అన్ని రంగాలలోను ప్రపంచ బ్యాంకు ఆ దేశాలు, అవి ఎంతవరక[ు] ప్రభుత్వం అచరించింది బ్యాంకు యొక్క అభిప్రాయాలు చాల[ా] విశదంగా తెలుపబడ్డాయి. ఈ పట్టిక చదివిన ఎవరికయిన[ా] ఆంధ్రరాష్ట్రంలో పెత్తనం చెలాయిస్తున్నది ప్రపంచ బ్యాంకేనని రూ[ఢి] అవుతుంది.

(మిగతాది వచ్చే సంచికలో)

వ్యవసాయరంగంలో ద్రవ్య పెట్టుబడి రుణ విధాన అంశాలు-ఓ పరిశీలన

(మే 1-15 సంచిక తరువాయి)

- బి.ఎర్రంరాజు

వ్యవసాయరంగంలో రుణసౌకర్యం కీలక పాత్ర వహిస్తుంది. ఉత్పత్తి ఖర్చులు పెరిగిన కొద్దీ, ఈ సౌకర్యం అవసరం మరింత ఎక్కువవుతుంటుంది. దేశంలో మొత్తం ఉత్పత్తిలో 64 శాతం పండించే ప్రాంతాలకు 94 శాతం రుణ సౌకర్యం అందుతూంది. ఇది బ్యాంకులకు శోభస్కరమైన విషయమేమీ కాదు. ఇంత రుణం ఇవ్వటంలో బ్యాంకులు సహజంగా తీసుకోవాల్సిన రిస్కూ తీసుకోలేదు. సమర్ధవంతమైన చొరవను మానేజిమెంటూ చేపట్టలేదు. ఇందువల్ల వారి లాభాలు తక్కువగా ఉంటూ వచ్చాయి. వ్యవసాయనికిచ్చే రుణం గురించి బ్యాంకుల వైఖరి మారాలి.

సరళీకరణ, ద్రవ్యరంగం సంస్కరణలు ప్రవేశపెట్టిన తర్వాత వడ్డీ రేట్ల తగ్గింపు కారణంగా, వ్యవసాయ రంగంలోనే క్రాస్-సబ్సిడైజేషన్‌కు అవకాశం ఏర్పడింది. మనలాంటి సువిశాల దేశంలో, వివిధ ప్రాంతాల్లో విభిన్న సహజ వనరులున్నచోట, సబ్సిడీలు ఇవ్వటం ఆర్థికాభివృద్ధికి ఆటంకమా? ఉత్పత్తి దారులకిస్తున్న సబ్సిడీ, కొత్తగా పారిశ్రామికీకరణ చేసిన దేశాల్లో ఇస్తున్న సబ్సిడీ కన్నా ఎక్కువేమీ కాదు. ఒరిస్సా, తూర్పుఉత్తరప్రదేశ్, బీహార్, అస్సాం, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో నీటిపారుదల అవకాశాలు పుష్కలంగా వున్నాయి. సాగులోకి తీసుకునివస్తే బంగారు పంటలూ పండుతాయి. ఆహారమిగుళ్లూ ఏర్పడతాయి. ఈ రాష్ట్రాల్లో నమ్మదగిన భూమి రికార్డులు, సాంకేతిక పరిజ్ఞానం విస్తరణ, విస్తరణాధికార వ్యవస్థ, నిజంగా సహకార పద్ధతిలో సహకార బ్యాంకులు ప్రభుత్వ ప్రమేయం లేకుండా పనిచేయ నివ్వటం జరగాలి. ఇక్కడ ఓ విషయం గుర్తుంచుకోవాలి. సస్య విప్లవం ప్రయోజనం వెనకపట్టుపడుతూంది. భవిష్యత్తులో వ్యవసాయాభివృద్ధి వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలి. ముఖ్యంగా మధ్య భారతం, ఈశాన్య రాష్ట్రాల్లో ఈ పని జరగాలి. బ్యాంకింగు వ్యవస్థలో కొన్ని మార్పులు తీసుకొనివస్తే రుణం సబ్సిడీలు కొంతమేరకు వ్యవసాయభివృద్ధికి తోడ్పడతాయి. 1994 లెక్కల ప్రకారం స్వల్పకాలిక రుణం మొత్తంలో 66 శాతం రుణం అయిదు ఎకరాలకు తక్కువ వున్న వారికే అందుతుంది. (1981లో 56 శాతం) అయితే, వీళ్లలో ప్రతీ ఒక్కరూ చిన్న రైతుకానవసరం లేదు. వీరికి వడ్డీలో సబ్సిడీ, ఇతర మినహాయింపులు ఇస్తుండడంతో, చిన్నరైతులు కానివారు కూడా చేరి వుండవచ్చుననే సాకు చూపించి, మొత్తం సబ్సిడీనే రద్దు చేయటం సమంజసమా? నిజంగా చిన్నరైతులను గుర్తించటం ద్వారా, రుణాన్ని 40 నుంచి 25 శాతానికి తగ్గించటం ద్వారా ఈ సమస్యకు పరిష్కారాన్ని సాధించవచ్చు.

జిల్లా రుణ ప్రణాళికల స్థానే సర్వీస్ ఏరియా ప్రణాళికలు సరిగ్గా పనిచేయటం లేదు. బ్యాంకు ఉద్యోగులు సంవత్సరానికొకసారి గ్రామాలకు వెళ్లి, ఆ ప్రాంతాలలోని పరిణామాల గురించిన సమాచారాన్ని సేకరించి తదనుగుణంగా ప్రణాళికలను రూపొందించటం కూడా జరగలేదు. గ్రామీణ రుణ పథకం సరిగా పనిచేయడానికి ఇలాంటి సమాచార సేకరణ, గ్రామాల పర్యటనల అవసరం ఎంతో వుంది.

1999-2000 నాటికి మార్కెటింగ్, గోదాములు, రవాణాకు కావాల్సిన స్వల్ప, దీర్ఘకాల రుణాలు రు.9981 కోట్లు (84-85 ధర ప్రకారం) అవసరమవుతాయని ఖుస్రో కమిటీ అంచనా వేసింది. ప్రస్తుత ధరల ప్రకారమైతే ఇది రు. 26,754 కోట్లు కావాల్సి వుంటుంది. కాని 96-97లో విడుదల చేసిన రుణం రు.950 కోట్లు దాటలేదు. ముఖ్యంగా మార్కెటింగ్ అవసరాలు బహుముఖంగా వుంటాయి. కొనేవారిని గుర్తించి సరుకు బదలాయించటం, ఉత్పత్తినొక చోటకు చేర్చి నిల్వ చేయటం, ప్యాకేజింగ్, ప్రాసెసింగ్, వినిమయ దారులకు అదే ఉత్పత్తిలో వివిధ రకాలను చూపించటం, మార్కెటింగ్‌కు అవసరమైన నిధులను కూర్చడం, ప్రకటనలు, బ్రాండ్ నిర్ణయాలు-ఇన్ని పనులు మార్కెటింగ్‌లో ఇమిడి వున్నాయి. కొన్ని బ్యాంకులు రైతుల స్వల్పకాల వర్కింగ్ కాపిటల్ అవసరాల కోసం ఇచ్చింది కేవలం రు.14 నుంచి 20 కోట్లు మాత్రమే. మార్కెటింగ్‌లో అనేక సమస్యలున్నాయి. ధరలు హెచ్చటం, తగ్గటం, కొన్ని పంటలు, అధికకాలం గోదాముల్లో నిల్వకు అనుకూలించక పోవడం, గోదాముల్లో

జరిగే నష్టం, రవాణా జరిగే ఖర్చు, తడిగా వున్న పంటకు తక్కువ ధర పలకటం, గోదాముల్లో నిల్వ చేస్తే ఆ ఉత్పత్తి బరువు తగ్గినా, హెచ్చు ధర రావటం లాంటివి ఈ సమస్యలు. పొగాకు, పత్తి, మిర్చిలాంటివి పరిమిత కాలం మించితే రంగు మారిపోతుంది. ధర తగ్గుతుంది. వీటన్నిటినీ బ్యాంకర్లు గమనంలో వుంచుకోవాలి. రైతు తిరిగి చెల్లించటం అనేది వీటన్నిటి మీద ఆధారపడివుంటుంది. మార్కెటింగ్ గురించి 14 చట్టాలున్నాయి. ఇన్ని రకాల చట్టాలను అమలు పరచటంలో అప్పిచ్చే ప్రక్రియకు రుణాలివ్వటంలో బ్యాంకర్లు కొన్ని ఇబ్బందుల నెదుర్కొంటున్నారు. నా బార్డ్ ఈ విషయంలో బాంకర్ల సహాయానికి రావాల్సి వుంటుంది.

వ్యవసాయానికి రుణం ఇవ్వటంలో, ఆ వ్యవస్థను బల పరచటంలో చేయదలచుకొన్న కొన్ని సూచనలు:

- ప్రాధాన్యతా రంగాలకు బ్యాంకులు ఇచ్చే రుణాల్లో వ్యవసాయానికి 18 శాతం కావాలనే నిబంధనకు ఆధారమేమిటో తెలియదు. స్థూల జాతీయాదాయంలో వ్యవసాయం 25 శాతం కాబట్టి, వ్యవసాయానికి రుణం శాతం పెరగాలి.
- ఎంత మొత్తం రుణం బ్యాంకులిచ్చాయి అనే దానికన్నా ఎంత మంది రైతులకు రుణం ఇచ్చాం అనేది గీటురాయిగా వుండాలి.
- మొత్తం పంట భూమిలో చిన్న, సన్నకారు రైతుల కమతాల మొత్తం మూడోవంతుకు పెరిగింది. మొత్తం ఉత్పత్తిలో సగం ఈ చిన్న, సన్నకారు రైతులనుంచే వస్తుంది. కాగా ఆర్థిక సంస్కరణల ఫలితాలు వీరికే అందాలి. వీరికి రుణాలిస్తే, అంతే సంగతులని అనుకోవడానికి వీలు లేదు. మిగతా రంగాలలో పోల్చి చూస్తే చిన్న, సన్నకారు రైతులే ఎక్కువ శాతం రుణాలను తిరిగి చెల్లించేస్తున్నారు.
- కౌలుదార్లకు పట్టాలుండవు కాబట్టి, వారికి రుణాలు లభించటం లేదు. వీరు రైతాంగంలో 60 శాతం వున్నారు. వ్యవస్థాగత రుణ సహాయ సంస్థలో వీరి రుణావసరాలను తీర్చాలి.
- భూమి రికార్డులు సక్రమంగా లేకపోతే రుణం పుట్టదు. కాబట్టి ఈ రికార్డులను సరిచెయ్యాలి.
- ప్రస్తుతం చాలా ఏజన్సీలు, సంస్థలు రుణ సహాయాన్ని అందిస్తున్నాయి. కాగా వీటి సమన్వయం చాలా అవసరం.
- రుణం ఇవ్వడమంటే దానితో పాటు రిస్కు కూడా వుంటుంది. బ్యాంకర్లు ఈ విషయంలో కొంచెం వెనుకాడుతున్నారు.
- వ్యవసాయం, పరిశ్రమల మధ్య సంబంధాలు పెరగాలి.
- రిజర్వుబ్యాంకు తన పనిని సూపర్విజన్‌కు మాత్రమే పరిమితం చేసుకుని, మిగతా పనులను నా బార్డుకు బదలాయించాలి.
- రైతుల, వ్యవసాయ సమస్యలకు పరిష్కార వేదికగా నాబార్డ్ రూపొందాలి.
- వ్యవసాయదారులకు ఉన్న ఆస్తి అల్లా భూమి ఒక్కటే. దానిని మాత్రమే కుదువపెట్టగలుగుతారు. అ భూమిని సెక్యూరిటిగా తీసుకొరాదని. ఇటీవల ఆమోదించిన సెక్యూరిటైజన్ చట్టం 2002 అనటం సమజంసం కాదు. ఈ చట్టం అవకాశం తీసుకుని, బ్యాంకర్లు ఇంకా బిగిసి పోతారు. ఇది సరికాదు. చట్టాన్ని మార్చాలి.
- గ్రామీణ పరపతి విధానాన్ని మొత్తంగా సమీక్షించాలి. సరళీకరణ అనంతరం రైతు రుణావసరాలు పెరిగాయి. వ్యవసాయంలో రుణం కీలక పాత్ర వహిస్తుంది. కాగా వచ్చే దశాబ్దంలో వ్యవసాయ విధానంలో పరపతి విధానం అంతర్భాగంగా వుండాలి.
- ఈ సంస్కరణల అనంతరం ప్రభుత్వం బాధ్యత తరగలేదు, పెరిగింది. ప్రభుత్వ పెట్టుబడులు వ్యవసాయ రంగంలో పెరగాలి. వ్యవసాయ పరిశోధనకు కేటాయింపులు పెంచాలి. బయోటెక్నాలజీవైపు దృష్టి సారించాలి. వ్యవసాయాధారిత పరిశ్రమల్లో వెంచర్ కాపిటల్ విధానం ప్రవేశ పెట్టడం అవసరం. మార్కెట్ కొరకు అనంతరం ఆ విభాగంలో శిక్షణ, అవగాహన పెరగాలి. □

(సమాప్తం)

(19వ పేజీ తరువాయి)

అప్పు చేయడం కూడా మంచిది కాదని నిపుణుల అభిప్రాయం. వారూవీరి దాకా కూడా ఎందుకు నిన్నమొన్నటివరకు మన గవర్నరుగా ఉండి ఇప్పుడు కేంద్రానికి వెళ్ళిన రంగరాజన్ ఒక సందర్భంలో

"మనం అప్పుచేసి ఏర్పరచుకొన్న ఆస్తుల మీద వచ్చే ఆదాయం, ఆస్తులకోసం చేసే అప్పుల మీద వడ్డీలు కట్టడానికి కూడా చాలదనీ, అందువల్ల, భవిష్యత్తులో వడ్డీల భారం రెవెన్యూ ఖాతాలో లోటుకింద మారుతుందనీ" హెచ్చరించాడు. మన ఆర్థిక శాఖ తాళం చేతులను గుప్పిటలో పెట్టుకున్న అధికార గణానికి ఈ హెచ్చరిక ఎందుకు చెవికెక్కలేదో తెలియదు. వీరే కాదు. సర్వజ్ఞులం అనుకునేవారెవరూ సకాలంలో హిత వాక్యాలు వినరు. ఇది లోకంలో జరుగుతున్నదే.

ఇంతకూ మన రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక శాఖవారూ, ప్రణాళికా శాఖవారూ కలిసి నిర్వహిస్తున్న కర్మకాండ వల్ల నిరూపణమౌతున్న దేమిటంటే - మనం చేసిన, ఇంకా చేస్తున్న అప్పు నిజం, అభివృద్ధి మిథ్య. □

రైతులపై వరాల గాలం!

- ప్రొఫెసర్ కె.ఆర్.చౌదరి

హైటెక్ కలల అలలపైన తేలియాడే చంద్రుడు హఠాత్తుగా మేల్కొన్నట్టుంది. హోటల్ మ్యానేజ్‌మెంట్, ఇంటీరియర్ డికరేషన్ (గృహాలంకరణ), ఫ్యాషన్ టెక్నాలజీ (విలువైన వివిధ రకాల దుస్తుల తయారీకి సంబంధించిన సాంకేతికం), పర్యాటక రంగం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (సమాచార సాంకేతిక విజ్ఞానం) మొదలైన అంశాలతో కూడిన ఆకాశంలో విహరించే బాబు, పట్టు కోల్పోయి దబుక్కున నేలమీద పడ్డట్లుంది.

గత ఎనిమిదేళ్ళుగా ప్రపంచ బ్యాంక్ ఒత్తిడులతో, దయాదాక్షిణ్యాలతో అమలు చేస్తున్న సంస్కరణలు సమాజంలో అగ్ర భాగాన వున్న ఏదో 15-20 శాతం మంది ధనార్జనకు, ఆస్తుల్ని పెంచుకోవడానికే దోహదపడ్డాయి. ఇవి ప్రజల నిరుద్యోగ నిర్మూలనకు, పేదరికం తగ్గడానికి ఉపయోగపడలేదు. జనాభాలో అత్యధిక భాగం ప్రజలు ఆర్థిక ఇబ్బందులకు, బాధలకు కష్టనష్టాలకూ గురయ్యారు. ఇక సంస్కరణలు స్తోత్రం ప్రజలమీద పనిచేయదనుకున్నాడేమో. ప్రజలూ, రైతులూ, సంక్షేమం అంటూ పలవరిస్తున్నాడు. ఇది నిజంగానే వచ్చిన మార్పా? లేదా ఆయన మాయా జాలమా? సంస్కరణలతో పాటు ప్రజా సంక్షేమం కూడా అవసరమని ప్రస్తుతం నొక్కి చెబుతున్నాడు.

ప్రజా సంక్షేమానికి కోటి వరాలు చంద్రబాబు ప్రకటించాడు. గతంలో ప్రకటించిన అనేక వరాల్ని, వాగ్దానాల్నీ ఆచరణలో పెట్టలేదు. అందువల్ల, కోటి వరాల మాటలకు విశ్వసనీయత లేదు. రాష్ట్ర ఆర్థిక మంత్రి కూడా ప్రపంచ బ్యాంక్ కన్నా, ప్రజలే ముఖ్యమని ఇటీవలే సెలవిచ్చారు. ప్రజలు వీరికి ఇప్పుడే జ్ఞాపకమొచ్చారా? ప్రపంచ బ్యాంక్ ఊబినుండి, ఆర్థిక సంస్కరణల విషవలయం నుండి రాష్ట్ర ప్రభుత్వం బయటపడగలదా? ప్రజలూ, రైతులూ, సంక్షేమాలూ, కోటి వరాలూ, వరాల జల్లులూ - ఇవన్నీ ప్రజానీకాన్ని మభ్యపెట్టడానికి, కరువు నుండి ప్రజలను రక్షించ లేని వైఫల్యం నుండి రాబోయే ఎన్నికల్ని దృష్టిలో వుంచుకుని ఓట్లకు గాలం వేయడానికి చేస్తున్న గారడీ అనీ, నాటకమనీ చంద్రబాబు తత్వం తెలిసిన వారందరూ అనుకుంటున్నారు.

చంద్రబాబు రైతాంగంపై వరాల జల్లు కురిపించాడని వార్తా పత్రికలు, రేడియో, టెలివిజన్‌లు ఘోషించాయి. వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తామన్నాడు. గత ఎనిమిదేళ్ళుగా వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేశారు. నిర్వీర్యం చేశారు. రైతాంగాన్ని దివాళా తీయించారు. వారు ఆత్మహత్యలకు, ఆకలి చావులకు, వలసలకు గురి అయ్యారు. వారు అత్యంత దుర్భర స్థితిని అనుభవిస్తున్నారు. దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇంతటి దుర్మార్గానికి కారణమైన ప్రభుత్వం ఈనాడు వరాల జల్లు కురిపిస్తున్నదంటే నమ్మేదెలా? పోనీ, ప్రకటించిన వరాల జల్లు నిజంగానే వరాల జల్లా? ఎంత మాత్రమూ కాదని ఈ కింది విశ్లేషణ స్పష్టం చేస్తుంది.

ప్రకటించిన వరాలు ఏమాత్రం రైతాంగ అభివృద్ధికి తోడ్పడవు. ఈ వరాలు చచ్చేవాడి నోట్లో నీళ్ళు పోసినట్లుంది. లేదా ఏడ్చే పిల్లవాడికి చాక్‌లెట్లు ఇచ్చినట్లుంది. వరాల జల్లులని పిలువబడే వాటిలో కొన్నిటిని ఈ దిగువన చర్చించాం.

1. రైతు సంఘాల ఏర్పాటు

స్వయం సహాయక బృందాల తరహాలో రైతుల సంఘాల్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు. ప్రతి గ్రామంలో ప్రతీ పది, పదిహేను మంది చిన్నకారు రైతులు కలిసి రైతు సంఘంగా ఏర్పడాలి. ప్రతి ఒక్క సభ్యుడు ముందు రూ.20 లు చెల్లించి సభ్యునిగా నమోదు చేసుకోవాలి. అలాగే ప్రతి నెలా రూ.50 చొప్పున ఎనిమిది నెలలు పొదుపు చేసుకోవాలి. అప్పుడు ప్రభుత్వ సహకారం ప్రతి సంఘానికి రూ.15000 నుంచి రూ.25000 వరకు అందించటానికి అవకాశం ఏర్పడుతుంది. సంఘం ఏర్పడుతూనే ప్రభుత్వం ప్రతి సంఘానికి గ్రాంటుగా రూ.2500 ఇస్తుంది. రైతుసంఘాల ఏర్పాటు హర్షనీయం. అయితే, ప్రభుత్వం ఇస్తానన్న అప్పు మొత్తం రైతుకు ఏ మూలకూ చాలదు. పైగా, కరువుల్లో చిక్కుకుని, గిట్టుబాటు కాని వ్యవసాయంతో నష్టాల పాలై, అప్పుల ఊబిలో నిండా కూరుకుపోయిన పరిస్థితుల్లో కేవలం పొదుపును ప్రోత్సహించే రైతు సంఘాల వల్ల మేలు కొద్దిగానే జరుగుతుంది.

ఈ రైతు సంఘాల్ని ఉత్పత్తి దారుల సంఘాలుగా ఏర్పరచాలి. కార్యక్రమాల్ని విస్తృత పరచాలి. మహారాష్ట్రలో ఉత్పత్తి దారుల సంఘాలు చక్కగా సమర్థంగా పనిచేస్తున్నాయి. ఆ పద్ధతిలోనే మన రాష్ట్రంలో కూడా ఉత్పత్తిదారుల సంఘాల్ని ఏర్పాటు చేస్తే,చాల

ఉపయోగకరంగా ఉంటుంది. రైతుల సమస్యల్ని సమర్థవంతంగా పరిష్కరించుకోవడానికి అవసరమైన సామూహిక చర్యల్ని, కార్యక్రమాల్ని అమలు చేయడానికి ఉత్పత్తి దారుల సంఘాలు విశేషంగా కృషి చేయాలి. స్వయం సహాయం ద్వారా రైతుల్లో, నిగూఢమైన శక్తి, సామర్థ్యాల్ని బయటికి తీసుకుని రావొచ్చు. ఒక్కరి కోసం అందరూ, అందరి కోసం ఒక్కరూ అనే సూత్రాన్ని అమలు చేయాలి. రైతులకు సంఘాల ద్వారా అవసరమైన ఉత్పాదకాల్ని టోకుగా కొంటే అవి చవుకగా దొరుకుతాయి. అంతేకాకుండా కల్తీ, నాశిరకం కాని, నాణ్యమైన ఉత్పాదకాల్ని పొందవచ్చు. మధ్య దళారుల దోపిడీని కొంతమేరకు అరికట్టవచ్చు. వ్యవసాయోత్పత్తుల్ని గ్రామస్థాయిలో రైతుల సంఘాలే ప్రాసెసింగ్ సౌకర్యాలు కల్పించుకుంటే, ఉత్పత్తులకు అదనపు విలువ వస్తుంది. రైతు సంఘాల ద్వారా వ్యవసాయోత్పత్తుల్ని అమ్ముకుంటే, న్యాయమైన ధర వస్తుంది. రైతులు ఆ విధంగా లాభం పొందవచ్చు. ఇంతటి మహత్తరమైన, ఉపయోగకరమైన పాత్ర వహించే రైతు సంఘాల్ని ప్రభుత్వం ఏర్పాటు చేయగలదా? ప్రభుత్వానికి నిజమైన శ్రద్ధ, చిత్తశుద్ధి, ఆశయం ఈ విషయంలో ఉందా?

2. రుణాల విషయం

గిట్టుబాటు కాని వ్యవసాయంతో రైతులు విలవిలలాడుతున్నారు. అప్పుల సుడిగుండంలో అల్లాడుతున్నారు. వ్యవసాయం కొనసాగించడమే రైతుకు కష్టమవుతున్నది. ఇలాంటి కష్టసమయంలో రైతును ఆదుకోవాల్సిన అవసరమెంతయినా వుంది. రైతుల్ని రుణాల నుండి విముక్తి చేయాల్సిన అవసరముంది. ఈనేపథ్యంలో చంద్రబాబు రూ.94 కోట్లు వడ్డీని మాఫీ చేయిస్తానన్నాడు. ఇది అపరాధపు వడ్డీ, చక్ర వడ్డీ కూడాను. చక్ర వడ్డీ వేయడమే అన్యాయం, అక్రమం. అలాంటి వడ్డీని మాఫీ చేయిస్తానని చెప్పటం గొప్పగా చెప్పుకునేంత గొప్పవిషయమేమీ కాదు. అంతేకాదు. వడ్డీని మాఫీ చేయమని కేంద్రాన్ని కోరుతాడట. మరి రాష్ట్ర ప్రభుత్వం మాఫీ చేయదుకదా! అలాగే పంట రుణాలపై 20 శాతం వడ్డీని కేంద్రపు ప్రభుత్వం మాఫీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం పంట రుణాలపై వడ్డీని వంద శాతం మాఫీ చేయమని కోరుతారట. కేంద్రం దీనికి సమ్మతిస్తుందా! అంతేకాదు, దీర్ఘకాలిక రుణాలపై వడ్డీ దాదాపు రూ. 250 కోట్లు. దీన్ని కూడా మాఫీ చేయమని కేంద్రాన్ని కోరుతారు. అంటే రుణాల వడ్డీ మాఫీ విషయంలో రాష్ట్రానికి ఏమీభాగం లేదా? పైగా, ఆర్థిక సంస్థల నుండి రుణాలు పొందే రైతులు మొత్తం రైతాంగంలో 20 శాతం మాత్రమే. మిగతా రైతుల విషయమేమిటి? అంతేకాదు, రైతాంగానికవసరమైన రుణాల్లో కేవలం 20 శాతం మాత్రమే ఆర్థి సంస్థలు అప్పుగా ఇస్తున్నాయి. మిగతా 80 శాతం అప్పులమాటేమిటి? ప్రభుత్వ రంగ సంస్థలు, సహకార సంస్థల రుణాలే కాకుండా ప్రైవేట్ వర్గాలూ, వడ్డీ వ్యాపారస్థులూ ఇచ్చిన రుణాలు 80 శాతం పైగ ఉన్నాయి. అందువల్ల, ప్రైవేట్ వర్గాల అప్పులనుండి కూడా రైతులకు వెసులుబాటు కలిగించాలి. అలాంటి ప్రయత్నం మహానాడు ప్రకనటల్లొ కాని, ప్రభుత్వ నిర్ణయంలో కాని కనబడడం లేదు.

3. వ్యవసాయ బీమా పథకం

250 కోట్ల రూపాయలతో బీమా పథకం అమలు చేస్తుంటే ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం 2001 నుండి అమలు చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం 1999 నుండే అమలు చేస్తోంది. ఇందులో కొత్తదేమీ లేదు. భీమా మొత్తంలో రాష్ట్ర వాటా వందకోట్ల రూపాయలు. కేంద్రం వాటా వంద కోట్ల రూపాయలు. బీమా సంస్థల వాటా 50 కోట్ల రూపాయలు. రాష్ట్ర వాటా కనీసం వెయ్యి కోట్ల రూపాయలకు పెంచాలి. గత సంవత్సరపు పంటనష్టం కనీసం రూ.5,000 కోట్లు ప్రస్తుతం ప్రకటించిన అవసరం ఏమూలకూ చాలదు. పైగా గత కొన్ని సంవత్సరాల బీమా బకాయిలు ఇంకనూ చెల్లించనేలేదు. ఇచ్చిన వరము చాలనూ చాలదు. అది నెరవేరుతుందనే ఆశాలేదు.

4. నాలుగు లక్షల మందికి వ్యక్తిగత భీమా

మార్కెట్ యార్డులకు సరుకుల్ని తీసుకొస్తున్న రైతులకు ప్రమాదం జరిగితే, చనిపోతే బీమా చెల్లిస్తామన్నారు. అసలు, మొత్తం రైతుల సంఖ్యలో ఎంత శాతం మంది సరుకుల్ని మార్కెట్ యార్డులకు తెస్తారు? కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో మార్కెట్ యార్డులకు సరుకుని తెచ్చేస్థితి అతి తక్కువగా వుంది. తెలంగాణాలో కొంత నయం. మార్కెట్ యార్డులకు తెచ్చే రైతులు మొత్తం రైతుల సంఖ్యలో నాలుగు శాతం కూడా వుండరు. అందులో ప్రమాదానికి గురయ్యే వారి సంఖ్య అత్యల్పం. దీనికి సంబంధించి లెక్కల వివరాలు లేవు. వీరి కోసం వ్యక్తిగత బీమా పథకం అవసరమా? అది ఎంతమందికి ఉపయోగ పడవచ్చు? ఇది రైతాంగాన్ని మభ్యపెట్టే ప్రయత్నం తప్ప మరొక్కటి కాదు.

5. రబీ ధాన్యానికి అదనపు మద్దతు ధర

ఖరీఫ్‌లో ధాన్యానికి క్వింటాలుకు రూ.20/- చొప్పున చెల్లించామనీ, రబీలో కూడా అదే విధంగా చెల్లించమని కేంద్రాన్ని కోరుతామన్నారు. ఖరీఫ్‌లో ధాన్యసేకరణ లెక్కలు నమ్మతగ్గవిగా లేవు. దీన్నుంచి రైతుకు కలిగిన ప్రయోజనం నామమాత్రం. పైగా, రైతులు పండించేది ధాన్య మొక్కటే కాదు. ఇతర పంటల మాటేమిటి? వాటికి అదనపు మద్దతు ధర అవసరం లేదా? కేంద్రం అదనంగా క్వింటాలుకు

(మిగతాది 35వ పేజీలో)

భాధ్యతను విస్మరించిన రిజర్వుబ్యాంక్

- ప్రొఫెసర్ కె.ఆర్.చౌదరి

సహకార బ్యాంకులు ఒక్కొక్కటే చేతులెత్తేస్తున్నాయి. వేలమంది డిపాజిటర్ల గోడు దయనీయంగా వుంది. ఎడమచేత్తో, కుడిచేత్తో లైసెన్సులిచ్చేసిన రిజర్వుబ్యాంకు, వాటి పనిని పర్యవేక్షించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం (సహకార సంఘాల రిజిస్ట్రార్ ద్వారా) ఈ పరిస్థితికి బాధ్యత వహించాల్సి వుంది. ఇటీవల రిజర్వుబ్యాంకు విడుదలచేసిన కరెన్సీ అండ్ ఫైనాన్స్ 01-02 నివేదిక సహకార బ్యాంకుల పనితీరుమీద చేసిన వ్యాఖ్యలు చూస్తే, రిజర్వుబ్యాంకు ఎలా నిద్రపోతూ వచ్చిందో స్పష్టమవుతుంది.

బ్యాంకులు ఎలా పనిచేస్తున్నాయో తెలుసుకోవడానికి కొన్ని సూచికలుంటాయి. షేర్‌కాపిటల్-ఆస్తుల రేషియో, స్వంతనిధులు-ఆస్తుల రేషియో బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం ప్రకారం పనిచేస్తుందా (కాపిటలైజేషన్ నార్మ్) అనే విషయాలను పరిశీలిస్తారు. ఆ రేషియోలను 1998-2002 మధ్యకాలంలో ఎలా వున్నాయో చూడగా సహకార బ్యాంకుల కాపిటలైజేషన్‌లో "చాలకొద్దిగా గమనించదగినంత అభివృద్ధిమాత్రం" కనపడిందని రిజర్వు బ్యాంకు నివేదిక తేల్చి చెప్పింది. "సహకార బ్యాంకుల ఆస్తుల గుణాత్మకతలో కూడా ఇటువంటి గమనించదగిన మార్పు కనిపించలేదు." అన్ని రకాల సహకార బ్యాంకుల్లో మొండిబాకీలు "గణనీయంగా" పెరిగాయి. అర్బన్ సహకార బ్యాంకుల్లో మాత్రం 2001 నుండి మొండిబాకీలు ఎక్కువగా పెరిగాయి". ఈ బ్యాంకుల్లో మొండిబాకీలు ఎలా పెరిగాయో, ఈ కింది పట్టిక తెలియచేస్తుంది.

మార్చి ఆఖరుకు	(కోట్ల రూ)				
	1998	1999	2000	2001	2002
అర్బన్ సహకార బ్యాంకులు	2839	3306	4535	9245	11472
రాష్ట్ర సహకార బ్యాంకులు	2443	- 2748	2758	3889	లభ్యం కాలేదు
జిల్లాకేంద్ర సహకారబ్యాంకులు	5551	6573	7543	9371	లభ్యం కాలేదు
ఇచ్చిన మొత్తం రుణంలో మొండిబాకీల శాతం					
అర్బన్ సహకార బ్యాంకులు	13.2	11.7	12.2	16.1	21.9
రాష్ట్ర సహకార బ్యాంకులు	12.5	12.6	10.7	13.0	లభ్యం కాలేదు
జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు	17.8	17.8	17.2	17.9	లభ్యం కాలేదు

97-98 నుంచి 01-02 మధ్యకాలంలో అర్బన్ సరకార బ్యాంకుల లాభాలు 0.5 శాతం నుంచి - 0.6 శాతానికి పడిపోయాయి. ఈ వివరాలను ఇస్తూ రిజర్వుబ్యాంకు ఇలా వ్యాఖ్యానించింది. "ఈ విశ్లేషణ తెలియచేసేదేమంటే సంస్కరణలు ప్రవేశపెట్టినప్పటి నుంచి సహకార బ్యాంకుల సుస్థిరత విషయంలో గాని, సమర్ధతలోగాని పెద్ద మార్పు ఏమీ కనుపించలేదు. ముఖ్యంగా అర్బన్ సహకార బ్యాంకుల విషయంలో ఇది మరింత స్పష్టంగా కనిపిస్తుంది. ఈ పరిస్థితుల్లో మార్పు రాకపోతే, ఈ బ్యాంకుల ద్రవ్య ఆరోగ్యం ఆందోళన కలిగిస్తూనే వుంటుంది."

"జాతీయ బ్యాంకులు వాటి లాభదాయకతను కొనసాగించగలిగినా, అర్బన్ సహకార బ్యాంకులు ఒక గ్రూపుగా చూస్తే, నష్టాల్లోవున్నాయి. ముఖ్యంగా కొన్ని పెద్ద సహకార బ్యాంకులు నష్టం చవిచూడటం గమనార్హం."

1996-97 నుంచి 1998-99 మధ్యకాలంలో జాతీయ బ్యాంకులు కన్నా ఎక్కువగా వడ్డీ ఇవ్వటం వల్ల అర్బన్ సహకార బ్యాంకుల సేవింగ్స్ డిపాజిట్లు, కరెంట్ ఎక్కౌంట్ డిపాజిట్లు గణనీయంగా పెరిగాయి. ఇన్సూరెన్సు రక్షణ కూడా అందుకు తోడ్పడింది. కాని ఇది మరొక ఇబ్బందికర పరిస్థితికి దారితీసే అవకాశం వుంది. ఎక్కువ వడ్డీలిస్తున్నారు కాబట్టి, ఈ డిపాజిట్ల మొత్తాన్ని బ్యాంకులు ఇతరులకు రుణంగా ఇచ్చేటపుడు రిస్క్ పెరుగుతుంది అని రిజర్వు బ్యాంకు హెచ్చరించింది.

రిజర్వుబ్యాంకు నివేదికలో పైభాగాలు చదివినపుడు 1997-98 నుంచి అర్బన్ బ్యాంకుల పనితీరు అనుమానాస్పదంగా తయారైందని, కాని రిజర్వు బ్యాంకు పట్టించుకోకుండా వుండిపోయిందని, దాని ఫలితమే బ్యాంకులు కంట్రోలు తప్పి ప్రవర్తించాయని స్పష్టమవుతుంది. బ్యాంకుల్లో జరుగుతూ వచ్చిన స్కాములన్నీ సంస్కరణలు ప్రవేశపెట్టిన తర్వాతనే జరిగాయనేది తెలుస్తూనే వుంది. ఇది రిజర్వుబ్యాంకు స్వయంగా చెప్పిన విషయం.

చంద్రబాబుగారూ,

సంస్కరణలు కొనసాగించాలని అంటున్నారు. ఇలాంటి అనుభవం తర్వాత కూడా ఆమాటే అంటున్నారా?



కరువును రాజకీయం చేసింది ముఖ్యమంత్రి కాదూ?

మాట మాటకు ప్రతిపక్షాలు ప్రతిదానిని రాజకీయం చేస్తున్నారని నిందారోపణ చేసే ముఖ్యమంత్రే స్వయంగా శాసనసభ సమావేశాల మొదటి రోజు కరువుపై చర్చను రాజకీయం చేసి, సభ విలువైన కాలాన్ని వృథా చేయడం మొదటి తప్పు. శాసనసభ నిబంధనావళికి విరుద్ధంగా సభలో లేని సోనియాపై విమర్శలు కురిపించడం ఆయన చేసిన రెండవ తప్పు. కరువులాంటి అతి తీవ్ర సమస్యపై చర్చను ప్రారంభించిన ప్రతిపక్ష నాయకుని ఉపన్యాసానికి ప్రారంభంలోనే అడ్డుతగలడం, మళ్లీ మళ్లీ జోక్యం చేసుకోవడం సభా నాయకుడిగా హుందాగా ప్రవర్తించాల్సిన ముఖ్యమంత్రి గొంతు పెంచి పెద్దగా మాట్లాడుతూ కరువు పరిస్థితికి సంబంధంలేని వ్యాఖ్యలు చేయడం మూడో తప్పు. శాసనసభా సమావేశాలంటే తిట్లు, కేకలు, అరుపులు (చేయి చేయి కలపడం దాకా కేకలు రాలేదనుకోండి), వాకౌట్లు, నిందారోపణలు తప్ప ఇంకేమీ వుండదని ప్రజల్లో ఏర్పడిన అభిప్రాయానికి ఈసారి ముఖ్యమంత్రే తన ప్రవర్తన ద్వారా వత్తాసు పలకడం దురదృష్టకరం. ప్రజల దృష్టిలో సభా గౌరవం మరోసారి మంటకలిసింది. శాసనసభలో ప్రవర్తన గురించి ప్రతిసారి సభ్యుల దృష్టికి తీసుకు వచ్చే శాసనసభ వ్యవహారాల మంత్రి ఇంత గొడవ జరుగుతున్నా మిన్నకుండిపోవడం, అందులోనూ ఇదివరకు స్పీకర్‌గా బోలెడంత అనుభవం సంపాదించిన మంత్రి ఒక్కసారైనా జోక్యం చేసుకొని సభా చర్చను సక్రమ మార్గంలోకి తీసుకురావడానికి ప్రయత్నించకపోవడం దురదృష్టకరం.

ముఖ్యమంత్రి దృష్టిలో సోనియా ఆంధ్ర గురించి ప్రస్తావించకపోవడం పెద్ద నేరమైపోయింది. అంటే ఆమె ప్రస్తావించడం, ప్రస్తావించకపోవడానికి అంత ప్రాముఖ్యతను ఇవ్వడంలో ఆమెకు అంత గొప్పతనాన్ని ముఖ్యమంత్రి ఆపాదించటం విడ్డూరం. అక్కడికీ ఆమె ఆంధ్ర గురించి మాట్లాడివుంటే, రాష్ట్రానికి ఏదో వచ్చి పడుతుందన్నట్లు మాట్లాడడం, ఆమెకు ముఖ్యమంత్రి అంతటి ఉన్నత స్థాయిని, స్థానాన్ని ఇవ్వడం విశేషం. తన పార్టీ అంటకాగుతున్న బిజెపి నాయకులు, మంత్రులు ఎవరైనా ఆంధ్ర గురించి మాట్లాడారా? ఎంతసేపూ ముఖ్యమంత్రి ఒకటికి రెండుసార్లు ఢిల్లీ వెళ్లి (అలా వెళ్లడం మంచిదే) రాష్ట్రంలో కరువు గురించి మాట్లాడి వచ్చారే గాని, అద్వానీ హైదరాబాద్ వచ్చినపుడు ఆయన ప్రస్తావించడమే తప్ప, బిజెపి నాయకులు ఢిల్లీ వెళ్లి మాట్లాడనందు ముఖ్యమంత్రి తప్పుపట్టలేదు. అలాంటిది సోనియా మీ విరుచుకుపడటమెందుకు? కరువు సమస్యపై చర్చలో సోని గురించి ప్రస్తావించడం ఆమె మీద విమర్శనాస్త్రాలు సంధించ రాజకీయం కాదా?

ముఖ్యమంత్రి ఇలా దారి తప్పటం ఏమిటి? ప్రశ్నించుకోవాల్సిన పనిలేదు. ఎందుచేతనంటే ఆయన దారి త చానాళ్లయింది. ఇప్పుడు పట్టది ఎన్నికల దారిలో. ఇంట్లో పోరు, వీధు పోరు ఎక్కువైపోయింది. తెలుగుదేశం పీఠం కదిలిపోవ ప్రారంభమైంది. ప్రభుత్వ వ్యతిరేకత కాంగ్రెస్‌కు అనుకూల మారుతున్నట్లు అనిపిస్తోంది. అందుకోసమే కాంగ్రెస్‌మీద, సోని మీద ఈ దాడి. పాలకపార్టీ ప్రతిపక్షంలో వున్న పార్టీల విమర్శించడంలో తప్పులేదు. కాని ఇలాగా? అందులోనూ శాసనస వేదిక నుంచా?

ఈ సంవాదంలో మధ్య నలిగిపోయింది కరువు వా పడ్డ లక్షలాది ప్రజలు. కరువు సమస్య మరుగున పడిపోయి, స్థానంలో రాజకీయం చోటు చేసుకొందంటే, దానికి ముఖ్యమ ప్రాథమిక బాధ్యత వహించాలి. చర్చ పక్కదార్లు పడితే స నాయకునిగా జోక్యం చేసుకొని సరైన మార్గాన పెట్టాల్సింది పో తానే పక్కదారి పట్టించడం తన బాధ్యతను విస్మరించడ అవుతుంది. పోనీ కరువు చర్చపై జవాబిచ్చినప్పుడైనా సంయమ పాటించి, రాజకీయ యుద్ధం మాని, కరువు మీద యుద్ధానికి పార్టీల వారి సహకారంతో ఒక ప్రణాళికను ప్రకటించడా ప్రయత్నించారా అంటే అదీ లేదు. మళ్లా ఆ రాజకీయ బురద అడుగుపెట్టారు. సోనియాను విడిచిపెట్టి రాష్ట్ర కాంగ్రెస్ వీ విరుచుకుపడ్డారు. కరువును రాజకీయం చేయడం ఆయనకె పసందుగా వుంటుందో మరోసారి రుజువైంది.

కరువు సహాయం గురించి ఆయన ప్రకటన ప మామూలే. ఈ విషయం మీద గత సంవత్సరాల్లో చేసిన ఏ ఉపన్యా

న్నయినా చూడండి ఇదే వరస. శాశ్వత పరిష్కారం గురించి ఒక్క మాట కూడా లేదు. గతంలో విజయవాడలో ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా వేసవిలో అగ్ని ప్రమాదాలు జరుగుతూ వచ్చేవి. కొన్ని శాశ్వత పరిష్కార పథకాలను చేపట్టడం ద్వారా ఆ విపత్తునుండి విజయవాడ ప్రజలకు విముక్తి కలిగింది. అలాగే శాశ్వత పరిష్కారం గురించి ఏమైనా చెబుతారేమోనని చూస్తే, ఆయన సోదంతా ఫైర్ ఫైటింగ్ ఉపన్యాసమే. శాశ్వత నివారణకు, నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణం ఒక్కటే మార్గం. భూగర్భ జలాలు అడుగంటుతున్న పరిస్థితుల్లో, ఉపరితల ప్రవాహం మీదనే ఆధారపడాల్సి వుంది. ఈ విషయమే ప్రతిపక్ష నాయకుని ఉపన్యాసంలో, ఇతర ప్రతిపక్షాల ఉపన్యాసాల్లో ప్రధానంగా చోటుచేసుకుంది. కరువు వచ్చినప్పటి నుండి ఎంతో అనుభవం వున్న మాజీ చీఫ్ ఇంజనీర్లు కూడా ఈ పరిష్కారాన్నే సూచించారు. వరుసగా ఒక్కొక్క ప్రాజెక్టు గురించి ప్రస్తావించి, ప్రస్తుతం ఏ మేరకు పని జరిగింది. ఇంకా ఎంత మేరకు నిధులు కావాలి. ఆ ప్రాజెక్టులు పూర్తయితే, ఎన్ని హెక్టార్ల భూమికి నీరందుతుంది. ఏ విధంగా శాశ్వత కరువు నివారణ సాధ్యమవుతుంది అని సభలో ప్రతిపక్ష నాయకులు నిర్దిష్టంగా సూచన చేశారు. ముఖ్యంగా గోదావరి జలాల కేటాయింపు పూర్తి వినియోగం, రాష్ట్రంలోనే గోదావరి - కృష్ణా అనుసంధానం, చెరువుల పునరుద్ధరణ లాంటి సూచనలూ ప్రస్తావనలో చోటుచేసుకున్నాయి. ఈ నిర్దిష్ట సలహాలు, సూచనలు ముఖ్యమంత్రికి ఎందుకు వినపడలేదో తెలియదు. పైగా మీరేమీ సూచనలు చేయలేదని బుకాయించారు. తెలుగుదేశం హయాంలో నీటిపారుదలకు రు.7,580 కోట్లు ఖర్చు చేస్తామని చెప్పడం కన్నా అసత్యం మరొకటి వుండబోదు. ప్రణాళికలు ప్రారంభించిననాటి నుంచి, తొమ్మిదో ప్రణాళిక ఆఖరువరకూ కూడా ఇంత సొమ్ముఖర్చు కాలేదు. అలాంటిది తన పార్టీ ప్రభుత్వ హయాంలోనే ఇంత ఖర్చు ఎలా జరిగిందో ఆయనకు, ఆయన అధికారులకే తెలియాలి. నీటిపారుదల కోసం ఇన్ని కోట్లు ఖర్చు చేశాం, ఇంత భూమికి అదనంగా నీటి సౌకర్యం కల్పించాం అని లెక్కలు చూపించి ఇదిగో ఎంత చేశామో చూడండని చెప్పడంలో అసలు వాస్తవాలు కనుమరుగవుతున్నాయి. గత అయిదేళ్లలో నీటి పారుదల శాఖకు కేటాయింపు ఖర్చు వివరాలు.

	కేటాయింపు	ఖర్చు(కోట్ల రు.లలో)
1996-97	1724.90	1561.14
1997-98	1935.18	1753.70
1998-99	2178.25	1926.87
1999-00	2534.41	2141.30
2000-01	2686.21	2491.03

ఒకటవ ప్రణాళిక నుండి 2001 వరకు 51.801 లక్షల హెక్టార్ల పారుదల సామర్థ్యాన్ని పెంచుకొని 48.672 హెక్టార్లు మాత్రమే వినియోగించుకోగలిగాం. నికర నీటి సదుపాయం కల్గించిన భూమి విస్తీర్ణం రాష్ట్రం ఏర్పడిన నాటికే 27.47 లక్షల హెక్టార్లు వుంది. 55-56 లో 35.27 లక్షల హెక్టార్లకు, అంటే 7.80 లక్షల హెక్టార్లు మాత్రమే అదనంగా నీటి సౌకర్యం కలిగించారు. అప్పటినుండి 2000-01 వరకూ కాంగ్రెస్ పాలించిన అయిదు సంవత్సరాలకాలం కలుపుకొన్నా, నికర సాగు విస్తీర్ణం 10 లక్షల హెక్టార్లకు మాత్రమే పెరిగింది. అంటే 1996-97 నుండి 2001 మధ్య రు. 930 కోట్లు అదనంగా ఖర్చుచేసి అదనపు నికర నీటి సౌకర్యం వినియోగించింది ఒకటిన్నర లక్షల హెక్టార్లు మాత్రమే. ఈ గణాంకాలన్నీ గత బడ్జెట్ సమావేశంలో ఇచ్చిన ఎకనామిక్ సర్వేలో వున్నాయి.

పై గణాంకాలు తెలియచేస్తున్నదేమంటే మొదటిది చేసిన కేటాయింపును పూర్తిగా ఖర్చు చేయలేకపోవడం, రెండవది ఎంత నీటి పారుదల శక్తిని సృష్టించామో, ఆ శక్తిని పూర్తిగా వినియోగించుకోలేకపోవడం, మూడవది ఎన్ని కోట్లు ఖర్చుచేసినా, ఆ ఖర్చు మేరకు నికర నీటి సదుపాయం కలిగించిన భూమి విస్తీర్ణం పెరక్కపోవడం. కరువుకు శాశ్వత పరిష్కారమైన నీటి పారుదల ఇలా అసమర్ధవంతంగా నిర్వహించినంతకాలం, మనం కరువుతో కాపురం చేయాల్సిందే. ☐

- వి. హనుమంతరావు

సమీక్షకు చందాలు, విరాళాలు పంపగోరువారు తమ చందాలను డి.డి./చెక్ రూపంలో
ఈ క్రింది చిరునామాకు పంపగలరు.

వి.హనుమంతరావు
ఇం.నెం. 8-3-898/22, రోడ్ నెం. 3,
నాగార్జున నగర్, హైద్రాబాద్ - 500 0730

సమీక్షలో వస్తున్న ఆర్థిక, సామాజిక, రాజకీయ వ్యాసావళిపై మీ విమర్శలను, సూచనలను, అభిప్రాయాలను సవివరంగా వ్రాసి పంపగలరు. 'సమీక్షపై సమీక్ష' అనే శీర్షికన వాటిని ప్రచురించగలము.

- సంపాదకులు

సమాచార విప్లవం-సోషలిస్టు విప్లవం

- బి. వెంకట్

'సమీక్ష' మే 15-31, 2003 సంచికలో మీరు ప్రచురించిన డి.పాపారావు "సోషలిజమే భవిష్యత్తు" అనే వ్యాసం చదివిన తరువాత ఈ ఉత్తరం రాస్తున్నాను.

ఈ వ్యాసం రాసినందుకు వ్యాసకర్తకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఎందుకంటే, 1) సోషలిజమే భవిష్యత్తు అని నిష్కర్షగా ప్రకటించినందుకు!! ఈ వ్యాసం ద్వారా నూతనమయిన 'చర్చ'కు ద్వారాలు తెరిచినందుకు. అలాగే పాపారావు వ్యాసం సోషలిస్టు దేశాలు సోషలిజం నిర్మాణ దశలో కుప్పకూలి పోవడానికి గల కారణాలపై ఆయన వెలిబుచ్చిన ఖచ్చితమైన అభిప్రాయాల పట్ల ఆశ్చర్యపడి ఈ ఉత్తరం రాస్తున్నాను.

నాకయితే వింతల్లో వింతగా తోస్తున్న పాపారావు వాదన ఏమంటే, సరైన సమాచార సాధనాలు లేకపోవడం మూలంగాను, సమాచార రంగంలో విప్లవాత్మక మార్పులు రాకపోవడం మూలంగాను అటువంటి అధునాతన వ్యవస్థ కరువై రష్యా, చైనా వంటి దేశాల్లో సోషలిస్టు నాయకత్వం ప్రజల మనోభీష్టాలను తెలుసుకోలేక వారికి దూరమై సోషలిస్టు వ్యవస్థ నిర్మాణంలో ఓడిపోయి కూలిపోయిందనడం, ఈనాడు అటువంటి వ్యవస్థ పుష్కలంగా అందుబాటులోకి రావడం మూలంగా సోషలిజం నిర్మాణానికి దారి సుగమ మయ్యిందని చెప్పడం.

బహుశా నాకు అర్థంకాని కనిపించని కోణాలు ఈ వ్యాసంలో ఉండి ఉండవచ్చు. అటువంటి కోణాలను విశదీకరించమని వ్యాసకర్తను కోరుతున్నాను. ఇందులో భాగంగానే ఈ క్రింది ప్రశ్నలను లేవనెత్తుతున్నాను

సమాచార, సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్ర విజ్ఞానం బాగా అభివృద్ధి చెంది ఉన్న, ఇంకా త్వరితగతిన విస్తృతమవుతున్న పెట్టుబడిదారీ దేశాలని పిలవబడుతున్న అమెరికా, బ్రిటన్, జర్మనీ, జపాన్ వంటి దేశాలలో నిత్యమూ నిరంతరమూ ఆధునిక సమాచార సాధనాల ద్వారా అందుతున్న సమాచారం వల్ల అక్కడ ఉన్న పెట్టుబడిదారీ వ్యవస్థ రద్దయి శ్రామిక రాజ్యవ్యవస్థ ఏర్పడి సోషలిస్టు వ్యవస్థ నిర్మాణం ఎందుకు జరగలేదు?

నిన్న, మొన్న అమెరికా దాని మిత్ర కూటమి ఇరాక్‌లో జరిపిన పాశవిక, అసహ్యాకరపు దురాక్రమణ దాడిపై ఇంకా ఒక సోషలిస్టు దేశంగా చెప్పుకుంటున్న చైనాదేశ ప్రజల రియాక్షన్ ఎలా ఉంది? మిగతా దేశ ప్రజలు ఎలా స్పందించారో చైనాలో ఈనాడు సమాచార, సాంకేతిక విప్లవాలవెల్లువ ఉవ్వెత్తున ఉందికదా! మరి అక్కడి ప్రజలు ఎన్నో సంవత్సరాలు సోషలిస్టు రాజ్యంలో ఉన్నారు కదా! మరి వారికి ఏ రకమయిన చైతన్యమున్నట్లు? సమాచార, సాంకేతిక రంగాలలో వెనకబడి వున్న అనేక దేశాలలో ప్రజలు అమెరికా దురాక్రమణను ఖండించినంతగా కూడా చైనా ప్రజలు ఎందుకు ముందుకు రాలేదు?

పాశ్చాత్య దేశాలలో అమెరికాను ఖండించిన ప్రజల శాతం ఎంత? ఈ శాతం చెప్పుకోదగినంతగా ఉన్నప్పటికి, అమెరికాను దురాక్రమణ 'దాడి' నుండి ఆపగల్గే శక్తిగా రూపుదిద్దుకోగల్గిందా?

ఇహ జవాబుగా నా అభిప్రాయాలు తెలియ చేస్తున్నాను.

ఈనాటి పరిస్థితి ఏమిటంటే సాంకేతిక, సమాచార విప్లవం ప్రజా జీవనంలో ఎంత వెసలుబాటు తీసుకు వచ్చినప్పటికీ అటువంటి వ్యవస్థ ప్రజల సొత్తుగా లేదుకాబట్టి ఆ వ్యవస్థ ప్రజలను సోషలిజపు ఆలోచనలకు, సిద్ధాంతానికి పూర్తిగా వ్యతిరేకంగాను, అటువంటి భావనలు ఏమయినా, ఎక్కడయినా మొలకెత్తి పెరుగుతూ ఉంటే వాటి సమూల నిర్మూలనానికి దారితీస్తున్నది తప్ప, అది సోషలిస్టు ఆలోచనా సరళిని పెంపొందించే విధంగా ఎందుకు ఉంటుంది? ఏదేశంలోనయినా అటువంటి ఆలోచన నిజంగానే కార్యరూపం తీసుకుని, బ్రతికి, బట్టకడితే ఇదే సమాచార వ్యవస్థ నూతనంగా రూపుదిద్దుకుంటున్న వ్యవస్థను కూల్చివేయడానికి ఎడతెరిపి లేకుండా పనిచేస్తుంది.

ఈ కోణంలో నుండి చూస్తే ఇదే, సాంకేతిక సమాచార వ్యవస్థ శ్రామిక ప్రజల ప్రధాన శత్రువు. వారిని వారి సొంతమయిన, వారి ముక్తికి ప్రాథమిక అవసరమయిన శ్రామిక వర్గ చైతన్యపు పెంపుదల, ఎదుగుదలపై నిరంతరం దాడి చేస్తూ వారిని నిర్వీర్యులను చేసి వారిది కాని సంస్కృతిని వారిపై రుద్దడం ద్వారా వారినే చిత్తు చేసి పారేస్తున్న ఈ వ్యవస్థ శ్రామికవర్గ శత్రువా? మిత్రుడా?

సోషలిస్టు నాయకత్వాలు తమ ప్రయాణంలో డస్సిపోవడం,

దిశమార్చుకోవడం, పాలకవర్గంలో చేరిపోవడం జరుగుతున్న ఉం.త్ర. మన భారతదేశంలో చూసినట్లయితే ప్రజలను సోషలిస్టు విప్లవ దిశగా నడిపించాల్సిన బాధ్యతను చేపట్టిన కమ్యూనిస్టు పార్టీలు, శ్రేణులు శ్రామికవర్గ సిద్ధాంతాన్ని శ్రామిక ప్రజల చేతిలో ఆయుధంగా మలచడంలో పెద్దగా శ్రద్ధ పెట్టలేదని, మొదటినుండి రాజీ మార్గమే ప్రధాన స్రవంతిగా ఉందని స్పష్టంగా కనిపిస్తుంది. మనదేశంలో ఈ శక్తులు సమాచార, సాంకేతిక సాధనాల అభివృద్ధి పెరిగే కొలదీ మరింత రాజీ ధోరణులు పెరిగి సొంత పదును కోల్పోయి, అన్యవర్గ ధోరణులు ప్రబలిపోయి మరింతగా బూర్జువా పార్టీల తోకలుగా మారడం కన్పిస్తుంది గాని, ఈ సమాచార-సాంకేతిక విప్లవ వెల్లువ పర్యవసానంగా సోషలిస్టు శక్తులు నాయకత్వం వహించే ఉద్యమాలు వెల్లువగా రూపుదిద్దుకున్న సూచనలు ఎక్కడా కన్పించడంలేదు.

అయితే ఈనాడు పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రపంచం వ్యాప్తంగా సృష్టిస్తున్న ఆర్థిక, సామాజిక కల్లోలం ప్రజలను ఆలోచనకు గురి చేస్తుంది. ఈ అల్లకల్లోలం నుండే అతివాదము, టెర్రరిజమూ పెరుగుతుంది. మత ఛాందసవాదాలు పెరుగుతాయి. సోషలిస్టు చైతన్యం హైజాక్ చేయబడుతుంది. నిజమయిన విప్లవశక్తులు ఊచకోతకు గురౌతాయి. ఈ ఊచకోత నుండి బయటపడటం అనేది ఓ చారిత్రక దశ. ఇక్కడే అభ్యుదయ శక్తుల కేంద్రీకరణ పటిష్ట నిర్మాణము, సొంత సిద్ధాంత ప్రచారము, ఐక్య సంఘటన చాలా అవసరమౌతాయి. సమాంతరంగా సొంత వర్గ స్పృహతో, అందుకనుగుణంగా సాంకేతిక-సమాచార వ్యవస్థను మార్చగలిగితే, అటువంటి వ్యవస్థను తమ ఉద్యమ నిర్మాణంలో భాగంగా చేసుకుంటే అభ్యుదయ శక్తులు పురోగమిస్తాయి. లేకపోతే కుప్పకూలిపోతాయి. చరిత్ర ఇలాగే ఉంటుంది.

□

(30వ పేజీ తరువాయి)

రూ.20/- ప్రకారం చెల్లిస్తే, రాష్ట్ర ప్రభుత్వం చేసే సహాయమేమిటి? మొత్తం వ్యవహారాల్ని, భారాన్ని కేంద్రంపై నెట్టివేసి, రాష్ట్ర ప్రభుత్వం శుష్కవాగ్దానాలు చేస్తోంది. వరాలు గుమ్మరిస్తోంది. 'అత్త సొమ్ము అల్లుడు దానం' చేసినట్లు గతంలో వందకోట్ల రూపాయలతో రాష్ట్రంలో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేశామన్నారు. దానిమాటేమిటి? ఆమాటా నీటి మూటగానే మిగిలిపోయింది.

6. ఎత్తిపోతల పథకాల పునరుద్ధరణ

రాష్ట్రంలో వందలాది ఎత్తిపోతల పథకాలు మూలపడ్డాయి. బాగా పనిచేసే ఈ వ్యవస్థ కుప్పకూలింది. ప్రభుత్వ విధానాలే దీనికి కారణం. కరెంట్ బిల్లులు ఈ పథకాలకు కూడా పెంచారు. రైతులు కట్టలేరు. వ్యవస్థ జీవచ్ఛవమయింది. ఎత్తిపోతల పథకాల్ని అమలు చేసేది రాష్ట్ర నీటి వనరుల అభివృద్ధి సంస్థ. దీని స్థాయిని తగ్గించారు. వేలమంది సిబ్బందిని వందలకు కుదించారు. సంస్థను మూసివేసే దశకు తీసుకుని వచ్చి, రూ.36 కోట్లతో ఎత్తిపోతల పథకాల్ని పునరుద్ధరిస్తామని చెప్పటం హాస్యాస్పదం.

పై విశ్లేషణ ప్రకారం మహానాడు ప్రకటనలు రైతాంగానికి వరాల జల్లు కాదు. ఎన్నికల ఎర అని విజ్ఞులు విశ్లేషిస్తున్నారు. కాబట్టి, రైతులూ బహుపరాక్! బహుపరాక్!!

□

(12వ పేజీ తరువాయి)

ఈ చర్చ మొత్తం నుండి మనకు సంస్కరణల అనుకూలవాదుల నుండి ఒక ప్రశ్న ఎదురవుతుంది. ప్రజల ప్రయోజనాలు ప్రభుత్వం ద్వారా తీరితే ఏం? ప్రైవేటు వర్గాల ద్వారా తీరితే ఏం? రెంటికి తేడా ఏముంది? సంస్కరణల అసలు లక్ష్యం తెలియకపోతే ఈ ప్రశ్నను ఆక్షేపించే అవసరం ఏం కనబడదు. కానీ ప్రైవేటీకరణ, ప్రపంచీకరణలను అంతర్నిర్మాణంగా కలిగిన సంస్కరణల కొనసాగింపు ఫలితంగా సమాజంలోని వివిధ ఆర్థిక స్థాయి సెక్షన్ల మధ్య అగాధాలు అనంతంగా పెరిగిపోయి, మొత్తం సమాజంలోని మెజారిటీ సెక్షన్ ప్రజల ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్థం అవుతుంది. అలా ఆర్థిక స్థితి అస్తవ్యస్థం కాబడిన ప్రజలు తమ ప్రయోజనాలను ప్రైవేటురంగంలో తీర్చుకోవడం అన్నది అసాధ్యమయ్యే విషయమే కదా! ఎందుకంటే అది లాభోత్పత్తి విధానమన్న సంగతి మళ్లీ మళ్లీ చెప్పాల్సిన అవసరం లేదు.

చివరగా స్పష్టం అయ్యేదేమంటే, ప్రజల ప్రయోజనార్థం ఒక పథకం అమలు అన్నది పెట్టుబడిదారి వర్గాల ప్రయోజనాలతో ముడివడ్డంతకాలం అది ఆచరణసాధ్యం కాని పథకంగా అయిపోతుంది. ఏకకాలంలో అటు సంపన్న వర్గ ప్రయోజనాలు, ఇటు ప్రజల ప్రయోజనాలు తీరడమన్నది ఎన్నటికీ సాధ్యం కాదు. వర్గసమాజంలో సంపన్నవర్గాలకు సంక్షేమం అయిన ప్రతీది శ్రామికవర్గాలుగా ఉన్న అశేష ప్రజానీకానికి సంక్షోభంగా తయారవుతుంది. ప్రభుత్వం మాటి మాటికి 'ఆచరణ సాధ్యం కాని హామీ'లుగా ఆరోపించేదంతా ప్రజాప్రయోజనాల కోణంలోనే తప్ప, పెట్టుబడిదారి వర్గ ప్రయోజనాల కోణంలో కాదన్నది స్పష్టంగా గుర్తుంచుకోవాలి.

□

దేశం ఎదుర్కొంటున్న ప్రధమ సమస్య నిరుద్యోగం. దేశ అనారోగ్య సూచిక అది. 1983-93 మధ్య ఉపాధి రంగం 2.1 శాతం వార్షిక ప్రగతి రేటు చూపితే సంస్కరణలు మొదలై ఊపందుకొని రెండోతరం సంస్కరణల్లోకి వెళ్లే నాటికి అంటే 1993-2000 మధ్య ఇది 1.6 శాతానికి పడిపోయింది. పదేళ్ల సంస్కరణల వల్ల దేశం ఎంతో ప్రగతి సాధించిందని చెబుతున్నాం. ఇదంతా ఉపాధి నివ్వని ప్రగతి.

-సి.రామచంద్రయ్య, (రాజ్యసభలో తెలుగుదేశ నాయకుడు)

ప్రభుత్వ రంగ సంస్థలు లాభసాటిగా నడుస్తుంటే, అవసరానికి వాటిని ప్రయివేటీకరించాల్సిన అవసరం లేదు. ప్రయివేటీకరించడటం వల్ల వచ్చే లాభం కన్నా రాజకీయంగా అంతకన్నా ఎక్కువ మూల్యం చెల్లించాలి. వర్ధమాన దేశాలు అంతకన్నా ముఖ్యమైన అభివృద్ధి సమస్యల మీద దృష్టి సారిస్తే మంచిది. ఐ.ఎం.ఎఫ్ షరతు కాబట్టి ప్రయివేటీకరించడం సరికాదు. ....నేను ప్రపంచ బ్యాంకులో పనిచేసినపుడు ప్రపంచీకరణ అనేది వర్ధమాన దేశాల అభివృద్ధికి ఎంత తీవ్ర విఘాతం కలిగిస్తుందో నేను కళ్లారా చూసా కాబట్టే ఇలా అంటున్నా.

- జోసెఫ్ స్టిగ్లిజ్, నోబెల్ పురస్కార గ్రహీత,

ప్రపంచీకరణ, సరళీకృత ఆర్థిక విధానాలను ప్రపంచంలో అన్ని దేశాలకన్నా ముందుగా లాటిన్ అమెరికన్ దేశాలు తలకెత్తుకున్నాయి. అయినప్పటికీ ఆర్థిక అసమానతలు తొలగిపోవటం ప్రజల జీవన విధానంలో ఎటువంటి మార్పులు రాకపోవడంతో ప్రజలు స్వచ్ఛందంగానే తిరగబడుతున్నారు. మార్కెట్ ఎకానమీ, ఆర్థిక సంస్కరణలు అభివృద్ధి సోపానాలు కావనే విషయాన్ని ఆయా దేశాల ప్రజలు గ్రహించారు.

- ఆష్ నారాయణ్ రాయ్, (అంతర్జాతీయ సమస్యల అధ్యయన సంస్థ కోఆర్డినేటర్)

నూరు కంపెనీలు సర్వే చేయగా, వడ్డీరేట్లు తగ్గించటం వల్ల ఆ కంపెనీల వడ్డీ భారం 02-03లో 11.1 శాతం తగ్గింది. అంటే రు..75 కోట్ల తగ్గింది. అదే కాలంలో వారి నికరలాభం రు.1746 కోట్లు, అంటే 43 శాతం పెరిగింది. **-ఎకనామిక్ టైమ్స్ సర్వే 4 మే, 03**

కార్మికులు ట్రేడ్‌యూనియన్లలో సభ్యులైతే, ఆ దేశ ఆర్థిక పరిస్థితి బాగుపడవచ్చు. ధనవంతమైన, పేద దేశాల్లో యూనియన్ బయట వున్నవారి కన్నా యూనియన్ సభ్యులు ఎక్కువ సగటు వేతనాలు సంపాదిస్తున్నారు. యూనియన్లు నిజంగా ప్రయత్నిస్తే యూనియన్ల మార్పుకు కారణం కావచ్చు.

- ప్రపంచ బాంకు అధ్యయనం

దేశంలో అన్ని జిల్లాల్లో పారిశుధ్యాన్ని సాధించాలంటే

రు.3663 కోట్లు అవసరమవుతుందని పదవ ప్రణాళిక వర్కింగ్ గ్రూ సిఫార్సు చేయగా, ప్రణాళికా సంఘం రు.955 కోట్లు మాత్ర కేటాయించింది. అలాగే 02-03 లో రు. 475 కోట్లు కావాల మంత్రిత్వ శాఖ కోరితే కేటాయించింది రు. 165 కోట్లు.

- లోక్‌సభ స్టాండింగ్ కమిటి

అమెరికా 2002 సంవత్సరంలో 88.8 కోట్ల టన్ను చమురును, అంటే ప్రపంచ వాడకంలో నాలుగో వంతు వాడ చేసింది. యూరోప్ 75 కోట్లు, యూరోపియన్ యూనియన్ 63 కో చమురును వాడకం చేసింది.

- జర్మన్ పెట్రోలియం పరిశ్రమ ఫెడరేష

జాతీయ బ్యాంకుల డిపాజిట్లలో 85 శాతం గ్రామీ ప్రాంతాల నుంచి వచ్చినవే. అదే బ్యాంకులు తామిచ్చే రుణాల్లో కనీ 14 శాతం కూడా గ్రామీణ ప్రాంతాలకు ఇవ్వటం లేదని పరిశీలనలో తేలింది... ఒరిస్సాలో కేవలం రెండుశాతం, దక్షిణ రాష్ట్రాల్లో 10 నుంచి 14 శాతం వరకూ ఇస్తున్నారు. 18 శాతం క ఎంత తక్కువ ఇస్తే ఆ కొరత పడిన మొత్తాన్ని నాబార్డు బదలాయించాలని గతంలోనే నిర్ణయించారు. అయితే ఆరు శా వడ్డీకి నాబార్డు నిధులిస్తుంటే, చివరకు రైతు దగ్గరకు వచ్చే సరికి నుంచి 18 శాతం వడ్డీ తీసుకుంటున్నారు.

- నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి (ఆర్థిక వ్యవహారాల పార్లమెం స్టాండింగ్ కమిటి అధ్యక్షులు)

మనదేశంలో ప్రతి అయిదు నిమిషాలకు ఒక మహి మరణిస్తుంది. గత దశాబ్దకాలంలో మాతృ మరణాలు ఏమాత్ర తగ్గలేదనడానికి నిదర్శనం ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న ప్రతి ఐ మరణాల్లో ఒకటి భారత్ మహిళదే కావటం గమనార్హం. జపాన్‌లా అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చినప్పుడు భారతీయ మహిళ ప్ర సంబంధిత సమస్యలతో మరణించే అవకాశాలు నలభై రెట్లు ఎక్కు ఉన్నాయి.

- ప్రముఖ సినీ నటి షబనా ఆజ్మీ

ఉపాధి కార్యక్రమాల్లో యంత్రాలు వినియోగించ కుం హామీ చేకూర్చాలి. అలా అనుమతించినట్లయితే ఉపా కార్యక్రమాలన్నింటినీ అపహాస్యం చేసినట్లవుతుంది. ఆంధ్రప్రదే ఒరిస్సాలో సహాయ పనుల్లో యంత్రాలు వినియోగిస్తున్నట్లు నే చూసిన విషయాన్ని సుప్రీంకోర్టుకు సమర్పించిన నివేదికలో పేర్కొన్నా కాంట్రాక్టర్లంతా ఎం.పి.లు, ఎం.ఎల్.ఎ.లు బ్లాక్ అధ్యక్షుల వం రాజకీయ నాయకులే.